ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త

ఆదివారం 4, అక్టోబర్ 2026 | 16 పేజీలు



## పాత కాంగ్రెస్ నేతలకు భట్టి పిలుపు.. బూసిరెడ్డి హర్షం



16లో..

మాతృపార్టీలోకి రావాలి..

కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడటమే లక్ష్యం

వైఎస్ హయాంలో గాంధీపథం ద్వారా విస్తృత సేవలు

భద్రాచలాన్ని తెలంగాణలోనే ఉంచేందుకు పోరాటం

కాంగ్రెస్ పునరాగమనానికి ఇదే సరైన సమయం



2 లో..

# ఎండ తీవ్రత... ఉక్క పోత

- బెంబేలెత్తుతున్న ప్రజలు
- పెరిగిన విద్యుత్ వినియోగం
- తగ్గుతున్న భూగర్భ నీటిమట్టం
- వాతావరణం లో మార్పుతో వరి పైర్లకు తెగుళ్లు
- లోటు వర్షపాతం నమోదు

**ప్రభాతవార్త, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:** ఎండలు దంచి కొడుతున్నాయి. ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ఉక్క పోత తీవ్రమైంది. ఉబ్బకు జనం బెంబేలెత్తుతున్నారు. వారం రోజుల క్రితం తుఫాను కు భూగర్భ నీటిమట్టం పెరిగి చెరువులు జలకలను సంతరించుకున్నాయి. వారం రోజులుగా తిరిగి ఎండలు దంచి కొడుతుండడంతో భూగర్భ నీటిమట్టం తగ్గడంతో పాటు ఉబ్బతీ వ్రత పెరిగింది. దీంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎల్ నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. తుఫాను రావడంతో రైతులు ఎంతో సంతోషించారు. వరిపైర్లకు సాగునీటి సమస్య ఉండదని భావించారు. తుఫాను రాక రైతుల్లో ఆశలను చిగురింప చేశాయి. ఆ తర్వాత పరిస్థితులు, వాతావరణం యధావిదంగా కొనసాగుతున్నడంతో కథ మొదటికొచ్చింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వాతావరణంలో మార్పుతో వరి పైర్లకు తెగుళ్లు సోకుతున్నాయి. అగ్గి తెగులు, దోమపోటు తదితర తెగుళ్లు..

సోకడంతో అన్నదాత నివారణ చర్యలను చేపట్టారు. ఇప్పటికే పెట్టుబడి పెరిగి అప్పుల పాలైన అన్నదాత తెగుళ్ల నివారణకు వివిధ రకాల మందులను పిచికారి చేస్తున్నడంతో పెట్టుబడి మరింత పెరుగుతుంది. దీంతో ఆందోళన చెందుతున్నారు. పరిస్థితులు ఇదేవిధంగా కొనసాగితే వరి పైర్లు ఎండిపోక తప్పదు. తద్వారా పంట దిగుబడి తగ్గి అన్నదాత తీవ్రంగా నష్టపోనున్నారు. రైతులు బోర్లు, వ్యవసాయ బావులు, చెరువులపై ఆధారపడ్డారు. వాటిల్లో కూడా నీటిమట్టం తగ్గుతుండంతో ఆందోళన చెందుతున్నారు. ఇది ఇలా ఉండగా ఉష్ణోగ్రతలు పెరగడంతో విద్యుత్ వినియోగం కూడా పెరిగింది. కూలర్లు, ఫ్యాన్లు, ఏసీలు వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో విద్యుత్ వినియోగం మరింత పెరిగి గృహాజ్యోతి పథకం వర్తించని పరిస్థితులు నెలకొంటున్నాయి. లోటు వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. మరో నెల రోజులు గడిస్తే వర్షాకాలం ముగుస్తుంది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు ఆశాజనకంగా లేకపోవడంతో పంటలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అంతేకాకుండా గృహాలపై కూడా ప్రభావం చూపుతుంది.

## గ్రామీణ ప్రజలకు క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు

## అభినందనీయం : మంత్రి పొంగులేటి..



2లో..

నారాయణపురంలో షిరిడీ సాయి జనమంగళ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆసుపత్రి నిర్మాణం....

రూ. 200 కోట్ల పైగా నిధులతో క్యాన్సర్ నివారణ, వ్యాక్సినేషన్, ఉచిత సహాయక కార్యక్రమాలు....

**సత్తుపల్లిఅక్టోబర్3 ప్రభాతవార్త:** షిరిడీ సాయి జనమంగళ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా లోని సత్తుపల్లి మండలంనారాయణపురంలో రూ. 200 కోట్లకు పైగా అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన క్యాన్సర్ ఆసుపత్రి, వ్యాక్సినేషన్, ఉచిత వైద్య సహాయక కార్యక్రమాల ఏర్పాటుపై రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. తన స్వంత నియోజకవర్గంలో ఈ విధమైన బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల ట్రస్ట్ నిర్వాహకులకు, టీమ్ సభ్యులకు ఆయన మనస్ఫూర్తిగాఅభినందనలు తెలియజేశారు.

## కలెక్టర్ ఆదేశాలతో పెనుబల్లి ఐకేపీ లో విచారణ



**పెనుబల్లి, అక్టోబర్3, ప్రభాతవార్త:** పెనుబల్లి ఐకేపీ లో అసలు ఏమి జరుగుతుంది. ఎవరు ఎవరు మీద ఫిర్యాదు చేశారో ఏమో తెలియదు కానీ కలెక్టర్ ఆదేశాలతో డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీరామ్ శనివారం పెనుబల్లి ఐకెపి కార్యాలయం నందు విచారణ చేపట్టారు. శ్రీరామ్ పెనుబల్లి ఐకెపి సీసీలతో సమావేశమై విచారణ చేపట్టినట్లు తెలిసింది. ఎవరు ఎవరు మీద ఏమి ఫిర్యాదు చేశారో తెలియదు కానీ విచారణ వివరాలు మాత్రం విలేకరులకు తెలపలేదు. విచారణ అంతా గోప్యంగానే జరిగింది. ఇదిలా ఉండగా కొద్ది నెలల క్రితం విధుల్లో చేరిన ఏ పీ ఎం వివోఏ ల పట్ల ప్రవర్తించే తీరుపై అనేకమంది వివోఏలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లలేక, విధులు నిర్వహించలేక అనేక అవస్థలకు..

వీఓఏ లతో ఏపీఎం ప్రవర్తన మీద పలు ఆరోపణలు

వీఓఏ లకు తెలియకుండానే లబ్దిదారుల ఎంపిక జరగకుండానే మండల సమాఖ్య నుండి వీవో లకు నిధుల మళ్ళింపు

ధాన్యం కొనుగోళ్ళు కమిషన్ లలో లక్షలాది రూపాయలు మాయం

తిలా పాపం తలా పిడెకడు అన్నట్లు ఆడిట్ అధికారులకు వారికి ఇచ్చేది వారికి ఇస్తే వీఓ నుండి ఎంత అయినా డ్రా చెయ్యవచ్చు

వీఓ లోకి ధాన్యం కొనుగోలు కమిషన్లు ఎంత జమ అయ్యాయి,ఎంత ఖర్చు చేసాం అనేది స్వయం సహాయక సంఘాల సభ్యులకు తెలపాల్సిన అవసరం లేదా?

ప్రజాప్రతినిధులకు(సర్పంచ్ )లకు తెలపాల్సిన అవసరం లేదా

9లో..

# పోషణ మాసోత్సవాల్లో మిల్లెట్ లడ్డూల పంపిణీ

**పోషకాహారంతోనే**

**ఆరోగ్యవంతమైన తరం**

**చిరుధాన్యాలను ఆహారంలో**

**భాగం చేసుకోవాలి**

**ఎఫర్ట్ సంస్థ**




**దుమ్ముగూడెం:ప్రభాతవార్త (అక్టోబర్ 3)**

పోషణ మాసోత్స వాల్లో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం పోషణ మాస కార్యక్రమాలను నిర్వహించారు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం సెక్టార్ లో నిర్వహించిన కార్యక్రమాల్లో గర్భిణీలు బాలింతలు చిన్నారులు కిశోర బాలికలు గ్రామస్తులకు పోషకాహారం, రక్తహీనత నివారణ ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించారు కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సీమంతం నిర్వహించారుఎఫర్ట్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు చిన్నారుల ఆరోగ్యం పోషణకు కుటుంబ సభ్యులు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు ఐరన్ ప్రోటీన్లు విటమిన్లు ఖనిజాలు సమృద్ధిగా ఉండే వైవిధ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు గ్రామాల్లో అందుబాటులో ఉన్న స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుని కుటుంబాల పోషకాహార స్థాయిని మెరుగుపరచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారుఐసీడీఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు శిశువు జన్మించిన తర్వాత తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆరు నెలల అనంతరం వయస్సుకు అనుగుణంగా అదనపు ఆహారం ప్రారంభించాలని తెలిపారు తల్లిపాలను రెండేళ్ల లేదా అంతకంటే ఎక్కువ కాలం కొనసాగించడం చిన్నారుల ఆరోగ్యం ఎదుగుదలకు ప్రయోజనకరమని వివరించారు ఈ సందర్భంగా ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో మిల్లెట్ లడ్డూలను గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పంపిణీ చేశారుకార్యక్రమంలో ఐసీడీఎస్ సెక్టార్ సూపర్వైజర్ రాజేశ్వరి ఏ.ఎన్.ఎం.లు కరుణ శ్యామల నరసమ్మ ఎఫర్ట్ సంస్థ ప్రతినిధులు టి.ఎస్.ఎస్. సుబ్రహ్మణ్యం, ఎమ్ శ్రీనివాస్ రావు గోపి మోనిక లావణ్య నరసింహ అంగన్వాడీ టీచర్లు గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు గ్రామస్తులు పాల్గొన్నారు

# పెండింగ్ కోర్టు కేసులపై ఎస్పీ సీరియస్

**త్వరిత పరిష్కారానికి కోర్టు**

**డ్యూటీ అధికారులకు ఆదేశాలు**



**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

కోర్టు కేసుల పెండింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగించకుండా, ప్రతి కేసు పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో శనివారం కోర్టు డ్యూటీ అధికారులతో నిర్వహించిన సమీక్షలో కేసుల పురోగతి, పెండింగ్ అంశాలు, కోర్టు ఆదేశాల అమలుపై ఆయన సమీక్షి ంచారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు, నాన్‌బెయిలబుల్ వారెంట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు. సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, దర్యాప్తు అధికారులతో సమన్వయం చేసుకుంటూ పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. కోర్టుల నుంచి జారీ అయ్యే సమన్లను సకాలంలో అమలు చేయడంతో పాటు, ప్రొటెస్ట్ పిటిషన్లను కూడా సమర్థవంతంగా పర్యవేక్షి ంచాలని సూచించారు. సీఆర్‌పీసీ 82, 83 ఉత్తర్వులకు సంబంధించిన పెండింగ్ అంశాలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులు, ఈ పెట్టీ కేసులను వారంవారీగా సమీక్షి స్తూ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈఎఫ్‌ఐఆర్, ఈ ఛార్జ్‌షీట్లలో ఏవైనా లోపాలు లేదా పెండింగ్ అంశాలు ఉంటే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని వెంటనే సరిచేయాలని తెలిపారు. కోర్టుల్లో ప్రతిరోజూ జరిగే కేసుల విచారణ వివరాలను సక్రమంగా నమోదు చేసి, ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. కోర్టు సంబంధిత విధుల్లో జాప్యానికి తావులేకుండా దర్యాప్తు అధికారులు, సంబంధిత పోలీస్ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. తదుపరి సమీక్షా సమావేశంలోపు పెండింగ్ అంశాలపై స్పష్టమైన పురోగతి కనిపించాలని, కోర్టు కేసులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సమావేశంలో డీసీఆర్‌బీ సీఐ రాజు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ రాఘవయ్య, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

# పైలట్ స్మిత్ మచ్చర్ కు త్రివేణి ఎన్‌సీసీ కేడెట్ల బిగ్ సెల్యూట్



**ఖమ్మం విద్యా విభాగం అక్టోబరు 3, ప్రభాత వార్త :**

సాహసం, సమయస్ఫూర్తితో 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ కు ఖమ్మంలోని త్రివేణి పాఠశాల ఎన్‌సీసీ కేడెట్లు ఘనంగా అభినందనలు తెలిపారు. శనివారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కేడెట్లు ఆయనకు సెల్యూట్ చేసి తమ గౌరవాభిమానాలను చాటుకున్నారు. విమానంలో అత్యవసర పరిస్థితి ఏర్పడిన వేళ, కెప్టెన్ స్మిత్ మచ్చర్ తీవ్ర గాయాలైనప్పటికీ చాకచక్యంగా వ్యవహరించి ప్రయాణికులను సురక్షి తంగా కాపాడారు. ఆయన చూపిన అసామాన్య ధైర్యసాహసాలు, బాధ్యతాయుత ప్రవర్తన దేశంలోని యువతకు, ముఖ్యంగా ఎన్‌సీసీ కేడెట్లకు ఎంతో స్ఫూర్తిదాయకమని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... "ఆపద సమయంలో భయప డకుండా సమయస్ఫూర్తితో నిర్ణయాలు తీసుకోవడం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి. కెప్టెన్ స్మిత్ మచ్చర్ ప్రదర్శించిన వీరత్వం, సమయస్ఫూర్తి సమాజానికి ఎంతో ఆదర్శం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, ఎన్‌సీసీ కేడెట్లు విద్యార్థులు పాల్గొని పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ సాహసకృత్యాన్ని ప్రశంసించారు.

# ఎండ తీవ్రత... ఉక్కపోత

మొదటి పేజీ తరువాయి..

ఉష్ణోగ్రతల పెరుగుదల ఒక్క పోత కు జనం తట్టుకోలేకపోతున్నారు. ఈశాన్య రుతుపవనాలు సైతం అనుకున్నంతగా.. అనుకూలంగా లేవని భారత వాతావరణ శాఖ అంచనా వేస్తుంది. మరో నెల రోజులు గడిస్తే వానకాలం పంటలు కోతకు వస్తాయి. పరిస్థితులను గమనిస్తే పంట దిగుబడి తగ్గే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. డిసెంబర్లో తిరిగి యాసంగి పంటల సాగు మొదలవుతుంది. 2027 ఫిబ్రవరి వరకు ఎల్ నినో ప్రభావం ఉంటుందని భారత వాతావరణ శాఖ పేర్కొనడంతో యాసంగి పంటలకు కూడా అనుకూల వాతావరణం ఉంటుందని రైతులు భావించటం లేదు. ఈ సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితులు రైతులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈశాన్య ఋతుపవనాలు సైతం నవంబర్ చివరి వారంలో వెళ్లిపోతాయి. ఎల్ నినో ప్రభావం డిసెంబర్ నుండి అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ పేర్కొనడంతో యాసంగి పంటల సాగు కూడా ఆశాజనకంగా ఉండదు. యాసంగి పంటలకు నీరు ఇచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. తాగునీటి అవసరాల నిమిత్తం నీరు ఇచ్చేందుకు ప్రభుత్వము ప్రయత్నిస్తుంది. కానీ పంటలకు ఇవ్వడము కష్టతరంగా ఉంది. ముందు ముందు విద్యుత్ వినియోగం మరింత పెరగనుంది. ఇప్పటికే విద్యుత్ సరఫరా లో తరచుగా అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ఎల్ నినో ప్రభావం మరింత తీవ్రమైతే విద్యుత్ సరఫరా కూడా ఇబ్బందిగా మారనుంది. భవిష్యత్తు కాలాన్ని తలచుకొని ఒకవైపు ప్రజలు మరోవైపు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ వానాకాలం, యాసంగి సీజన్లలో రైతులకు ఇబ్బందులు తప్పవు. పంటల దిగుబడి తగ్గి నష్టపోయే పరిస్థితులు నెలకొంటున్నాయి.

# గ్రామీణ ప్రజలకు క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు అభినందనీయం.. మంత్రి పొంగులేటి..

మొదటి పేజీ తరువాయి..

శనివారం హాస్పటల్ నిర్మించే ప్రదేశాన్ని మంత్రి పొంగులేటి పరిశీలించి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్ పరీక్షలు, హెచ్ పీవీ టీకాల కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, క్యాన్సర్ అనే మహమ్మారి ప్రారంభ దశలోనే గుర్తిస్తే నివారించవచ్చని, అయితే గ్రామీణ ప్రాంత ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడం వల్ల, వైద్య ఖర్చులకు భయపడి ఆలస్యంగా ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో గిరిజన, గిరిజనేతర పేద కుటుంబాలకు ఆసుపత్రి ద్వారా వైద్యంతో పాటు వ్యాక్సినేషన్ ఒక్కొక్కరికి రూ. 7,000 విలువైన అందించి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు ట్రస్ట్ ముందుకు రావడం శుభపరిణామమనిపేర్కొన్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలకు రోడ్డు వసతులు, ఇతర మౌళిక సదుపాయాల కల్పనకు సంబంధించిప్రతిపాదనలను త్వరగా తయారు చేసి తనకు పంపించాలని జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు. ఎమ్మెల్యే ప్రతిపాదనలతో వచ్చే ఈ వినతులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున వెంటనే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. పెద్ద మనసుతో భూమిని స్వల్ప ధరకు విక్రయించి సహకరించిన స్థానిక గ్రామస్తులను మంత్రి అభినందించారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టుకు ఏ అవసరం వచ్చినా ప్రభుత్వ పరంగా పూర్తి అండదండలు ఉంటాయని స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఒకప్పుడు టీవీలలో, ఎక్కడో ఒకరికి వినే క్యాన్సర్ వ్యాధి, నేడు మారుతున్న జీవనశైలి, ఆహార అలవాట్లు, కాలుష్యం, వాతావరణ మార్పుల వల్ల ప్రతీ గ్రామంలోనూ కనిపిస్తూ సర్వసాధారణంగా మారిపోయిందని అన్నారు. క్యాన్సర్ చికిత్స అత్యంత ఖరీదైనది కావడం వల్ల సామాన్యులుభరించలేకపోతున్నారని, ఈ క్రమంలో శ్రీ జనమంగళం ట్రస్ట్ వ్యాధి ముదిరిపోకుండా ప్రివెంటబుల్ క్యాన్సర్ డిసీజ్, ఆర్లీ డిటెక్షన్ (ముందస్తు వ్యాధి నిర్ధారణ) సేవలపై దృష్టి సారించడం విశేషమని తెలిపారు. గ్రామీణ పేదలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించేలా ఈఆసుపత్రినిపూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, ట్రస్ట్ నిర్వాహకులు రఘునాథరెడ్డి, సతీష్ రెడ్డి లవిజ్ఞప్తిమేరకునారాయణపురం గ్రామస్తులు ఈ ఆసుపత్రి నిర్మాణానికి ఉదార హృదయంతో భూమిని అందించడం వల్లనే ఈ బృహత్తర కార్యక్రమం సాధ్యమైందని అన్నారు. మారుమూల, గిరిజన ప్రాంతాలైన అశ్వారావుపేట, ములకలపల్లితో పాటు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రజలకు ఈ ఆసుపత్రి ఎంతో మేలు చేస్తుందన్నారు. జీవనశైలి, ఆహార అలవాట్లు, కాలుష్యం కారణంగా ప్రతి పది కుటుంబాల్లో ఒకరికి క్యాన్సర్ ముప్పు పొంచి ఉన్న ఈ రోజుల్లో, ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు, ఉచిత వైద్య చికిత్సలు అందించడం ఎంతో అవసరమనిపేర్కొన్నారు.!! హైదరాబాద్, ముంబై, చెన్నై, వేలూరు వంటి దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా ఇక్కడే ప్రపంచ స్థాయి ఉచిత వైద్యం అందడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని, ఈ ఆసుపత్రి విస్తరణకు పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి జనమంగల్ ట్రస్టు నిర్వాహకులు రఘునాథ రెడ్డి, సతీష్ రెడ్డి, ట్రస్ట్ బాధ్యులు, మాజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సీపీ సునీల్ దత్, ఐటీడీఏ పీవో బి. రాహుల్, కల్లూరు సబ్‌కలెక్టర్ అజయ్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ దోమఆనంద్బాబు, సత్తుపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాష, స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, టి లక్ష్మి, తుంబూరు తిరుమలరెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై హత్యాయత్నం.....సుపారీ కుట్ర బట్టబయలు.

**రూ.40 లక్షల అప్పు వివాదం.**
**. జర్నలిస్టు హత్యకు రూ.5 లక్షల సుపారీ.**
**కనకదుర్గ బార్ దాడి కేసులో సంచలన మలుపు..**
**ఐదుగురిపై కేసు.పాల్వంచలో జర్నలిస్టుపై దాడి వెనుక సుపారీ కుట్ర.**
**జర్నలిస్టు ప్రభాకర్ హత్యాయత్నం కేసులో ఐదుగురు నిందితులు.**
**ఆర్థిక లావాదేవీలే హత్యాయత్నానికి కారణం..**
**పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి కుట్ర.**
**బార్ వద్ద దాడి కాదు.. ముందే పన్నిన హత్య కుట్ర**
**పోలీసులు.కాల్ డేటా,**
**సీసీటీవీలతో సుపారీ కుట్ర ఛేదించిన పోలీసులు.**
**జర్నలిస్టు హత్యాయత్నం కేసులో అసలు సూత్రధారి అరెస్ట్.**

పాల్వంచ,అక్టోబర్ 3,ప్రభాత వార్త:

పాల్వంచ పట్టణంలోని కనకదుర్గ బార్ సమీపంలో జర్నలిస్టు మనుపూరి ప్రభాకర్‌పై జరిగిన హత్యాయత్నం కేసులో సుపారీ కుట్రను పాల్వంచ టౌన్ పోలీసులు ఛేదించారు.ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో జరిగిన ఈ కుట్రలో



మొత్తం ఐదుగురు నిందితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేసినట్లు పోలీసులు వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం, సెప్టెంబర్ 7న రాత్రి సుమారు 8:30 గంటలకు కనకదుర్గ బార్ నుంచి బయటకు వస్తున్న ఎన్‌హెచ్9 ఎలక్ట్రానిక్ మీడియా ఛైర్మన్,జర్నలిస్టు మనుపూరి ప్రభాకర్‌పై ముగ్గురు వ్యక్తులు సోడా బాటిల్‌తో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.బాధితుడి ఫిర్యాదు మేరకు పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌లో బీఎన్ఎస్ నిబంధనల కింద కేసు నమోదు చేశారు.దర్యాప్తులో కాల్ డేటా రికార్డులు (సీడీఆర్),సీసీటీవీ దృశ్యాలు,ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలించగా ఈ దాడి వెనుక పక్కా కుట్ర ఉన్నట్లు తేలిందని పోలీసులు తెలిపారు. ప్రభాకర్ వద్ద నుంచి రూ.40 లక్షలు అప్పుగా తీసుకున్న పాల నాగేశ్వరరావు, ఆ డబ్బు తిరిగి చెల్లించాలని ఒత్తిడి రావడంతో ప్రభాకర్‌ను హత్య చేయాలని కుట్ర పన్నినట్లు గుర్తించారు.ఈ నేపథ్యంలో కొత్తగూడెంకు చెందిన దాసరి రాజు ద్వారా రౌడీ షీటర్ అరవ వినయ్ కుమార్‌ను సంప్రదించి రూ.5 లక్షలకు సుపారీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు,ముందస్తుగా రూ.2 లక్షలు చెల్లించినట్లు విచారణలో వెల్లడైంది.సంఘటన జరిగిన రోజు నాగేశ్వరరావు, ప్రభాకర్ ఇద్దరూ కలిసి బార్‌లో మద్యం సేవించారని,అనంతరం ప్రభాకర్ కదలికలను ఫోన్ ద్వారా తెలుసుకుని దాసరి రాజు ద్వారా వినయ్ కుమార్‌కు సమాచారం అందించగా,అతడు తన అనుచరులతో కలిసి బార్ వద్ద కాపుకాసి దాడికి పాల్పడినట్లు పోలీసులు పేర్కొన్నారు.ఈ కేసులో అరవ వినయ్ కుమార్,ఎలగడ శివకృష్ణ,దాకూరి గణేష్ అలియాస్ ఘని,దాసరి రాజు,పాల నాగేశ్వరరావును నిందితులుగా చేర్చారు. కేసుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, ఇతర సాంకేతిక ఆధారాలపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగుతోందని,నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# సాగునీటి కోసం రైతన్నలు డీఈ కార్యాలయం ముట్టడి

**II వేల ఎకరాల ఆయకట్టు ప్రశ్నార్థకం**
**ఎస్సై జోక్యంతో శాంతించిన రైతన్నలు**

తల్లాడ అక్టోబర్ 3 ప్రభాతవార్త

సిరిపురం మేజర్ కు సీతారామ ప్రాజెక్ట్ నీటిని విడుదల చేయకుండా జాప్యం చేస్తుండడంతో 11 వేలఎకరాల ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారిందని తక్షణమే నీటిని విడుదల చేయాలని బిల్లుపాడు అన్నారుగూడెం చెందిన రైతులు తల్లాడ డి ఈ కార్యాలయాన్ని ముట్టడించారు ఈ సందర్భంగా రైతులకు బిజెపి నాయకుడు ఆపద వెంకట రామారావు సంఘీభావం తెలిపారు జిల్లాలో ముగ్గురు మిత్రులు ఉండగా నేటి వరకు సిరిపురం మేజర్ కు చుక్క నీరు విడుదల చేయకుండా మరమ్మతుల పేరుతో కాలయాపన చేయడం వల్ల



రైతుల పరిస్థితి దుర్భరంగా తయారైంది దాదాపు సిరిపురం మేజర్ కింద 11 వేలఎకరాలకు పైగా ఆయకట్టు ఉండగా రైతులు పంటలు వేయడంతో ఎల్ నీ ఓ ప్రభావం కూడా తోడవడంతో రైతుల పరిస్థితి ముందు నుయ్యి వెనక గొయ్యి చందంగా తయారయింది ఇరిగేషన్ అధికారులకు తోడు కాంట్రాక్టర్ వైఫల్యం చెందడంతో పాటు ముగ్గురు



మంత్రులు ఉన్నా సాగునీటిని విడుదల చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని రైతులు వాపోయారు పంట చేతికొచ్చే దశలో నీరు లేకపోతే పంట ఎలా చేతికి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు విషయం తెలుసుకున్న ఎస్ఐ ఎన్ వెంకటకృష్ణ సిబ్బంది తో డి ఈ ఈ కార్యాలయం చేరుకొని పరిస్థితి అదుపుతప్పే ప్రమాదం ఉందని తెలుసుకొని రైతుల్ని స్టేషన్కు తీసుకెళ్లి సమస్యను అడిగి ఎస్సై ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి సాధ్యమైన తొందరగా



నీరు విడుదల చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ఈ విషయా న్ని రైతులకు వివరించగా రైతుల కూడా శాంతించారు ఏది ఏమైనా ఈ ఏడాది పంట చేతికి రావడం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి నెలకొందిరైతుల పరిస్థితి అర్థం చేసుకున్నాం పనులు త్వరితగతిన పూర్తిచేసి మూడు రోజుల్లో నీరు విడుదల చేస్తాం తల్లాడ డి ఈ ఝాన్సీ భాయ్ వెల్లడి రైతుల పరిస్థితిని అర్థం చేసుకున్నాం పనులు జరుగుతుండడంతో రైతుల ఆందోళన గురించి కన్స్ట్రక్షన్స్ డి ఈ చంద్రశేఖర రావుకు వివరించగా మూడు రోజుల్లో పనులు పూర్తి చేసి నీరు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని రైతులు గుర్తించాలని తల్లాడ డి ఈ ఝాన్సీ భాయ్ విజ్ఞప్తి చేశారు రైతులు విన్నవించిన విధంగా పంట చేతికొచ్చే దశలోనే ఉందని రైతులు కూడా సాగునీటి కోసం చేస్తున్న ఆందోళన న్యాయమైందని అన్నారు సిరిపురం మేజర్ కు పనులు జరుగుతుండడం వల్ల నీరు విడుదల జాప్యం జరుగుతుందని డి ఈ వివరించారు

# అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే మట్టా శంకుస్థాపన

సత్తుపల్లి అక్టోబర్ 3 ప్రభాతవా ర్త

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలికవసతులుకల్పించేందుకు చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా పలు వార్డుల్లో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లు శనివారం శంకుస్థాపన చేశారు..మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపురి కాలనీ 12వ వార్డు, గాంధీనగర్ 14వ వార్డు, గుడిపాడు రోడ్ 1వ వార్డు ప్రాంతాల్లో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు మంత్రి,ఎమ్మెల్యే , శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూసత్తుపల్లి పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను



మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ప్రజలు నిత్యం ఎదుర్కొనే రహదారులు, డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం చూపేలా అభివృద్ధి పనులను చేపడుతున్నామని చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూసత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.సత్తుపల్లి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు, ప్రతి వార్డులో ప్రజలకు మెరుగైన రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు అందించడమే మా లక్ష్యం అని, అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాంఅని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కలెక్టర్ దివాకర్, సబ్ కలెక్టర్ అజయ్, మున్సిపల్ కమిషనర్ కె నర్సింహం, ఏ ఈ సురేష్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్మన్ రిహాన కమల్ పాషా, మండల పట్టణ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గాదె చెన్నారావు, కౌన్సిలర్స్ తోట సుజలా రాణి, దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి,కాంగ్రెస్ నాయకులు, మహమ్మద్ కమల్ పాష,, కౌన్సిలర్లు, ఆయా వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



# అదనపు కట్నం కోసం వేధింపులు.

**.భర్త,అత్తమామలపై చర్యలు తీసుకోవాలని బాధితురాలి ఫిర్యాదు**

పాల్వంచ రూరల్,అక్టోబర్ 3,ప్రభాత వార్త:

అదనపు కట్నం కోసం శారీరకంగా,మానసికంగా వేధిస్తూ,అనంతరం తనపై,కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడ్డ భర్త,అత్త,మామ,మరిదిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన ఎల్లపుఅనూష శనివారం పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైకి ఫిర్యాదు చేసింది.బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన సంపత్‌తో 2025 జనవరిలో ఆమె వివాహం జరిగింది.వివాహ సమయంలో తన తల్లిదండ్రులు రూ.2 లక్షల కట్నం ఇచ్చారని పేర్కొంది.వివాహం జరిగిన మూడు నెలలకే గర్భం దాల్చిన అనంతరం భర్త అదనపు కట్నం తీసుకురావాలని ఒత్తిడి చేస్తూ,తనపై అక్రమ సంబంధం ఉందంటూ ఆరోపణలు చేసి శారీరకంగా,మానసికంగా వేధించాడని ఆరోపించింది. గర్భవతి అని కూడా చూడకుండా ఇంటి నుంచి వెళ్లగొట్టాడని ఫిర్యాదులో తెలిపింది.దీంతో పుట్టింటికి వెళ్లిన ఆమె అక్కడ ఓ ఆడశిశువుకు జన్మనిచ్చిందని పేర్కొంది. ఈ నెల 21వ తేదీ ఉదయం సుమారు 9 గంటల సమయంలో భర్త సంపత్,అత్త పద్మ,మామ రమేష్,మరిది గణేష్ కలిసి తన తల్లి ఇంటికి వచ్చి తనపై,తన తల్లిపై దాడి చేశారని ఆరోపించింది.అడ్డుకునేందుకు వచ్చిన తన బాబాయి ఎల్లయ్యపై కూడా దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొంది.ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,తనకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని బాధితురాలు పోలీసులను కోరింది.

# గంజాయి సేవిస్తున్న ఇద్దరు యువకులు అరెస్ట్.



ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

ఖమ్మం నగరంలోని కొత్త బస్టాండ్ వెనుక ప్రాంతంలో ఇద్దరు యువకులు గంజాయి సేవిస్తుండగా శనివారం ఖమ్మం టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఖమ్మం టూ టౌన్ సీఐ రామ కృష్ణ గారి ఆదేశాలు తో శనివారం మధ్యాహ్నం ఖమ్మం కొత్త బస్టాండ్ వెనుక వైపు ఎస్ఐ 1 వి .రమేష్, తన సిబ్బంది తో పెట్రోలింగ్ చేయుచుండగా శివాలయం వెనుక వైపు గల ఖాళీ స్థలం లో కొంత మంది యువకులు పెట్రోలింగ్ వాహనం చూసి ఒక స్కూటీ మరియు చేతిలో కాగితం పొట్లలతో ఉండి పారిపోతుండగా వారి వెంటపడి పట్టుకొని విచారించగా వారు ఖమ్మం 3టౌన్ ఏరియా నుండి గంజాయి కొని తెచ్చుకొని తాగుచున్నాము అని, చెప్పగా వారిపై కేసు నమోదు చేసి కోర్ట్ కు రిమాండ్ నిమిత్తం పంపినట్లు టూ టౌన్ సిఐ రామకృష్ణ తెలిపారు. గంజాయి సేవిస్తున్న యువకులు ఖమ్మం కు చెందిన జగదబి సాకేత్, ఎసకే ఉస్మాన్ లు గా గుర్తించామని,వారి వద్ద నుండి గంజాయి 140 గ్రాములు దీని విలువ 7,000 రూపాయలు మరియు ఒక స్కూటీ ని సీజ్ చేసినట్లు తెలిపారు.

# మాస్ లైన్ నేత సిద్దు గుండెపోటుతో మృతి

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 3:

సిపిఐ ఎంఎల్) మాస్ లైన్ పార్టీ మండల కమిటీ సభ్యుడు, టీయుసిఐ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు రాయల సిద్దు శనివారం గుండెపోటుతో



ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతి చెందిన విషయం తెలుసు కున్న పలు రాజకీయ పార్టీల నాయకులు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిద్దు మృతికి సంతాపంగా పార్టీ కార్యకర్తలు, స్నేహితుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బంద్ నిర్వహించారు. మృతదేహాన్ని సిద్దు స్వగ్రామానికి తరలిస్తూ ప్రదర్శన నిర్వహించారు. టీయుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎదులాపురం గోపాలరావు, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోతు కృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చాపలమడుగు రామ్మూర్తి, మాస్ లైన్ మండల కార్యదర్శి బానోతు ధర్మ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి నాగుల మీరా, న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వల్లోజ రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చాంద్ పాషా, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చెంగల గురునాథం, సిపిఐ జిల్లా నాయకులు చంద్ర నరేంద్ర కుమార్, మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, లకావత్ గిరిబాబు, వేల్పుల నరసింహారావు, దుద్దుకూరి మధుసూదన్ రావు, మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, యాస నరేష్, గార్లపాట వెంకటి, సర్పంచ్ ఆంగోతు రామారావు, ఉప సర్పంచ్ గుమ్మడిదల శ్రీను, దేవరకొండ కిరణ్ నివాళులు అర్పించారు.




## పర్ణశాలలో మిషన్ భగీరథ ఉన్నతాధికారులు పర్యటన

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 3)



దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో మిషన్ భగీరథ ఉన్నతాధికారులు చీఫ్ ఇంజనీర్ మధుబాబు ఎస్ ఈ శేఖర్ రెడ్డి పలువురు అధికారులు శనివారం పర్యటించారు వచ్చే పుష్కరాల కోసం పర్ణశాలలో మిషన్ భగీరథ ద్వారా మంజూరైన పనులు చేపట్టేందుకు పర్ణశాలలో పర్యటించి అక్కడ పరిస్థితులను పరిశీలించారు



గోదావరి నీటిమట్టం పుష్కరాల సమయంలో నీటిలభ్యత గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు కొత్తగా నిర్మించే ట్యాంకు నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాగే ఖాదర్ బాబు మిషన్ భగీరథ ఎస్సీ శేఖర్ రెడ్డి ఈఈలు తిరుమలేష్ నళిని డీఈలు రవితేజ శ్రీనివాస్ ఏఈ ఉపేందర్ పంచాయతీ సిబ్బంది మిషన్ భగీరథ సిబ్బంది పాల్గొన్నారు.

## చెక్ పవర్‌పై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### దుమ్ముగూడెం సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటేష్

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 3)



చెక్ పవర్‌కు సంబంధించిన అంశంపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మేము స్వాగతిస్తున్నాము నిర్ణీత కాలపరిమితిలో సమస్యకు పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమైన చర్యగా భావిస్తున్నామని దుమ్ముగూడెం సర్పంచుల సంఘం అధ్యక్షుడు మట్ట వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు సర్పంచ్-ఉపసర్పంచ్‌ల మధ్య ఏర్పడే సమస్యలను కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న వ్యక్తిగత సమస్యగా చూడకూడదని ఇది గ్రామ పరిపాలనతో పాటు మొత్తం పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించిన అంశం అని ప్రతి ఒక్కరూ ఆలోచించాలని గ్రామ అభివృద్ధి సజావుగా కొనసాగాలంటే సర్పంచ్ ఉపసర్పంచ్ ఇద్దరూ పరస్పరం సహకరించుకోవడం ఎంతో అవసరం అధికారాలు బాధ్యతలు విధుల విషయంలో ఏవైనా భేదాభిప్రాయాలు ఉంటే వాటిని ఘర్షణకు దారితీయకుండా చట్టపరమైన విధానాల్లో పరస్పర చర్చల ద్వారా సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆయన తెలిపాడుభవిష్యత్తులో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా సర్పంచులు ఉప సర్పంచులు పరస్పర గౌరవంతో వ్యవహరించి గ్రామ ప్రజల ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశాడు

# అటవీ భూమిలో అక్రమ పోడు సాగు యత్నానికి అడ్డుకట్ట

### దోజర్ ట్రాక్టర్‌తో భూమిని దున్నుతుండగా ఇద్దరు అదుపులోకి..

### ట్రాక్టర్ స్వాధీనం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

అటవీ భూమిని అక్రమంగా పోడు సాగులోకి మార్చేందుకు జరుగుతున్న ప్రయత్నాన్ని అటవీ అధికారులు అడ్డుకున్నారు. అశ్వాపురం అటవీశాఖ పరిధిలోని కృష్ణసాగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లోని కంపార్ట్‌మెంట్ నంబర్ 225, నాగినేనిప్రోలు,రెడ్డిపాలెం బీట్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది.అటవీ భూమిని సాగులోకి మార్చే ఉద్దేశంతో డోజర్ ట్రాక్టర్ టీఎస్ 05 యుడీ 7803తో భూమిని దున్నుతున్నట్లు అటవీ సిబ్బంది గుర్తించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న అటవీ అధికారులు చక్క ఈశ్వరయ్యతో పాటు ట్రాక్టర్ యజమాని, డ్రైవర్ ఇనపెంగి నాగరాజును అదుపులోకి తీసుకున్నారు.సంఘటనా స్థలాన్ని



పరిశీలించిన అటవీ అధికారులు సుమారు 0.10 హెక్టార్ల విస్తీర్ణంలో 201 ఘనపు మీటర్ల మేర భూమిని దున్నినట్లు గుర్తించారు. అక్రమంగా అటవీ భూమిని సాగులోకి మార్చేందుకు ఉపయోగించిన డోజర్ ట్రాక్టర్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై సంబంధిత అటవీ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి, నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్‌ను న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు అటవీ అధికారులు తెలిపారు.

**అక్రమ ఆక్రమణలను సహించేది లేదు**

అటవీ భూముల్లో అక్రమ ఆక్రమణలు, అనధికారిక సాగు, భూమి స్వరూపాన్ని మార్చే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని అటవీ అధికారులు స్పష్టం చేశారు. రిజర్వ్ అటవీ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా సాగు చేసేందుకు ప్రయత్నించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ సంపద, రిజర్వ్ అటవీ భూముల పరిరక్షణలో భాగంగా నిఘాను మరింత పెంచుతామని తెలిపారు.ఈ చర్యల్లో అశ్వాపురం అటవీశాఖ పరిధి అధికారి సత్తాజ్ అలీ, సారపాక డీఆర్ఓ కృష్ణ, నాగినేనిప్రోలు,రెడ్డిపాలెం బీట్ అధికారి లక్ష్మీ ప్రసన్న, కృష్ణసాగర్ బీట్ అధికారి ఉపేంద్ర, సందెల్లపాడు బీట్ అధికారి భీమ్ చంద్, సారపాక బీట్ అధికారి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# టేకుచెరువులో పెరుగుతున్న కిడ్నీ సమస్యలు

### ఇటీవల ఇద్దరి మృతి..

### పలువురు బాధితులు

### ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి

### తాగునీటిని పరీక్షించాలని

### సర్పంచ్, గ్రామస్తుల డిమాండ్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలోని టేకుచెరువు గ్రామంలో కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కిడ్నీ సమస్యలతో ఇద్దరు మృతి చెందినట్లు గ్రామస్తులు పేర్కొంటుండగా, ప్రస్తుతం పలువురు వివిధ కిడ్నీ సంబంధిత అనారోగ్య సమస్యలతోబాధపడుతున్నారని తెలిపారు.గ్రామంలో కిడ్నీ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. కిడ్నీ సమస్యలకు అసలు కారణాలు ఏమిటన్నది వైద్యపరంగా నిర్ధారించేందుకు గ్రామంలో సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**తాగునీటి నాణ్యతపై పరీక్షలు చేయాలి**

కిడ్నీ సమస్యలకు తాగునీటి నాణ్యత కూడా ఒక కారణమై ఉండొచ్చనే అనుమానాలు గ్రామస్తుల్లో వ్యక్తమవుతున్న నేపథ్యంలో, గ్రామంలోని తాగునీటి వనరుల నుంచి నమూనాలను సేకరించి సమగ్రంగా పరీక్షించాలని కోరుతున్నారు. నీటిలో హానికరమైన రసాయనాలు, అధిక మోతాదులో ఉండే ఖనిజాలు లేదా ఇతర కలుషితాలు ఉన్నాయా అనే విషయాన్ని శాస్త్రీయంగా నిర్ధారించాలని డిమాండ్ చేస్తున్నారు.అయితే కిడ్నీ వ్యాధులకు కారణం తాగునీరేనని ఇప్పుడే నిర్ధారించలేమని, ఇందుకు వైద్యపరమైన, నీటి నాణ్యతకు సంబంధించిన శాస్త్రీయ పరీక్షలు అవసరమని స్థానికులు పేర్కొంటున్నారు.

**ఇంటింటా ఆరోగ్య సర్వే నిర్వహించాలి**

టేకుచెరువు గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, కిడ్నీ పనితీరుకు సంబంధించిన పరీక్షలు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు. కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి, వారి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి అవసరమైన చికిత్స అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.తీవ్రమైన సమస్యలున్న వారిని జిల్లా లేదా ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేసి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే గ్రామంలో ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించి, కిడ్నీ సంబంధిత సమస్యలున్న వారి వివరాలను అధికారికంగా నమోదు చేయాలని అంటున్నారు.

**తక్షణమే వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి**

**సర్పంచ్ బోళ్ళ సైదమ్మ డిమాండ్**



టేకుచెరువు గ్రామంలో కిడ్నీ సమస్యలపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనను దృష్టిలో ఉంచుకుని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామ సర్పంచ్ బోళ్ళ సైదమ్మ డిమాండ్ చేశారు. గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలందరికీ అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని, తాగునీటి నమూనాలను సేకరించి నాణ్యతను సమగ్రంగా పరీక్షించాలని ఆమె కోరారు. అలాగే కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి అవసరమైన వైద్యం అందించడంతో పాటు, వ్యాధికి గల కారణాలను వైద్యపరంగా గుర్తించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని సర్పంచ్ బోళ్ళ సైదమ్మ అధికారులను కోరారు. గ్రామ ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించి ప్రత్యేక వైద్య బృందాన్ని పంపించాలని ఆమె డిమాండ్ చేశారు.

# సింగరేణిలో స్వచ్ఛతకు శ్రీకారం

### కొత్తగూడెం ఏరియాలో స్పెషల్ క్యాంపెయిన్ 6.0 ప్రారంభం

రుద్రంపూర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 6.0 కార్యక్రమాన్ని ఏరియా జీఎం సీహెచ్. వెంకటరమణ ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం, కోల్ మినిస్ట్రీ ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నుంచి 31 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ కార్యాలయాలు, పరిసరాల పరిశుభ్రతతో పాటు పెండింగ్ ఫైళ్ళు, పనులను సకాలంలో పరిష్కరించడం, పారదర్శక సేవలు అందించడం




ద్వారా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యోగులకు సూచించారు. స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్టేటు జీఎం ఎం. గోవిందరావు, గుర్తింపు సంఘం ప్రతినిధి సందెబోయిన శ్రీనివాస్, ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ ఎండీ. రజాక్, ఏజీఎం వి. రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, అధికారులు, సిబ్బంది, కాంట్రాక్ట్ ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

-

# క్లిష్టమైన మెదడు శస్త్ర చికిత్స విజయవంతం

## ప్రాణాలు నిలబెట్టిన మలక్ యశోదా వైద్యులు




**ఖమ్మం వైద్య విభాగం,, అక్టోబర్ 3(ప్రభాత వార్త )**

హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ డాక్టర్స్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మెదడులో రక్తస్రావం, వాపుతో పాటు మాస్ ఎఫెక్ట్, మిడ్‌లైన్ షిఫ్ట్ ఏర్పడిన 29 ఏళ్ల యువకుడికి తొలుత డీకంప్రెసివ్ క్రానియెక్టమీ నిర్వహించి, ఆ సమయంలో తొలగించిన పుర్రె ఎముక భాగాన్ని పొత్తికడుపు ముందు భాగంలో భద్రపరిచి, రోగి కోలుకున్న అనంతరం దానిని తిరిగి అమర్చి విజయవంతంగా క్రానియోప్లాస్టీ నిర్వహించామని న్యూరో సర్జన్ డా. శ్రీనివాస్ బొట్ల తెలిపారు. శనివారం నగరంలోని యశోద కన్సల్టింగ్ సెంటర్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఖమ్మం జిల్లా అశ్వాపురానికి చెందిన చింతల సురేష్ రోడ్డు ప్రమాదంలో తీవ్రమైన ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజ్యూరీకి గురయ్యారు. ఆయనకు లెఫ్ట్ ఫ్రంటల్ సబ్‌డ్యూరల్ హెమరేజ్‌తో కూడిన హెమరేజిక్ కంట్యూషన్, మాస్ ఎఫెక్ట్, మిడ్‌లైన్ షిఫ్ట్ ఏర్పడ్డాయి. వీటితో పాటు బైలేటరల్ ఫ్రంటల్, టెంపోరల్ సల్కల్ స్పేసెస్‌లో సబ్‌అరాక్నాయిడ్ హెమరేజ్, రైట్ ఫ్రంటోటెంపోరల్ సబ్‌డ్యూరల్ హెమరేజ్, ఫాల్సైన్ సబ్‌డ్యూరల్ హెమరేజ్, డిఫ్యూజ్ సెరిబ్రల్ ఎడిమా కూడా ఉన్నట్లు గుర్తించామని అన్నారు. కుడివైపు పెరైటల్, స్క్వామస్, మాస్టాయిడ్ టెంపోరల్ బోన్స్‌లో ఫ్రాక్చర్స్‌తో పాటు రైట్ ఎక్స్‌టర్నల్ ఆడిటరీ కెనాల్ యాంటీరియర్ వాల్ ఫ్రాక్చర్ కూడా ఏర్పడిందని, తీవ్రమైన మెదడు గాయాల నేపథ్యంలో సురేష్‌కు లెఫ్ట్ ఫ్రంటోటెంపోరో పెరైటల్ డీకంప్రెసివ్ క్రానియెక్టమీ, డ్యూరోటమీ, సబ్‌డ్యూరల్ హెమరేజ్, లెఫ్ట్ ఫ్రంటల్ కంట్యూషన్ ఎవాక్యుయేషన్, సిస్టర్నోటమీ, సిస్టర్నల్ డ్రెయిన్ ప్లేస్‌మెంట్, జీప్యాచ్‌తో డ్యూరాప్లాస్టీ నిర్వహించామని తెలిపారు. ఈ శస్త్రచికిత్స సమయంలో తొలగించిన బోన్ ఫ్లాప్‌ను యాంటీరియర్ అబ్డామినల్ వాల్‌లో, అంటే పొత్తికడుపు ముందు భాగంలోని గోడలో భద్రపరిచామని అన్నారు. తొలి శస్త్రచికిత్స అనంతరం కోలుకున్న సురేష్‌కు పుర్రెలో ఏర్పడిన క్రానియెక్టమీ డిఫెక్ట్‌ను సరిచేసేందుకు సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డా. శ్రీనివాస్ బొట్ల పర్యవేక్షణలో జనరల్ అనస్తీషియా కింద లెఫ్ట్ ఫ్రంటోటెంపోరోపెరైటల్ బోన్ ఫ్లాప్ రీప్లేస్‌మెంట్ క్రానియోప్లాస్టీ నిర్వహించారు. పొత్తికడుపులో భద్రపరిచిన బోన్ ఫ్లాప్‌ను తిరిగి అమర్చి టైటానియం ప్లేట్లు, స్క్రూలతో స్థిరపరిచారు. శస్త్రచికిత్స అనంతర కాలం ఎలాంటి సమస్యలు లేకుండా సాగిందన్నారు. ఫిజియోథెరపీతో పాటు ఐవీ యాంటీ బయాటిక్స్, యాంటీఎపిలెప్టిక్స్, అనాల్జెసిక్స్, యాంటీఎమెటిక్స్, పీపీఐలు, ఐవీ ఫ్లూయిడ్స్ తదితర చికిత్స అందించారు. డిశ్చార్జ్ సమయానికి సురేష్ స్పృహలో, పరిసరాలపై అవగాహనతో, వైద్యుల ఆదేశాలకు స్పందించే స్థితిలో ఉన్నారు. వైటల్స్ స్థిరంగా ఉండగా గ్లాస్గో కోమా స్కేల్ ఈ4వీ5ఎం6, అంటే 15/15గా నమోదైంది. శస్త్రచికిత్స చేసిన గాయం కూడా ఆరోగ్యకరంగా ఉండటంతో తదుపరి వైద్య సూచనలతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. తీవ్రమైన ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజ్యూరీలో మెదడులో రక్తస్రావం, వాపు, మాస్ ఎఫెక్ట్, మిడ్‌లైన్ షిఫ్ట్ వంటి సమస్యలు ఏర్పడినప్పుడు డీకంప్రెసివ్ క్రానియెక్టమీ అవసరమవుతుందని తెలిపారు. ఈ రోగిలో తొలగించిన బోన్ ఫ్లాప్‌ను యాంటీరియర్ అబ్డామినల్ వాల్‌లో భద్రపరిచారని, రోగి కోలుకున్న అనంతరం దానిని తిరిగి అమర్చి టైటానియం ప్లేట్లు, స్క్రూలతో స్థిరపరిచి క్రానియోప్లాస్టీ నిర్వహించిన ట్లు వివరించారు. శస్త్రచికిత్స అనంతరం రోగి పరిస్థితి స్థిరంగా ఉందని తెలిపారు. తీవ్రమైన తల గాయాల అనంతరం స్పృహ కోల్పోవడం, పదేపదే వాంతులు, తీవ్రమైన తలనొప్పి, సీజర్స్, అధిక నిద్రమత్తు వంటి లక్షణాలను నిరక్ష ్యం చేయకుండా వెంటనే న్యూరో వైద్యులను సంప్రదించాలని యశోదా ఆసుపత్రి యాజమాన్యం సూచించింది.




## మున్నూరు కాపు నగర నూతన కమిటీ నగర అధ్యక్షులుగా రాపర్తి శరత్

**ఖమ్మం అర్బన్ అక్టోబర్ 03(ప్రభాత వార్త )**

ఖమ్మం నగర మున్నూరు కాపు కమిటీ అధ్యక్షులుగా మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్, కార్యదర్శిగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎగుమతి శాఖ కార్యదర్శి భైరిశెట్టి శ్రీనివాసరావు, కోశాధికారిగా గంగిశెట్టి శ్రీనివాసరావులను ఎన్నికైయ్యారు. ఈ ఎంపిక ప్రక్రియ పెద్దలు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు జిల్లా ట్రస్టు బోర్డు కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య జిల్లా మహిళా అధ్యక్ష కార్యదర్శులు పగడాల మంజులతోట సుజలరాణి పెద్దలు తాళ్లూరి హనుమంతరావు , మేకల శ్రీనివాస రావు, పసుపులేటి నాసరయ్య, తాళ్లూరి సోమయ్య , కార్పొరేటర్ లు పాలేపు వెంకట రమణ, చామకూరి వెంకట నారాయణ, గోళ్ళ వెంకట్, మదూరు ప్రసాదు, వెన్న పండు, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, సి హెచ్ విప్లవ కుమార్ తదితరుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శి లు మాట్లాడుతూ... తమ మీద ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామని విద్యా, వైద్యం ఇతర అవసరాల్లో పేద మున్నూరు కాపులకు అండగా ఉంటామని పెద్దలు కీర్తి శేసులు మేకల సంగయ్య, మలిశెట్టి వరదయ్య, కనకం సత్యం, రాపర్తి రంగారావుల ఆదర్శాలను, వారి పోరాటాలు గుర్తు ఉంచుకొని వారి అడుగుజాడల్లో నడుస్తామని అన్నారు.



# పాలనలో సమన్వయ లోపం

**ఆర్థిక విషయంలో మంత్రులకు లేని స్వేచ్ఛ**

**ముఖ్యమంత్రి రేవంత్ తీరు బాగున్నా**

**ఎంపికలో పొరపాట్లు**

**చట్టం అవినీతి పరులకు చుట్టమవుతుంది.**

**ఉద్యమాలకు యువతరమే పునాది**

**ఓటు తొలగింపు నేరమే**

**మీట్ ద ప్రెస్లో కూనంనేని**




**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వ పాలనలో సమన్వయం లోపించిందని అది ప్రజల్లో వ్యతిరేకతను పెంచుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు బాగున్నా అనేక అంశాలకు సంబంధించి ప్రాధాన్యత ఎంపికలో పొరపాట్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్య మూలాలు దెబ్బతింటున్నాయని పునాదిగా నిలిచిన ఓటు హక్కును తొలగించడం నేరమేనని ఆయన స్పష్టం చేశారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో శనివారం మీట్ ద ప్రెస్ కార్యక్రమాన్ని కూనంనేనితో ఖమ్మంలో నిర్వహించారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ సమన్వయ కర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో కూనంనేని మాట్లాడుతూ యువతరం ప్రజా ఉద్యమాలకు పునాదిగా నిలిచిందని నాటి స్వాతంత్రోద్యమం, సాయుధ తెలంగాణ పోరాటం, తెలంగాణ సాధనోద్యమం, పేదల పక్షాన కమ్యూనిస్టు పార్టీ సాగించిన అనేక పోరాటాల్లో యువతరమే ముందు నిలిచిందన్నారు. ఇప్పుడు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జన్‌జీ ఉద్యమించడంతో దిమాగి నక్సల్స్ పేరుతో అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సర్ పేరుతో ఓట్ల తొలగింపు నేరమని ప్రజాస్వామ్యానికి ఓటే మూలస్తంభమని దానిని తొలగించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తూట్లు పొడవడమేనన్నారు. 60 కోట్ల భోఫోర్స్ కుంభకోణం కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతే లక్షల కోట్ల కుంభకోణాలు చోటు చేసుకున్న బిజెపి ప్రభుత్వాన్ని ఏవిధంగా శిక్షి ంచాలని ఆయన ప్రశ్నించారు. జ్ఞానేష్కుమార్ దిగిపోవాల్సిందేనని లేని పక్షంలో ఉద్యమం మరింత ఉధృతం అవుతుందన్నారు. ఆర్థిక అంతరాలు పెరుగుతున్నాయని కొద్ది మంది చేతుల్లో సంపద పోగుపడుతుందని ఆయన తెలిపారు. జర్నలిస్టులు అడిగిన వివిధ ప్రశ్నలకు సమాధానం ఇస్తూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉన్న సొమ్మును సరైన రీతిలో ఈ ప్రభుత్వానికి ఖర్చు చేయడం చేతకావడం లేదన్నారు. ఆర్థిక వ్యవహారాలు కేంద్రీకృతమవుతున్నాయని వివిధ శాఖల్లో ఖర్చు పెట్టే అవకాశం లేకుండా పోయిందని మంత్రులు స్వేచ్ఛగా పాలన చేసే పరిస్థితి లేదన్నారు. దీనితో కొత్త పంచాయతీలు పుట్టుకొస్తున్నాయన్నారు. కొన్ని హామీలు నెరవేర్చిన అది చెప్పుకునే పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ లేదని సాంబశివరావు తెలిపారు. బొగ్గు దొంగతనం అన్న ప్రచారంలోనూ కాంగ్రెస్ నిజాలను ప్రజలకు వివరించలేకపోయిందన్నారు. ధరణి వల్లనే బిఆర్ఎస్ ఓడిపోయిందని ఇప్పుడు కాంగ్రెస్ కూడా సరైన రీతిలో వ్యవహరించకపోతే ముప్పు తప్పదన్నారు. ఏ ప్రభుత్వమైనా నిషేధిత జాబితాను కొనసాగిస్తారని కానీ చిన్న చిన్న పొరపాట్లు పెద్ద ఇబ్బందులను తెచ్చిపెడుతున్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అనుభవదారు కాలాన్ని రద్దు చేయడం మళ్లీ భూయజమానులకు ఊతమిచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎందుకో సమర్థవంతంగా నడపలేకపోతుందన్న భావన వ్యక్తమవుతుందన్నారు. మిత్రపక్షంగా ఉన్న తమకు తెలపకుండానే మా అనుబంధ సంఘాన్ని ఆర్టీసి ఎన్నికల్లో ఓడించేందుకు ప్రయత్నం చేయడం ఓ మంత్రి కమ్యూనిస్టు సంఘాలను ఉద్దేశించి మాట్లాడటం ఇబ్బందికరమన్నారు. కమ్యూనిస్టు యూనియన్లను గెలవనివ్వవద్దన్న ఆయన తీరు సరి కాదని సాంబశివరావు తెలిపారు. ఎంఎల్సి ఎన్నికల్లో పోటీ చేయాలా ఎవరికి మద్దతు ఇవ్వాలా అన్న దానిపై ఇంకా నిర్ణయించలేదన్నారు. కొత్తగూడెం నియోజక వర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జోక్యంపై జర్నలిస్టులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ అన్ని నియోజక వర్గాల మాదిరి కొత్తగూడెంలో కూడా పర్యటిస్తే తప్పులేదు కానీ తరచూ పర్యటనలు చేయడం శత్రుపక్ష శాసన సభ్యుని పట్ల వ్యవహరించడం సరికాదన్నారు. అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్నారు. మిత్రపక్ష శాసనసభ్యుడు ఉన్న చోట అంతగా పట్టించుకోవాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. కమ్యూనిస్టుల నైతిక మద్దతు కాంగ్రెస్ గెలుపులో కీలక భూమిక పోషించిందన్నారు. ఆర్టిసి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కమ్యూనిస్టులు విడివిడిగా పోటీ చేయడాన్ని ప్రస్తావిస్తూ కలిసిపోతే తప్ప రెండు పార్టీలు విడివిడిగా ఉన్నప్పుడు ఇటువంటి పరిస్థితులు ఎదుర్కొనక తప్పదన్నారు. ప్రజా ఉపయోగకర కార్యక్రమాలు చేపట్టినప్పుడు మిత్రపక్షంగా సమర్థిస్తామని ప్రజలకు నష్టం జరిగే కార్యక్రమాలకు సంబంధించి ప్రశ్నించక తప్పదని ఆయన తెలిపారు. ప్రశ్నించే వారి పట్ల గత ప్రభుత్వం మాదిరే వ్యవహరిస్తూ ముందస్తు అరెస్టులు, ఆందోళనలు అణిచివేతలు చేస్తే గత ఫలితమే పునరావృతమవు తుందన్నారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.




## పోలీసుల ప్రతిభకు పతకాల పంట

### తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో

### భద్రాద్రి పోలీసులకు 9 పతకాలు

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:**



విధి నిర్వహణలోనే కాదు.. క్రీడా రంగంలోనూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ 5వ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026లో క్లస్టర్-ది విభాగంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అద్భుత ప్రతిభ కనబరిచి మొత్తం 9 పతకాలు సాధించారు. ఇందులో 3 బంగారు, 3 వెండి, 3 కాంస్య పతకాలు ఉండటం విశేషం. టెన్నిస్ విభాగంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఈ. విజయ్ బాబు డబుల్స్‌లో బంగారు, సింగిల్స్‌లో వెండి పతకం సాధించారు. ఆర్ఐ వెల్ఫేర్ కృష్ణారావు, పాల్వంచ సీఐ కె. సతీష్ ఓపెన్ డబుల్స్, 40+ డబుల్స్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించారు. కృష్ణారావు ఓపెన్ సింగిల్స్‌లో కాంస్య పతకం, సతీష్ 40+ సింగిల్స్‌లో వెండి పతకం దక్కించుకున్నారు. బ్యాడ్మింటన్‌లో పీసీ జి. ప్రవీణ్ ఓపెన్ మెన్ సింగిల్స్‌లో, డబ్ల్యూపీసీ కె. నాగస్వరూప ఓపెన్ ఉమెన్ సింగిల్స్‌లో కాంస్య పతకాలు సాధించారు. వీరిద్దరూ కలిసి మిక్స్‌డ్ డబుల్స్‌లో వెండి పతకం సాధించారు. జిల్లా పోలీస్ క్రీడాకారుల విజయంపై ఎస్పీ రోహిత్ రాజు అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా సేవలందిస్తూ, క్రీడల్లోనూ ప్రతిభ చాటడం ద్వారా జిల్లాకు గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు.కావాలంటే దీనికి ఆదాబ్ ఫ్రంట్‌పేజ్ స్టైల్‌లో మరింత పవర్‌ఫుల్ హెడ్డింగ్ + రెండు లైన్ల సబ్‌హెడ్డింగ్ కూడా తయారు చేస్తాను.

## రక్తదానం.. ప్రాణదానంతో సమానం

### వివేకవర్ధిని కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:**అత్యవసర సమయాల్లో



రక్తం అందుబాటులో లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నా రని, సకాలంలో రక్తం అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని జ్ఞానోదయ విద్యాసంస్థల వైస్ చైర్మన్ ప్రణవ్ కృష్ణ అన్నారు. లక్ష్మీ ్మదేవిపల్లిలోని వివేకవర్ధిని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని వైస్ చైర్మన్ ప్రణవ్ కృష్ణ ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జి కొప్పుల కనకలక్షి ్మ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ప్రణవ్ కృష్ణ మాట్లాడుతూ.. యువత రక్తదానానికి ముందుకు రావాలని సూచించారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు రక్తదానంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షి ంచారు. కళాశాలలో గత 15 సంవత్సరాలుగా నిరంతరంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని, వచ్చే ఏడాది మరింత మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొనేలా కార్యక్రమాన్ని విస్తరించాలని కోరారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎంవీ చౌదరి, వైస్ చైర్మన్ ప్రణవ్ కృష్ణ, ప్రిన్సిపల్ సీహెచ్. సతీష్, డీన్ సాయికృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఏ. మల్లేష్, అకాడమిక్ డైరెక్టర్ కిరణ్, ఏఓ ప్రవీణ్, అధ్యాపకులు సతీష్, సురేష్, అరవింద్, దుర్గాప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# 32 ఏళ్లుగా ఆగని అన్నదాన యజ్ఞం!

### వినాయకుడి సేవలో.. తరిస్తున్న మాజీ ఎంపీపీ దంపతులు

### ఆకలితో ఉన్నవారికి అన్నం పెడుతున్న దుర్గారాశి లక్ష్మి వెంకన్న దంపతులు

### ఏటా వందలాది మందికి అన్నప్రసాదం..

### సేవనే భక్తిగా భావిస్తున్న ఆదర్శ దంపతులు

**కొత్తగూడెం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

భక్తి అంటే గుడికి వెళ్లడం మాత్రమే కాదు.. ఆకలితో ఉన్న మనిషి కడుపు నింపడమూ భక్తే! ఈ మాటను ఆచరణలో చూపిస్తూ మూడు దశాబ్దాలకు పైగా అన్నదాన సేవను కొనసాగిస్తున్నారు ఉమ్మడి కొత్తగూడెం మాజీ ఎంపీపీ దుర్గారాశి వెంకన్న-లక్షీ ్మ దంపతులు. వినాయక నవరాత్రులు వస్తే చాలు.. వారి ఇంటి వద్ద సేవా సందడి మొదలవుతుంది. ఏటా వినాయక ఉత్సవాల ముగింపు సందర్భంగా వందలాది మందికి అన్నప్రసాదం అందిస్తూ 32 ఏళ్లుగా ఒకే సంకల్పంతో సేవా యజ్ఞాన్ని కొనసాగిస్తున్నారు.

**ఒకటి కాదు.. రెండు కాదు.. 32 ఏళ్లు!**

సంవత్సరం మారినా.. పరిస్థితులు మారినా.. వారి సేవా సంకల్పం మాత్రం మారలేదు. 1990లలో ప్రారంభమైన అన్నదాన కార్యక్రమం నేటికీ అదే ఉత్సాహంతో కొనసాగుతుండటం వారి సేవా నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది.



ఎలాంటి ఆర్భాటం లేకుండా, ప్రచారం కోసం కాకుండా భక్తితో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. వినాయకుడిని దర్శించుకునే భక్తులతో పాటు స్థానికులకు సైతం అన్నప్రసాదాన్ని అందిస్తున్నారు.

**అన్నం పెట్టడమే అసలైన సేవ**

వినాయకుడి కృపతో 32 ఏళ్లుగా ఈ అన్నదానం చేస్తున్నాం. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కన్నా మించిన పుణ్యం లేదని నమ్ముతున్నాం. మా శక్తి ఉన్నంత వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తాం" అని దుర్గారాశి వెంకన్న-లక్షీ ్మ దంపతులు పేర్కొన్నారు. వారి మాటల్లోనే కాదు.. మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఆచరణలో సేవా భావం కనిపిస్తోంది. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ అన్నదానానికి ఆహ్వానిస్తూ సమానత్వాన్ని చాటుతున్నారు. భక్తి,



మానవత్వం, సేవా స్ఫూర్తిని కలగలిపిన ఈ కార్యక్రమం స్థానికంగా ప్రత్యేకతను సంతరించుకుంది.

**సేవకు అభినందనల వెల్లువ**

32 ఏళ్లుగా అన్నదానాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్న దుర్గారాశి వెంకన్న-లక్షీ ్మ దంపతుల సేవా స్ఫూర్తిని స్థానికులు, భక్తులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. ఒక కార్యక్రమాన్ని ఒకసారి నిర్వహించడం కాదు.. తరతరాలకు స్ఫూర్తిగా నిలిచేలా 32 ఏళ్లుగా కొనసాగించడం గొప్ప విషయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు వాసిరెడ్డి మురళి, పొలమూరి శ్రీనివాస్, బాబు క్యాంప్ సర్పంచ్ నునవత్ కుమారి, ఈసదా మోహన్, దొంగ ప్రసాద్, గాజుల వినోద్, ఏఐవైఎఫ్ కోటి, వార్డు సభ్యులు అమ్ములు, మహేష్, బి.క్రాంతి, కృష్ణవేణి, మేక్య, డింపు, ఎండి ఇమ్రాన్, దుర్గారాశి సతీష్ కళ్యాణ్, మహిళా నాయకులు పొలమూరి సంధ్యారాణి, ఎండి ఉష, నాగబత్తుల సౌజన్య, బి.క్రాంతి తదితరులు పాల్గొన్నారు. డీవీకే యూత్ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పెన్షన్లలో అక్రమాలపై 'సమగ్ర' విచారణ!

### పాల్వంచలో అనర్హులకు ఆసరా అందుతోందా..?

### జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయి తనిఖీలకు బీజేపీ డిమాండ్

### దివ్యాంగ ధ్రువీకరణ పత్రాల నుంచి వృద్ధాప్య పింఛన్ల వరకు పరిశీలించాలి : కలెక్టర్‌కు వినతి

**కొత్తగూడెం, అక్టోబర్ 2 ప్రభాతవార్త:**

పేదలు, వృద్ధులు, దివ్యాంగులకు అండగా నిలవాల్సిన సంక్షేమ పింఛన్లలో అనర్హులు లబ్ధి పొందుతున్నారనే ఆరోపణలు అధికారుల దృష్టికి వచ్చాయి. ముఖ్యంగా పాల్వంచ పట్టణంలోని 27 డివిజన్లలో దివ్యాంగులు, వృద్ధాప్య పింఛన్ల లబ్ధిదారుల అర్హతలను సమగ్రంగా పరిశీలించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ నాయకులు పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అంకిత్‌కు వినతిపత్రం సమర్పించారు.

**దివ్యాంగ పింఛన్లపై అనుమానాలేంటి?**

దివ్యాంగులుగా ఎలాంటి శారీరక వైకల్యం లేని కొందరు తప్పుడు ధ్రువీకరణ పత్రాల ఆధారంగా పింఛన్లు పొందుతున్నారనే ఆరోపణలు ఉన్నాయని బీజేపీ నాయకులు తెలిపారు. సదరం ధ్రువీకరణ ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపైనా విచారణ జరిపించాలని కోరారు. అయితే ఈ ఆరోపణలు



అధికారిక విచారణలో నిర్ధారణ కావాల్సి ఉంది. అనుమానాస్పదంగా ఉన్న దివ్యాంగ ధ్రువీకరణ పత్రాలను ప్రత్యేక వైద్య బృందాలతో పునఃపరిశీలించాలని, నిజంగా అర్హత కలిగిన దివ్యాంగులకు మాత్రమే పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**రిటైర్డ్ ఉద్యోగుల పింఛన్లపైనా ఆరా..**

వృద్ధాప్య ఆసరా పింఛన్ల విషయంలోనూ అర్హతలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని బీజేపీ నాయకులు కోరారు. కేటీపీఎస్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసి పదవీ విరమణ అనంతరం ప్రభుత్వ పెన్షన్ పొందుతున్న కొందరు వ్యక్తులు వృద్ధాప్య ఆసరా పింఛన్లు కూడా పొందుతున్నారనే ఆరోపణలను వారు ప్రస్తావించారు. సంబంధిత లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వ రికార్డులతో సరిపోల్చి, నిబంధనల ప్రకారం అర్హత ఉందా లేదా తేల్చాలని డిమాండ్ చేశారు.

**జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి**

ప్రస్తుతం రాష్ట్రంలో ఆసరా పథకం కింద దివ్యాంగులకు నెలకు రూ.3,016, వృద్ధాప్య పింఛన్లకు రూ.2,016 చెల్లిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2026 సెప్టెంబర్ 25 నాటికి ఆసరా పథకం కింద మొత్తం 1,24,687 మంది లబ్ధిదారులు ఉన్నట్లు ప్రభుత్వ డ్యాష్‌బోర్డ్‌లో నమోదైంది. ఈ నేపథ్యంలో పాల్వంచకే పరిమితం కాకుండా జిల్లా వ్యాప్తంగా ఆసరా పింఛన్లపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని బీజేపీ నాయకులు కోరారు. లబ్ధిదారుల వయస్సు, ఆదాయం, కుటుంబ పరిస్థితులు, దివ్యాంగ ధ్రువీకరణ పత్రాలు తదితర అర్హతలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అధికారిక ఆసరా వ్యవస్థలో పెన్షనర్ వివరాలను పెన్షన్ ఐడీ/యూఐడి/సదరం ఐడీ, పేరు తదితర వివరాలతో శోధించే సదుపాయం కూడా ఉంది. అనర్హులు పింఛన్లు పొందుతున్నట్లు విచారణలో తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, బాధ్యులుగా తేలిన అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. అనర్హులకు చెల్లించిన ప్రభుత్వ నిధులపై కూడా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "అర్హులైన పేదలు, వృద్ధులు, దివ్యాంగులకు సంక్షేమ పథకాల ప్రయోజనం అందాలి.. ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు" అనే లక్ష ్యంతో పారదర్శకంగా విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు పొనిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలోత్ ప్రశాంత్ నాయక్, కొత్తపల్లి విజయ, శాంపురి నాగేంద్రబాబు, వాంకుడోత్ హాథిరామ్, సంకినేని రుద్ర, అజ్మీరా హాథిరామ్, కోరదల రమేష్, శాంపురి పవన్, పందు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల హక్కుల పరిరక్షణకై "ఐలు" కృషి.

# మధిరలో ఐలు IIవ జిల్లా మహాసభలు

## ఖమ్మం జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

మధిర అక్టోబర్3 ప్రభాతవార్త

న్యాయవాదుల హక్కుల పరిరక్షణ ప్రజలకు పారదర్శకమైన న్యాయ




సేవలు అందించే దిశగా ఐలుపనిచేస్తుందన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.పార్ధసారధి ఐలు నేషనల్ కౌన్సిల్ సభ్యులు ఏడునూతల శ్రీనివాస రావు తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు మందడపు శ్రీనివాస రావు చందాల శైలజ అన్నారు. రాష్ట్రంలో దేశంలో మారుతున్న నేర పరిస్థితులు చట్ట పరిధి అత్యున్నత న్యాయస్థానాల తీర్పులను పరిగణలోకి తీసుకొని న్యాయవాదులు వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంచుకోవాల్సి న అవసరం ఉన్నది అన్నారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ ఏర్పాటుచేసిన చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఖమ్మం జిల్లా 11వ మహాసభలు శనివారం మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపంలో జరిగాయి. జాతీయ కౌన్సిల్ సభ్యులు బోడేపూడి చంద్రశేఖర్ ఆజాద్ మహాసభల ప్రారంభ సూచకంగా ఐలు పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహాసభల ఆహ్వాన కమిటీ అధ్యక్షులు దిరిశాల జగన్మోహన్రావు, మధిర



బార్ అధ్యక్షులు చావలి రామరాజు అధ్యక్షోపాన్యాసాలు చేశారు. మధిర ప్రాంత చరిత్ర కోర్టు ప్రాముఖ్యత నూతన కోర్టుల ఆవశ్యకతను వివరించారు. చిరకాలంగా ఉన్న నూతన భవన నిర్మాణ పనులకు సంబంధించి నిధులను కేటాయించడం తోపాటు అదనపు కోర్టులు మంజూరుకు ప్రభుత్వం ద్వారా కృషిచేస్తున్నారన్నారు. మధిర కోర్టుతో పాటు జిల్లాలోని అన్ని కోర్టులలో మహిళలకు ప్రత్యేకమైన గదులను ఏర్పాటు చేయాలని చేపట్టాలని, జూనియర్ న్యాయవాదులకు ప్రత్యేక శిక్షణలతో పాటు ఆర్థిక తోడ్పాటు అందించాలని న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రముఖ సివిల్ న్యాయవాది కొలిపాక రమేష్ కుమార్ డ్రాఫ్టింగ్ అండ్ ప్లీడింగ్ సబ్జెక్ట్ బోధించారు. నూతన కమిటీ ఎన్నిక మహాసభల్లో భాగంగా ఐలు ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మీసాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా టింకటి వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. న్యాయవాదుల సమస్యలు, హక్కుల పరిరక్షణతో పాటు ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువ చేసేందుకు సంఘం కృషి చేయాలని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పొనుగోటి కిషన్ రావు ఖమ్మం బార్ అధ్యక్షులు యడ్లపల్లి రమేష్ మణుగూరు బార్ అధ్యక్షుడు గురు కృష్ణప్రసంగించారు.మహాసభలనుద్దేశించి ఐ ఏ యల్ కాంగ్రెస్ లీగల్ సెల్ ప్రతినిధులు సౌహార్ధ సందేశాలు ఇచ్చారు. సభకు ఐలు జిల్లా అధ్యక్షులు నల్లమల నవీన్ చైతన్య అధ్యక్షత వహించారు..

## విష జ్వరంతో౹౦ సంవత్సరాల చిన్నారి మృతి

ఇల్లందు, అక్టోబర్03, ప్రభాతవార్త:

ఇల్లందు పట్టణం 17వ వార్డు కు చెందిన సుజాత మనోహర్ తివారి దంపతుల కూతురు కోమలి(10) విష జ్వరంతో మృతి చెందింది. గత పది రోజులుగా చిన్నారి కోమలి జ్వరంతో బాధపడుతుంది. ఈ క్రమంలో ఆమ్ బజార్ లోని ఓ ప్రైవేట్ వైద్యశాల లో ట్రీట్మెంట్ చేయించారు. ఈ క్రమంలో ఒకటో తేదీన చిన్నారి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం కు రిఫర్ చేశారు. చిన్నారికి ప్లేట్లెట్లు తగ్గిపోవడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించినప్పటికీ పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు రిఫర్ చేశారు. హైదరాబాద్ కు తరలించే క్రమంలో చిన్నారి కోమలి మృతి చెందింది. ఇదిలా ఉంటే చిన్నారి కోమలి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఏఎన్ఎం తదితరులు పాప మృతికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. సోమవారం డి ఎం అండ్ హెచ్ ఓ ఇల్లందు రానున్నారని పాప మృతికి సంబంధించిన వివరాలను తెలుసుకొనున్నట్లు ఏఎన్ఎం తెలిపారు.

## పట్టభద్రుల ఓటర్లు నమోదుకు ప్రత్యేక కేంద్రం

మధిర అక్టోబర్ 3 ప్రభాతవా ర్త



పట్టభద్రుల ఓట్ల నమోదు కోసం మధిర తహసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ రాళ్ల బండి రాంబాబు తెలిపారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023 అక్టోబర్ 30 లోపు డిగ్రీ పాసైన వారందరూ పట్టభద్రుల ఓటు కోసం నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. గత నెల 28 నుండి ఓట్లు నమోదు ప్రక్రియ ప్రారంభమైంది అన్నారు నవంబరు6 వరకు ఓట్ల నమోదు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. మండలంలో గతంలో 3,388 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం మధిర మండలంలో ఆరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. సర్ కింద మండలంలో 9,394 ఓటర్లకు నోటీసులు జారీ చేయగా 8,261 మంది ఓటర్లు సరైన పత్రాలు సమర్పించడంతో వారందర్నీ మళ్లీ ఓటర్లుగా నమోదు చేయడం జరిగిందన్నారు. మిగతా 1,133 మంది ఓటర్లు ఎన్నికల కమిషన్ సూచించిన విధంగా సర్టిఫికెట్లు సమర్పిస్తే వారికి కూడా ఓటరుగా నమోదు చేస్తామన్నారు.

## విధుల్లో చేరిన ఎంఈఓ శ్రీహరి

## అభినందనలు తెలిపిన ఉపాధ్యాయ సంఘాలు

మధిర అక్టోబర్ 3 ప్రభాతవార

మధిర మండలం విద్యాశాఖ అధికారిగా మార్టూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం చెరుపల్లి శ్రీహరి శనివారం బాధ్యతలు చేపట్టారు. మధిర ఎం ఆర్ సి లో జరిగిన కార్యక్రమంలో ఆయనను పి ఆర్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్. బ్రహ్మారెడ్డి తో కూడిన సంఘం నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మధిర మండలం విద్యారంగంలో మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవికుమార్ డి.వెంకటేశ్వరరావు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలే సుధాకర్ కొలగాని ప్రసాదరావు, పిల్లి నరసింహారావు..నాగేశ్వరరావు, చేడే సతీష్ శ్యామలరావు, మల్లెల శ్రీనివాస్, వివిఎన్ రాజు తదితరులు ఉన్నారు

## చింతకాని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

. అధ్యక్ష కార్యదర్శులుగా రామారావు, నాగేశ్వరరావు ఏకగ్రీవం

చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 3



చింతకాని మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గంను శనివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. ఈ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా కాశి బోయినరామారావు( సాక్షి) పెరికనాగేశ్వరరావు ( మన తెలంగాణ)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ యూనియన్ బలోపేతానికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా టీయూడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు గార్లపాటి రమేష్ ( వార్త)లింగం రాంబాబు,( నవ భూమి ) ప్రెస్ క్లబ్ సభ్యులు మంద శివకృష్ణ( ఆంధ్రజ్యోతి) పోతగాని పుల్లారావు( నమస్తే తెలంగాణ), చిట్టూరి నరేష్ ( ప్రజా పక్షం )ఇంటి ప్రసాద్, ( నవతెలంగాణ )అలవాల వెంకట నరసయ్య సూర్య( సూర్య)తూము. నరసింహారావు, (విజన్ ఆంధ్ర ) వెన్న బోయిన సురేందర్,( దిశ) గడ్డం విజయ్ ( ప్రజా దర్బార్ )జొన్నలగడ్డ మల్లేశ్వరి ( మనం)దేవరకొండ ప్రవీణ్,( జనం సాక్షి)లను పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మినరసింహస్వామి దేవస్థానం

## పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ముదిగొండ ప్రభాతవార్త, అక్టోబర్ 3 :

ముదిగొండ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. దేవాదాయ శాఖ ఈవో సమత ఆధ్వర్యంలో దేవస్థానం చైర్మన్గా కొమ్ము నరసింహారావుతో పాటు నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సూడ చైర్మన్ పువ్వాల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, గుడిపూడి బుచ్చిరామయ్య పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. దేవస్థానం అభివృద్ధికి పాలకవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు.




## సిద్దినేనిగూడెం లో ప్రారంభమైన భూ భారతి సర్వే

## రికార్డుల ఆధారంగా సర్వే సిద్ధమైన అధికారులు



మధిర అక్టోబర్ 3 ప్రభాతవార్త

భూభారతి రికార్డుల నవీకరణ ప్రక్రియ లో భాగంగా శనివారం మధిర మండలం సిద్దినేని గూడెం గ్రామంలో సర్వే కార్యక్రమంను ప్రారంభించారు. తహసీల్దార్ రాంబాబుగ్రామ సర్పంచ్ వేల్పుల వెంకటరావమ్మ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది గ్రామంలోని భూములను సర్వే చేశారు. ఆధునిక పరికరాలతో భూముల కొలతలు చేపట్టి, రికార్డులను పరిశీలించారు.ఎంపిక చేసిన ఐదు గ్రామాలలో తొండలగోపవరం గ్రామం లో సర్వే పూర్తి చేయడం జరిగిందని తాసిల్దార్ తెలిపారు. రెండవ గ్రామంగా సిద్ధినేనిగూడెంలో సర్వే చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని, ప్రతి ఒక్క రైతు తమ భూ రికార్డులను సరిచూసుకోవాలని కోరారు. ఆరు నెలరోజుల పాటు కొనసాగనున్న ఈ సర్వేలో ప్రభుత్వ భూములు చెరువులు డొంకలు తొలుత దగ్గర జరుగుతుందని ఆ తర్వాత రికార్డుల ప్రకారం రైతుల భూములను సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. పారదర్శకమైన విధానంలో చేపడుతున్న ఈ ప్రక్రియలో రైతుల భూములకు సాటిలైట్ మ్యాపులతో హక్కుల నిర్దేశనం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు, గ్రామ పెద్దలు, నాయకులు, రెవెన్యూ సిబ్బంది, ( పాల్గొన్నారు

## ప్రజలకు ప్రభుత్వవైద్య సేవలు అందించాలి

ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ

మధిర అక్టోబర్ 3 ప్రభాతవా(

ప్రజలకు ప్రభుత్వ వైద్యం పూర్తి స్థాయిలో అందించేందుకు వైద్యులు



సిబ్బంది కృషి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీజ ఆదేశించారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం పట్టణంలోని ఏరియాహాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సూపర్డెంట్ డాక్టర్ రవికుమార్ ఆస్పత్రిలో ఉన్న వైద్యులు సిబ్బందితో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత కౌన్సిలర్లు రమణ అభివృద్ధి కమిటీ సభ్యులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మిర్యాల రమణ గుప్తా తన్నీరు రామకృష్ణ రంగా శ్రీను పట్టణ మండల అధ్యక్షులుతలుపుల వెంకటేశ్వర్లు విజయ్ కుమార్ తదితరులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ ఆస్పత్రిలో ఓపి వైద్యులు విధిగా సమయపాలన పాటించాలని ఉదయం 9 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు తప్పనిసరిగా ప్రతి ఒక్క వైద్యులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. లేని పక్షంలో ఆబ్సెంట్ వేసి తనకు తెలియ పరచాలని సూపరిండెంట్ ను ఆదేశించినారు,



# ఆధ్యాత్మిక వైభవానికి అల్లీపురం వేదికగా శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు..**

**20 ఎకరాల్లో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం**

**ఈ నెల 12న అంగరంగ వైభవంగా భూమి పూజ**

**అమరావతిలోని ఆలయ నమూనాలో ఆగమ శాస్త్రం ప్రకారం నిర్మాణం**

**ఖమ్మం ఆధ్యాత్మిక, పర్యాటక అభివృద్ధికి ఆలయ నిర్మాణాలు దోహదం**

**భూమిపూజ కార్యక్రమానికి భక్తులు, అన్ని సంఘాలు పెద్ద ఎత్తున తరలిరావాలి**



**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలో ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత పెంపొందించేలా అల్లీపురంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. భద్రాద్రి రాముడు కొలువైన ఖమ్మం జిల్లాలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నిర్మాణం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

ఖమ్మం నగరంలోని అల్లీపురం వద్ద టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ స్థలాన్ని శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి కేటాయించిన భూమి విలువ సుమారు రూ.100 కోట్ల వరకు ఉంటుందని అన్నారు. భూసేకరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ నిర్మాణానికి ఎంతో భక్తి భావంతో ఆమోదం తెలిపారని మంత్రి పేర్కొన్నారు. టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు సహకారంతో ఆలయ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేలా సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

**ఈ నెల 12న అంగరంగ వైభవంగా భూమి పూజ:**

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ఈ నెల 12న అల్లీపురం వద్ద ఆలయ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. అమరావతిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నమూనాలోనే అల్లీపురంలో ఆలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఆగమ శాస్త్ర నిబంధనలకు అనుగుణంగా ఆలయ నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. భూమిపూజ కార్యక్రమానికి ఖమ్మం నగరంలోని అన్ని సంఘాలు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు.

**ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు.**

ఖమ్మం నగరం నుంచే కాకుండా నల్గొండ, వరంగల్ తదితర జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా భూమి పూజ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని మంత్రి సూచించారు. మీడియా ప్రతినిధులు ప్రత్యేక కథనాలు ప్రచురిస్తూ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు.

**ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా ఖమ్మం:**

ఖమ్మం నగరంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ ఆలయం, స్వామి నారాయణ విద్యా సంస్థ, తదితర నిర్మాణాలు జరుగుతున్నా యని మంత్రి తెలిపారు. వీటితో ఖమ్మం నగరంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెంపొందడంతో పాటు పర్యాటక రంగానికి కూడా ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. పర్యాటక రంగానికి ఉపయోగపడే విధంగా విశాలమైన పార్కింగ్ సౌకర్యంతో హరిత హోటల్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు.

**భూ సేకరణ పూర్తి చేసిన అదనపు కలెక్టర్‌కు అభినందనలు :**

ధంసలాపురం ఎగ్జిట్, ఇంటిగ్రేటెడ్ స్కూల్, స్వామి నారాయణ విద్యా సంస్థలు ఇస్కాన్ ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, తదితర అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన భూసేకరణను రైతులను ఒప్పించి విజయవంతంగా పూర్తి చేసిన అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిని మంత్రి అభినందించారు. రైతులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు.

**ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి స్థలాన్ని గుర్తించాలి :**

ఖమ్మం నగరానికి సంబంధించి ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. కార్యాలయ నిర్మాణానికి అనువైన ప్రాంతాన్ని గుర్తించి, అవసరమైన స్థల సేకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**నగర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి :**

ఖమ్మం నగరంలో చేపడుతున్న రోప్‌వే, కేబుల్ బ్రిడ్జి, మెడికల్ కాలేజీ, మున్నేరు రిటైనింగ్ వాల్, తదితర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. భవిష్యత్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఆయా అభివృద్ధి పనులను ప్రారంభించేలా పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఖమ్మం నగర అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు సమన్వయంతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం ప్రాంతంలో గుర్తించిన అక్రమ మైనింగ్‌పై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

**భూమి పూజకు పటిష్ఠ ఏర్పాట్లు: మున్సిపల్ కమిషనర్**

ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి నిర్వహించనున్న భూమిపూజ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పటిష్ఠంగా చేపడతామని తెలిపారు. స్వామివారి దయతో ఆలయ నిర్మాణ పనులను రికార్డు సమయంలో పూర్తి చేసి ఖమ్మం నగరానికి తలమానికంగా నిలిచేలా కృషి చేస్తామని అన్నారు.

**ఆధ్యాత్మిక ప్రాంగణంగా అల్లీపురం: సుడా చైర్మన్..**

అల్లీపురం ప్రాంతం మొత్తం శ్రీ వెంకటేశ్వర స్వామి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకునేలా ఆలయ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 12న నిర్వహించనున్న భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఆలయ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభమయ్యేలా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు టీటీడీ చైర్మన్‌తో సమన్వయం చేస్తున్నారని తెలిపారు.

**తిరుమల ఆధ్యాత్మిక ప్రతిబింబంగా ఆలయం: రాయల నాగేశ్వరరావు..**

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్యాత్మిక ప్రతిబింబించేలా అల్లీపురంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణం జరుగుతుందని తెలిపారు. స్వామి నారాయణ ఆలయం, మెడికల్ కాలేజీ, ఇస్కాన్ ఆలయం, తదితర నిర్మాణాలతో ఖమ్మం జిల్లాను పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా, విద్యాపరంగా, వైద్యపరంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

---

# బిజెపి తీరుతో ప్రజాస్వామ్యానికి విఘాతం

**కాంగ్రెస్ తీరు మార్చుకోవాలి**

**ప్రజా ఉద్యమాలతోనే పార్టీ బలోపేతం**

**సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశంలో కూనంనేని**




**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,అక్టోబర్ 03:**

బిజెపి తీరుతో ప్రజాస్వామ్యానికి విఘాతం ఏర్పడిందని ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రాథమిక హక్కుగా ఉన్న ఓటు హక్కును తొలగించడం నేరమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. బిజెపి మొత్తం వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందని అందుకే దేశ వ్యాప్తంగా ఓటు పరిరక్షణ పేరుతో ప్రజా ఉద్యమాలు రూపుదిద్దుకుంటున్నాయని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం జిల్లా సమితి సమావేశం శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో ఏనుగు గాంధీ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ దేశంలో యువతలో ప్రశ్నించే తత్వం పెరుగుతుందని అందుకే ప్రజా ఉద్యమాలు రూపుదిద్దుకుంటున్నాయని జనీ కూడా ఇందులో భాగమేనని ఆయన తెలిపారు. బిజెపి నేరాన్ని సైతం చట్టబద్ధంగా మార్చిందని దీని వల్ల దేశంలో ఆర్థిక నేరాలు పెరుగుతున్నాయన్నారు. కేవలం అతి కొద్ది మంది చేతుల్లో 90 శాతం సంపద పోగుబడిందని ఆయన ఆరోపించారు. కొంత మంది మేధావులు పేదలకు సంక్షేమంపై వితండ వాదం చేస్తున్నారు కానీ లక్షల కోట్ల రూపాయలు సంపన్న వర్గాలకు రాయితీల పేరుతో రద్దు చేస్తే ఎందుకు ప్రశ్నించ లేదన్నారు. ఇప్పుడు చట్టాలు అవినీతి పరులకు చుట్టంగా మారాయని ఆయన తెలిపారు. వేతనాలు అతి తక్కువగా ఉండటం, ధరలు పెరుగుతుండటం ప్రజలను ఇబ్బందులు పెడుతుందని ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ తన తీరు మార్చుకోవాలన్నారు. ప్రజలకు జవాబుదారి తనం వహించడం లేదని కేవలం విపక్షాలపై దాడి మాత్రమే ప్రభుత్వ పని కాదన్నారు. ఆర్థికంగా లోటు ఉన్న ప్రజల సంక్షేమాన్ని విస్మరించరాదన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో ఈ ప్రభుత్వం విఫలమవుతుందన్న భావన ప్రజల్లో బలపడుతుందని ఆరు గ్యారెంటీల అమలుకు ఈ ప్రభుత్వం పూనుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 22ఎలో పేదలకు అన్యాయం జరిగితే సహించబోమన్నారు. ఈ నేపథ్యంలో దశాబ్దాలుగా పేదలు సాగు చేసుకుంటున్న భూములను స్వాధీనం చేసుకుంటే భూ పోరాటం తప్పదని కూనంనేని హెచ్చరించారు. పింఛన్ల పెంపు, ఫీజు రీయింబర్స్మెంట్ పాటు పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసి ఎన్నికల్లో ఎంప్లాయీస్ యూనియన్ దాని మిత్రపక్షాల విజయం కోసం సిపిఐ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాట మార్గాన్ని ఎంచుకోవాలని ఆయన సూచించారు. ప్రజా ఉద్యమ నిర్మాణంతోనే పార్టీ బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

---

# ప్రభుత్వ వైద్య సేవలపై డీఎంహెచ్ఓ డా. రామారావు సమీక్ష

**ఖమ్మం వైద్య విభాగం,అక్టోబర్ 3(ప్రభాత వార్త )**

హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పరిశీలనకు వచ్చిన సంయుక్త సంచాలకురాలిని కలిసి ఆసుపత్రిలోని వైద్య సేవలు, నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చించారు.అనంతరం ఖమ్మం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో పర్యవేక్షకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న కార్యక్రమాల పురోగతి, క్షేత్రస్థాయి పర్యవేక్షణ, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సమీక్షి ంచారు.అనంతరం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్య పరీక్షల నిర్వహణ, ప్రయోగశాల రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు..



# ఇది దొరల ప్రభుత్వం కాదు.. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం

**రాష్ట్రం లోని అన్ని గ్రామాలను ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది**

**ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ తాగు, సాగునీరు అందించాం**

**రూ.13 కోట్లతో కట్టు కాచారంలో అభివృద్ధి పనులు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:



ఇది దొరల ప్రభుత్వం కాదని, ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వమని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి సంక్షేమ పదకాన్న పేదవాళ్ల గుమ్మం చేరుస్తామని ఆయన చెప్పారు. శనివారం నేలకొండపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.తో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కట్టుకాచారం గ్రామంలో పాలేరు వాగుపై రూ.6.65 కోట్ల వ్యయంతో నిర్మించిన చెక్‌డ్యామ్‌ను మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం, కట్టుకాచారం పీపీవీ నుంచి బట్టుకుంటవాగు వరకు రూ.2.50 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు



ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రూ.6.65 కోట్లతో నిర్మించిన చెక్‌డ్యామ్‌ను ప్రారంభించడం ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల ఇంటికే సంక్షేమాన్ని చేరవేస్తోందని ఆయన చెప్పారు.ఈ చెక్‌డ్యామ్‌తో ఎల్‌నినో పరిస్థితుల్లో కట్టుకాచారం, కొత్తగూడెం, పరిసర గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. రాయగూడెం నుంచి తక్కెళ్లపాడు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు, కట్టుకాచారం గ్రామ అంతర్గత రోడ్లకు రూ.52 లక్షలు, విద్యుత్ లైన్ల మార్పిడికి రూ.7.50 లక్షలు, తాగునీటి వసతుల కోసం రూ.3.50 లక్షలు, అంగన్‌వాడీ భవనం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కట్టుకాచారం గ్రామంలో 35 నెలల్లో రూ.13.50 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి కులం, మతం, రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. తెలంగాణను ప్రపంచంలోని అభివృద్ధి చెందిన ప్రాంతాలతో పోటీ పడేలా ముందుకు తీసుకెళ్లేందుకు విద్యుత్ ఎంతో అవసరమని మంత్రి అన్నారు. సౌర, తదితర ప్రత్యామ్నాయ వనరుల నుంచి విద్యుత్‌ను సమకూర్చుకునేందుకు రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. మొదటి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటికే 2.25 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. రెండవ విడతలో సుమారు 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని, హైదరాబాద్‌లో మరో లక్ష ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నామని ఆయన వివరించారు.ఈ సందర్భంగా మంత్రి నేలకొండపల్లి మండలానికి చెందిన 31 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ వాసంతి, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నేలకొండపల్లి



ఎంపీడీవో యం.యర్రయ్య, మండల తహశీల్దార్ పి. రాంప్రసాద్, ఎంఈఓ బి. చలపతిరావు, రాజారాంపేట, రాయగూడెం, కోరట్లగూడెం, బోదులబండ, అజయ్ తండా, మంగాపురం తండా గ్రామాల సర్పంచ్ లు రాయపూడి రామారావు, బోయిన వేణు, కొత్తపల్లి త్రివేణి, కట్టెకోల నాగార్జున, తేజావత్ శివాజీ, ధీరావత్ అశోకరాణి, కట్టుకాచారం గ్రామ సర్పంచ్ సైదులు, కొత్త కొత్తూరు గ్రామ ఉపసర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, జిల్లా,మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, మామిడి వెంకన్న, జెర్రిపోతుల సత్యనారాయణ, జర్రిపోతుల అంజనీ, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, కొలికపొంగు సీతారాములు, ధీరావత్ రాధాకృష్ణ, మారగాని అంజయ్య, కడియాల నరేష్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడి శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనంనేని జిల్లా ఎస్పీని కలిసిన ఆలయ అధికారులు

పాల్వంచ, అక్టోబర్ 3, ప్రభాత వార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో నిర్వహించనున్న శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల పోస్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చకులు ఎమ్మెల్యేకు వేదాశీర్వచనం అందించగా, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎ.విజయ్ కుమార్ అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాన్ని అందజేశారు.అనంతరం దేవస్థాన అధికారులు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ రాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అక్టోబర్ 11 నుంచి 20 వరకు పది రోజులపాటు జరగనున్న శరన్నవరాత్రి (దసరా) మహోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీకి అర్చకులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాన్ని అందించి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఫోటోలో ఎస్పీని సన్మానిస్తున్న దృశ్యం.ఈ కార్యక్రమంలో దేవస్థాన వేదపండితులు ఆర్.పద్మనాభశర్మ, అర్చకులు పి.దుర్గాప్రసాద్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ ఎం.నరసింహరావు, జూనియర్ అసిస్టెంట్ కె.సాయిరాం, హుండీ కీపర్ బి.శ్రీనివాసరావుతో పాటు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



# కలెక్టర్ ఆదేశాలతో పెనుబల్లి ఐకేపీ లో విచారణ

**వీఓఏ లతో ఏపీఎం ప్రవర్తన మీద పలు ఆరోపణలు**

**వీఓఏ లకు తెలియకుండానే లబ్దిదారుల ఎంపిక జరగకుండానే మండల సమాఖ్య నుండి వీవో లకు నిధుల మళ్ళింపు**

**ధాన్యం కొనుగోళ్ళు కమిషన్ లలో లక్షలాది రూపాయలు మాయం**

**తిలా పాపం తలా పిడికడు అన్నట్లు ఆడిట్ అధికారులకు వారికి ఇచ్చేది వారికి ఇస్తే వీఓ నుండి ఎంత అయినా డ్రా చెయ్యవచ్చు**

**వీఓ లోకి ధాన్యం కొనుగోలు కమిషన్లు ఎంత జమ అయ్యాయి,ఎంత ఖర్చు చేసాం అనేది స్వయం సహాయక సంఘాల సభ్యులకు తెలపాల్సిన అవసరం లేదా?**

**ప్రజాప్రతినిధులకు(సర్పంచ్ )లకు తెలపాల్సిన అవసరం లేదా**

పెనుబల్లి,అక్టోబర్3,ప్రభాతవార్త:

పెనుబల్లి ఐకేపీ లో అసలు ఏమి జరుగుతుంది. ఎవరు ఎవరు మీద ఫిర్యాదు చేశారో ఏమో తెలియదు కానీ కలెక్టర్ ఆదేశాలతో డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీరామ్ శనివారం పెనుబల్లి ఐకెపి కార్యాలయం నందు విచారణ చేపట్టారు. శ్రీరామ్ పెనుబల్లి ఐకెపి సీసీలతో సమావేశమై విచారణ చేపట్టినట్లు తెలిసింది. ఎవరు ఎవరు మీద ఏమి ఫిర్యాదు చేశారో తెలియదు కానీ విచారణ వివరాలు మాత్రం విలేకరులకు తెలపలేదు. విచారణ అంతా గోప్యంగానే జరిగింది. ఇదిలా ఉండగా కొద్ది నెలల క్రితం విధుల్లో చేరిన ఏ పీ ఎం వివోఏ ల పట్ల ప్రవర్తించే తీరుపై అనేకమంది వివోఏలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లలేక,విధులు నిర్వహించలేక అనేక అవస్థలకు గురవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. స్కూల్ విద్యార్థుల కంటే హీనంగా చూస్తూ ప్రతి చిన్న విషయానికి మీటింగ్లో గంటల గంటలు నిలబెడుతూ ఇబ్బందులు గురిచేస్తున్నట్లు వారు వాపోతున్నారు. సమావేశానికి 10 నిమిషాలు ఆలస్యమైన ఆఫీస్ ముందట నిలబెట్టడం



శిక్షించడం జగమెరిగిన సత్యం. ఆలస్యమైనందుకు బయట నిలబడతారా 500 రూపాయలు ఫైన్ కడతారా ఆదేశాలు ఇవ్వడం ఏపీ ఎం వంతు. ఆఫీస్ సమయం పూర్తయ్యాక కూడా రాత్రి 6:30 వరకు సమావేశాన్ని నిర్వహించుచుండటంతో ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా వివో ఏలకు తెలియకుండానే లబ్ధిదారుల ఎంపిక జరగకుండానే అనేక రకాల స్వయం ఉపాధి యూనిట్లకు గాను మండల సమాఖ్య నుండి గ్రామసమాఖ్య లకు నిధులు మళ్లించడం జరగడం నిధులు ఎందుకు వచ్చాయని ఆశ్చర్య పోవడం వివోఏలు వంతు అయింది. మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో దాన్యం కొనుగోళ్లు జరిపే వివో ఏ లకు దాన్యం కమిషన్ల రూపంలో లక్షలాది రూపాయలు జమయ్యాయి. జమైన నిధులు తిలాపాపం తలా పిడికెడు అనే రూపంలో గ్రామ సమాఖ్య నుండి డ్రా చేసి పంచుకుంటున్నట్లు అనేక ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఈ నిధుల ఆడిట్ చేసేవారు అభ్యంతరం పెట్టకుండా ఉండేందుకు వారికి ముట్ట చెప్పేది వారికి ముట్ట చెబుతున్నట్లు సమాచారం. ఈ కమిషన్ల గ్రామసమాయకులకు ఎంత వచ్చాయి వాటిలో ఎన్ని ఖర్చులు అయ్యాయి ఎంత గ్రామ సమైక్యలో ఉన్నాయనేది మండల పరిధిలోని కనీసం ఒక గ్రామ సమాఖ్యలోని సభ్యులు కైనా తెలుసు అనేది ప్రశ్నార్ధకమే. ఇదిలా ఉండగా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణకు వచ్చి విచారణ పూర్తి చేసుకొని ఉన్నతాధికారి వెళ్ళిన కొద్దిసేపటికి వివో ఏలు అందర్నీ సమావేశపరిచి ఏపీఎం మీద సిసి ల మీద ఫిర్యాదు చేసింది ఎవరు,ఎందుకు చేశారని ఏపిఎం, డిపిఎం లు గంటలకు కొద్ది ప్రశ్నించి, మీరు గ్రామాల్లో ఏమేం చేస్తున్నారో మేము కూడా గ్రామాల్లోకి వస్తాం మీరు ఎలా పని చేస్తారో చూస్తామని బెదిరింపులకు పాల్పడినట్లు సమాచారం. అంతేకాక ఏపీఎం సీసీల వలన మాకు ఎటువంటి ఇబ్బంది లేదు మేము ఫిర్యాదులు ఏమీ చేయలేదని తెల్ల కాగితాల మీద సంతకాలు పెట్టి ఇవ్వాలని వివో ఏ లకు హుకుం జారీ చేశారు. దీంతో అయోమయానికి గురైన వివో ఏలు మాకు కొంచెం సమయం కావాలి మేము సోమవారం ఏ విషయం చెప్తామని బయటకు వచ్చి సమావేశ ముగించుకొని వెళ్లినట్లు పలువురు వివోఏలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు.

## గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం





**అశ్వాపురం,ప్రభాతవార్త అక్టోబర్ 03:**

అశ్వాపురం మండలం తుర్రంవారిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నూతనంగా నిర్మించుకున్న ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో పినపాక ఎమ్మెల్యే,ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.గ్రామానికి చెందిన లబ్ధిదారులు బానోతు అచ్చమ్మ,బానోతు శైలజ కుటుంబాల నూతన గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహాల్లోకి అడుగుపెట్టిన లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ఆత్మీయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సొంతింటి కల నెరవేరిన కుటుంబాలతో ఆనందాన్ని పంచుకుంటూ, వారు నూతన గృహాల్లో సుఖసంతోషాలతో, జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద కుటుంబాలకు సొంతింటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు.ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఈ పథకం ద్వారా తమ కలను సాకారం చేసుకునే అవకాశం లభిస్తోందని తెలిపారు. సొంతిల్లు కేవలం నివాసానికి మాత్రమే కాకుండా కుటుంబ భద్రత, ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పినపాక నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ప్రజల సమస్యలను తెలుసుకుంటూ అర్హులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా పనిచేయడం తమ బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు,స్థానిక సర్పంచ్ కుంజా జాన్,ఉపసర్పంచ్ హర్షా నాయక్,గాదె కేశవరెడ్డి, వేములపల్లి రమేష్, ఊసా అనిల్ కుమార్,ఆవుల రవి,తూము వీర రాఘవులు,గొల్లపల్లి నరేష్, సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డు సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అనాథ వృద్ధులకు అండగా నిలిచిన సేవలకు గుర్తింపు

## షహనాజ్ బేగంకు అంతర్జాతీయ శాంతి, ప్రతిభ పురస్కారం



**అశ్వాపురం,ప్రభాతవార్త అక్టోబర్ 03:**

అనాథలు,ఆదరణకు నోచుకోని వృద్ధులకు గత 15 ఏళ్లుగా సేవలందిస్తున్న ఆరిఫా అండ్ రోష్ని రీమా వృద్ధాశ్రమం నిర్వాహకురాలు షహనాజ్ బేగంకు అంతర్జాతీయ శాంతి మరియు ప్రతిభ పురస్కారం-2026 లభించింది.వంశీ ఈవెంట్స్ అండ్ మోర్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి హైదరాబాద్ కింగ్‌కోటి తిలక్ రోడ్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ జాటో రామచంద్రం నాయక్ చేతుల మీదుగా షహనాజ్ బేగం పురస్కారాన్ని అందుకున్నారు.గత 15 సంవత్సరాలుగా వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్న షహనాజ్ బేగం,ఆదరణకు దూరమైన పలువురు వృద్ధులను చేరదీసి మానవతా దృక్పథంతో సేవలందిస్తున్నారు. కులమతాలకు అతీతంగా వారికి ప్రేమ,ఆప్యాయతలు పంచుతూ ఆహారం,వసతి, వైద్య సహాయం తదితర సౌకర్యాలను కల్పిస్తున్నారు. కన్నబిడ్డల ఆదరణకు దూరమై,జీవితంపై నమ్మకం కోల్పోయిన వృద్ధులకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న షహనాజ్ బేగం సేవలను నిర్వాహకులు కొనియాడారు. వృద్ధుల పట్ల ఆమె చూపుతున్న ఓర్పు, ప్రేమ,మానవతా సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ వంశీ, డాక్టర్ శ్రీనివాస్,జర్మన్‌టన్ హాస్పిటల్,అత్తాపూర్ నిర్వాహకులు డాక్టర్ ఇఫ్తికార్,నగర ప్రముఖులు, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య బృందాలకు ఎమ్మెల్యే పాయం అభినందనలు

**మణుగూరు, ప్రభాతవార్త అక్టోబర్ 03:**

అర్ధరాత్రి అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో సమన్వయంతో పనిచేసి తల్లి, కవల శిశువుల ప్రాణాలను కాపాడిన మణుగూరు, భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య బృందాలను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభినందించారు. తీవ్రమైన రక్తహీనత, అధిక రక్తపోటుతో ఉన్న గర్భిణికి మణుగూరు ఆసుపత్రిలో తొలి శిశువు సాధారణ ప్రసవమవ్వగా, రెండో శిశువుకు కాన్పు కష్టమవడంతో వెంటనే భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అత్యవసర సిజేరియన్ చేసి తల్లి, ఇద్దరు బిడ్డలను సురక్షితంగా కాపాడారు. దీంతో సకాలంలో స్పందించి మెరుగైన వైద్యసేవలందించిన మణుగూరు, భద్రాచలం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, నర్సింగ్, ఓటీ సిబ్బందికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రామ్ రెడ్డి

**కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :**

గోవింద్రాల లో మృతిచెందిన లావుడియా అస్లీ చిత్రపటా నికి తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి కృష్ణారెడ్డి నివాళులర్పించారు. శనివారం నిర్వహించిన అస్లీ దశదిన కార్యక్రమం లో పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించారు.ఆమె మృతి పట్ల సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ గింజల నరసింహారెడ్డి,జిల్లా నాయకులు మద్దినేని రమేష్ బాబు,మాజీ ఎంపీటీసీ లు ర్నారెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మార్కెట్ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, కొత్త లింగాల సర్పంచ్ ఇట్టా శ్రీను,కామేపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు భూక్య సీతారాములు,గోవింద్రాల, కొత్త లింగాల గ్రామ కాంగ్రెస్ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

## మణుగూరు లో అవగాహన సదస్సు



**మణుగూరు, ప్రభాత వార్త, అక్టోబర్ 03:**

ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన సేవా సేతు అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక మణుగూరు సబ్ స్టేషన్ ప్రాంగణంలో విద్యుత్ వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఏడీఈ ఉమామహేశ్వరరావు మాట్లాడారు. పీఎం సూర్య ఘర్ పథకం ప్రాముఖ్యత, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ, బ్యాంక్ రుణాలు మరియు ప్రభుత్వ సబ్సిడీ పొందే విధానంపై వినియోగదారులకు సమగ్రంగా వివరించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ జ్యోతి, ఏఏఓ జ్యోతి, నాలుగు మండలాల ఏఈలు, సబ్ ఇంజనీర్లు, బ్యాంక్ అధికారులు, సోలార్ కంపెనీల ప్రతినిధులు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దొబ్బల వెంకటప్పయ్య, విద్యుత్ శాఖ సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.






## స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడును సత్కరించిన సర్పంచ్.

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 03:**



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శనార్థం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడును నెల్లిపాక బంజర గ్రామపంచాయతీ సర్పంచ్ ముంద్రు రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇరువురు తమ మధ్య ఉన్న బంధుత్వం, ఆత్మీయతను గుర్తుచేసుకుంటూ పరస్పరం చర్చించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా రవి నాయుడు బాధ్యతలు చేపట్టడంపై సర్పంచ్ రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ నెల్లిపాక బంజర గ్రామపంచాయతీని అభివృద్ధి కార్యక్రమాలతో జిల్లాలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సర్పంచ్ రామకృష్ణకు సూచించారు. గ్రామంలో మౌలిక వసతులు,పారిశుధ్యం, క్రీడా సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, యువత క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని రవి నాయుడు హామీ ఇచ్చినట్లు సర్పంచ్ రామకృష్ణ పేర్కొన్నారు.

## ఈ నెల 8న జిల్లా కేంద్రంలో మార్చ్ ఫస్ట్ మణుగూరు అఖిలపక్ష నాయకులు



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 03:**

ఓటర్ల సర్వే ప్రక్రియలో చోటుచేసుకుంటున్న అవకతవకలను అరికట్టాలని, కోట్లాది మంది అర్హులైన ఓటర్ల ఓట్లను చిన్నచిన్న కారణాలతో తొలగించడాన్ని నిరసిస్తూ ఈ నెల 8న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించే మార్చ్ ఫస్ట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మణుగూరు అఖిలపక్ష నాయకులు కోరారు. శనివారం మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అఖిలపక్ష నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో విఫలమైన కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను పదవి నుండి డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. 8వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలో జరిగే ఈ మార్చ్ ఫస్ట్ కార్యక్రమానికి మణుగూరు మండలం నుండి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పీరినాకి నవీన్, జిల్లా కార్యదర్శి దుబ్బల వెంకటప్పయ్య, సీపీఐ మండల కార్యదర్శి రాజబాబు, టౌన్ కార్యదర్శి సుధాకర్, సీపీఎం మండల కార్యదర్శి సాంబశివరావు, న్యూడెమోక్రసీ మాస్ లైన్ నాయకుడు మధుసూదన్ రెడ్డి, సమసింగారం సర్పంచ్ మాధవరావు, ఉపసర్పంచ్ సురేష్, సాంబాయిగూడెం ఉపసర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో విజృంభిస్తున్న విష జ్వరాలు

**ఖమ్మం ప్రభాతవార్త,**

జిల్లాలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. ప్రజలకు జ్వరంతో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. జ్వరం, జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులు, తలనొప్పితో అవస్థలు పడుతున్నారు. ఒకరికి జవరం వస్తే ఇంట్లో అందరికీ వైరల్ ఫీవర్స్ వ్యాపిస్తున్నాయి. వైరల్ ఫీవర్స్ పై వైద్యారోగ్య సిబ్బంది ప్రత్యేక సర్వే జరుగుతోంది. గత నెలలో చాలామంది జ్వరాల బారిన పడినట్లు సర్వేలో వెల్లడైంది.

# స్వచ్ఛతతోనే సమర్ధవంతమైన సేవలు

### ఇల్లందు ఏరియాలో స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్-6 ప్రారంభం

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వం, కోల్ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా అక్టోబర్ 2 నుంచి 31 వరకు నిర్వహించనున్న స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్-6ను ఇల్లందు ఏరియాలో శనివారం ప్రారంభించారు. ఎన్విరాన్‌మెంట్ అధికారి నరసింహారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎం వి.కృష్ణయ్య మాట్లాడుతూ స్వచ్ఛత అంటే కేవలం కార్యాలయాలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మాత్రమే కాదని, కార్యాలయాల్లో పారదర్శకత, సమయపాలన, క్రమశిక్షణ, సమర్ధవంతమైన పని విధానం కూడా స్వచ్ఛతలో భాగమేనని తెలిపారు. ప్రతి ఉద్యోగి తన పని ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పెండింగ్ ఫైళ్లను, ఉద్యోగుల సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అనవసర రికార్డులు, వ్యర్థ పదార్థాలను తొలగించి కార్యాలయాలను క్రమబద్ధీకరించాలని, ఉద్యోగులు, ప్రజలకు పారదర్శకంగా, సౌకర్యవంతమైన సేవలు అందించాలని కోరారు. స్వచ్ఛతను ఒక కార్యక్రమంగా కాకుండా రోజువారీ పని విధానంలో భాగంగా కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం అధికారులు, ఉద్యోగులతో స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్-6 ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామదాసు, డీజీఎం (పర్సనల్) అజ్మీర్ తుకారాం, డీజీఎం (ఫైనాన్స్) నాగలక్ష్మి, డీవైఎస్‌సీ (సివిల్) వినయ్ సాగర్, ఏరియా సర్వే అధికారి రామమూర్తి, ఎస్టేట్ అధికారి శివవీర కుమార్, ఐటీ అధికారి చైతన్య, సీనియర్ పర్సనల్ అండ్ కమ్యూనికేషన్ సెల్ అధికారి జి.సుధాకర్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి టీపీటీఎఫ్ సభ్యత్వ క్యాంపెయిన్

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**



ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంలో భాగంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ఆధ్వర్యంలో శనివారం సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశమై 317, 190 జీవోల అమలుకు సంబంధించి ఎదురవుతున్న సమస్యలు, సందేహాలను సేకరించి వాటిపై అవగాహన కల్పించారు. ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు టైం స్కేల్ వర్తింపజేయాలని, టర్మ్ డ్యూటీల నుంచి మినహాయింపు కల్పించాలని ఉపాధ్యాయులు కోరారు. ఆశ్రమ పాఠశాలల్లో ఎదురవుతున్న ఇతర సమస్యలను కూడా టీపీటీఎఫ్ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. పీఆర్సీ, డీఏలపై ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని, పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు, జిల్లా కార్యదర్శి జి.భాగ్యరావు, ఇల్లందు మండల అధ్యక్షుడు భూక్య వెంకట్‌రామ్, ప్రధాన కార్యదర్శి పి.సర్వేశ్వరరావు, ఉపాధ్యక్షులు బి.రాజారత్నం, బానోతు భవుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వేతన బకాయిలు చెల్లింపులో జాప్యం

### కార్మికుల ఆందోళన..

**.టేకులపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**



కోయగూడెం ఒబి పనులను నిర్వహించిన ఎల్ ఎస్ ఎన్ కంపనీ యాజమాన్యం కార్మికులకు రావాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని కార్మికులు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎల్ఎస్ఎన్ క్యాంపు లో ఆందోళన నిర్వహించారు ఈ సందర్భంగా కార్మికులు ఎల్ ఎస్ ఎన్ యాజమాన్యులను తమ హక్కులు వేతనాలు బోనస్ ఈపీఎఫ్ లపై నిలదీశారు మాకు చెల్లిస్తామన్న వేతనాల బకాయిలు వాయిదాల మీద వాయిదాలు పెట్టి వాయిదా లు గడిచిపోతున్నప్పటికిని మాకు ఇవ్వకపోవడం ఏమిటని మండిపడ్డారు. ఇట్టి విషయంలో తక్షణమే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు తెలంగాణలో అతిపెద్ద పండుగ దసరా సమీపిస్తున్న మాకు రావాల్సిన బకాయిలను చెల్లించకపోవడం ఏమిటని ప్రశ్నించారు.. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు చెల్లించేంతవరకు ఇక్కడ నుండి కదిలేది లేదని అన్నారు విషయము తెలుసుకున్న బోడు ఎస్ఐ రాజమోళి ఎల్ ఎస్ ఎన్ క్యాంపుకు చేరుకొని కార్మికులతో కార్మిక సంఘాల నాయకులు ఎల్ఎస్ఎన్ యాజమాన్యంతో చర్చించారు సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఎస్సై ఎల్ఎస్ఎన్ ప్రతినిధులు వివరించారు. మా సమస్య పరిష్కారం కానంత వరకు ఇక్కడ నుండి కదిలేది లేదని కార్మికులు అక్కడే మకాం వేసి కూర్చున్నారు. కార్మికులకు రావాల్సిన బకాయిలను ఇప్పించే విధంగా సింగరేణి యాజమాన్యం పోలీస్ అధికారులు చొరవ చూపాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ ఐ ఎన్ టి యు సి నాయకులు బానోతు నరేష్ అన్నారు ఈ కార్యక్రమంలో కార్మికులు బానోతు శంకర్ రఘురాం శ్రీను గోపాల్ గన్నా వీరన్న గోపి ప్రసాద్ మోహన్ కటారి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియాలో లాన్ టెన్నిస్, బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభం



**ఇల్లందు అర్బన్ అక్టోబర్ 03, ప్రభాతవార్త:**

ఇల్లందు ఏరియాలో డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ క్రీడా పోటీల్లో భాగంగా ప్రాంతీయ స్థాయి లాన్ టెన్నిస్, బాస్కెట్‌బాల్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ ఉద్యోగులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనడంతో పాటు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఉద్యోగులు మిత్రులతో కలిసి క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించవచ్చని పేర్కొన్నారు. అనంతరం క్రీడా పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. విజేతలను అభినందించిన జనరల్ మేనేజర్.. పోటీల్లో ఓడిన క్రీడాకారులు నిరుత్సాహపడకుండా మరింత పట్టుదలతో సాధన చేసి భవిష్యత్ పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి. సుధాకర్, డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ సమన్వయకర్త కిషోర్, జనరల్ కెప్టెన్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గుర్రం నా సోదరుడితో సమానం

### గ్రామ అభివృద్ధికి ఏం అడిగినా ఇచ్చేందుకు సిద్ధం మంత్రి పొంగులేటి హామీ

**తల్లాడ అక్టోబర్ 3 :ప్రభాతవార్త**







పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు నా సోదరుడితో సమానం గ్రామ అభివృద్ధికి ఏం కావాలన్నా నా సంపూర్ణ సహకారం ఎప్పుడూ ఉంటుందని రాష్ట్ర రెవిన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు శనివారం మండల పరిధిలోని పినపాక గ్రామంలో 79 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన అనంతరం సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 33 నెలలు కావస్తుండగా మొదటి దశ నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా మొదటి దశలో రెండున్నర లక్షల ఇండ్లు పూర్తవగా మరో రెండు లక్షలు వివిధ దశలో ఉన్నాయని రెండో దశ కూడా రెండున్నర లక్షల గృహాలు మంజూరు చేశామని గుర్తు చేశారు సర్పంచ్ గుర్రం శ్రీను గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సోదరి డాక్టర్ మట్ట రాగమై దయ నందు కూడా పంచాయతీ అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు సిద్ధమేనని సభ ముఖంగా హామీ ఇచ్చారు ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను తొమ్మిదిన్నర సంవత్సరాలలో 8 లక్షల కోట్లు అప్పులు చేసి వేయి కోట్లు దోచుకున్నారని భవిష్యత్తులో టిఆర్ఎస్ కాళ్ల కింద పెట్టి తపస్సు చేసిన ప్రయోజనం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ముప్పై మూడు నెలల్లో చేసిన అభివృద్ధిపై టిఆర్ఎస్ తొమ్మిది సంవత్సరాల పాలనపై చర్చకు సిద్ధమని ప్రశ్నించారు ఎమ్మెల్యే డాక్టర్ రాగమై దయానంద్ మాట్లాడుతూ పినపాక గ్రామానికి సిసి రోడ్లకు కోటి 10 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అంబేద్కర్ నగర్ నుండి పినపాక గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని రానున్న కాలంలో కూడా పినపాక అభివృద్ధికి కట్టుబడి ఉంటానని సభలో హామీ ఇచ్చారు

# సీనియర్ సిటిజన్ల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

### మధిర కోర్టు జడ్జి దీప్తి వేముల..

**మధిర, అక్టోబర్ 3ప్రభాతవార్త**



సీనియర్ సిటిజన్ల హక్కులు, సంక్షేమం వారికి చట్టపరంగా అందుబాటులో ఉన్న రక్షణలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మధిర కోర్టు న్యాయమూర్తి దీప్తి వేముల అన్నారు. శనివారం మధిర పీఆర్టీయూ కార్యాలయంలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.సీనియర్ సిటిజన్లను గౌరవించడం మన సామాజిక బాధ్యత మాత్రమే కాకుండా, వారికి చట్టం కల్పించిన హక్కులను పరిరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని న్యాయమూర్తి పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్ ఆక్ట్ 2007 తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లకు కల్పించిన హక్కులనువివరించారు. తమను తాము పోషించుకోలేని తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు చటపరమైన నిబంధనల ప్రకారం మనోవర్తి కోరవచ్చని తెలిపారు. సీనియర్ సిటిజన్ల ఆస్తి హక్కులు, ఆస్తిబదిలీ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిల్లలు లేదా బంధువుల ద్వారా నిర్లక్ష్యం లేదా వేధింపులు ఎదురైతే అందుబాటులో ఉన్న చట్టపరమైన పరిష్కార మార్గాలపై అవగాహన కల్పించారు.సీనియర్ సిటిజన్లు తమ హక్కుల విషయంలో మౌనంగా ఉండకుండా, అవసరమైనప్పుడు పోలీసులు, సంబంధిత అధికార యంత్రాంగం, న్యాయస్థానాలు న్యాయ సేవా సంస్థలను ఆశ్రయించాలని సూచించారు .వృద్ధులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని, వారు కుటుంబానికి సమాజానికి అందించిన సేవలను గుర్తించి, వారి వృద్ధాప్యాన్ని గౌరవప్రదంగా, భద్రంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.ఈకార్యక్రమం లో సీనియర్ న్యాయవాది వాసంశెట్టి కోటేశ్వరరావు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్రహాం, కార్యదర్శి రామబ్రహ్మాచారి, మాదవరపు నాగేశ్వరరావు, పారుపల్లి వెంకటేశ్వరరావు, చెన్నంశెట్టి మందయ్య తదితరులు సిటిజన్ల హక్కులపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు.

# బార్ కౌన్సిల్ చైర్మన్‌ను కలిసిన దమ్మపేట న్యాయవాదులు

దమ్మపేట, రూరల్ అక్టోబర్ 03 ప్రభాత వార్త :

దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళి మోహన్ ఆధ్వర్యంలో దమ్మపేట న్యాయవాదులు శనివారం గౌరవ బార్ కౌన్సిల్ చైర్మన్ సామల రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై



చర్చించారు. న్యాయవాదులకు హెల్త్ కార్డుల మంజూరు, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్, న్యాయవాదులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, దమ్మపేటలో భవిష్యత్తులో సబ్ కోర్టు ఏర్పాటు తదితర అంశాలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. న్యాయవాదులు ప్రస్తావించిన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని బార్ కౌన్సిల్ చైర్మన్ సామల రామిరెడ్డి హామీ ఇచ్చినట్లు న్యాయవాదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నరేంద్రబాబు, లక్కినేని కాలం, సంధ్యారాణి, తిరుణాతి సంజయ్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.




## ఆపద సమయంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే జారె

### ప్రమాదంలో గాయపడిన కానిస్టేబుల్‌ను ఆసుపత్రికి తరలింపు

దమ్మపేట రూరల్ అక్టోబర్ 03 ప్రభాతవార్త :



ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ. ప్రమాదంలో గాయపడిన పోలీస్ కానిస్టేబుల్‌ను స్వయంగా తన వాహనంలో ఆసుపత్రికి తరలించి, సకాలంలో వైద్యం అందేలా చొరవ చూపారు. సత్తుపల్లి నుంచి గండుగులపల్లికి వెళ్తున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు సరోజినాపురం వద్ద గండుగులపల్లి గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ పిట్టల రాజు ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడినట్లు గుర్తించారు. వెంటనే స్పందించిన ఆయన క్షతగాత్రుడిని తన వాహనంలో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించే వరకు ఆసుపత్రిలోనే ఉండి బాధితుడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద సమయంలో బాధితుడికి సకాలంలో వైద్యం అందించడం అత్యంత ముఖ్యమని భావించి, ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి తరలించడం ఎమ్మెల్యే సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచింది. ఆపదలో ఉన్న వారికి తక్షణమే స్పందించి అండగా నిలవడమే ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అన్నట్లుగా ఆయన వ్యవహరించారు. అనంతరం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బొగ్గం రాజులగుంపు గ్రామానికి చెందిన జారె బాబురావును ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ఆపదలో ఉన్నవారికి భరోసా కల్పిస్తూ ఎమ్మెల్యే చూపిన చొరవ స్థానికంగా చర్చనీయాంశమైంది.

## గండుగులపల్లిలో గ్రామసభ, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

దమ్మపేట అక్టోబర్ 3, ప్రభాతవార్త



గండుగులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో వి.బి.జి. రామ్‌జీ ప్రత్యేక గ్రామసభతో పాటు ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పంపిణీ చేశారు. గ్రామసభలో పలు అంశాలపై అధికారులు ప్రజలతో చర్చించారు. అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన వంటశాల డైనింగ్ హాల్‌ను ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంతో పాటు పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, , పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలను అరికట్టాలి

దమ్మపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండలంలో వివిధ గ్రామాల్లో జరుగుతున్న వరుస దొంగతనాలు ప్రజల్లో తీవ్ర ఆందోళనలకు గురి చేస్తున్నాయని తక్షణమే ఈ దొంగతనాలను అరికట్టాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ కోరారు. శనివారం సిఐటియు మండల కమిటీ సమావేశం సత్యవతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ రైతుల పంట పొలాల్లో ఉన్న



వ్యవసాయ మోటర్ల కేబుల్ వైర్లను రాత్రికి రాత్రే మాయం చేస్తున్నారని అన్నారు. రైతుల పరిస్థితి అంతంతమాత్రంగానే ఉన్నప్పటికీ దొంగిలించబడిన కేబుల్ స్థానంలో మరో కొత్త కేబులు పెరిగిన ధరలతో కొనుగోలు చేయాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అర్ధరాత్రి దాటిన సమయంలో గ్రామాల మీద పడి దొరికినటువంటి కోడిపుంజులు ద్విచక్ర వాహనాలు అందిన కాడికి యదేచ్ఛగా దోసుకుంటున్నారని అన్నారు. దొంగలు గ్రామాలపై చెలరేగి వరుస దొంగతనాలు నిర్వహిస్తుంటే రక్షణ శాఖ సరైన విధంగా స్పందించాల్సిన అవసరం ఉందని, దొంగలను పట్టుకొని ప్రజలకు ఉపశమనం కలిగించాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, రామకృష్ణ, యశోద, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో హరితహారం

తల్లాడ అక్టోబర్ 3 ప్రభాతవార్త



అన్నారుగూడెం గ్రామంలో శనివారం రోడ్డుకి రెండు వైపులా మొక్కలు నాటే కార్యక్రమానికి సర్పంచ్ ఉప సర్పంచ్ శ్రీకారం చుట్టారు అన్నారుగూడెం నుండి వెళ్లే ప్రధాన రహదారులకు రెండువైపులా మొక్కలు నాటి కార్యక్రమానికి సర్పంచ్ జీ ప్రభాకర్ ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు శ్రీకారం చుట్టారు మొక్కలు నాటడం ద్వారా పర్యావరణం పరిరక్షణ పెంపుకు దోహదపడుతుందని మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాస్ రావు అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సిపిఎంఎల్‌డర్ నాయకుడు పులి వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పకడ్బందీ ఏర్పాట్లు



అశ్వారావుపేట రూరల్ , అక్టోబర్ 3 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 10, 11, 12 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సూచించారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల ఏర్పాట్లపై శనివారం అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో మండల అధికారులు, క్రీడా కమిటీ ప్రతినిధులు, నిర్వాహకులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. క్రీడా పోటీల నిర్వహణ ప్రాంగణం, క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, భద్రత, వైద్య సదుపాయాలు, పార్కింగ్ తదితర అంశాలపై ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు అశ్వారావుపేటకు రానున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కబడ్డీ పోటీలు కేవలం క్రీడా కార్యక్రమంగా కాకుండా అశ్వారావుపేట ప్రాంతానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చే కార్యక్రమంగా నిలిచేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే జారె పేర్కొన్నారు. క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. సమీక్ష సమావేశంలో అశ్వారావుపేట మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, జిల్లా జనరల్ సెక్రెటరీ కోలా లక్ష్మీనారాయణ, తుమ్మా రాంబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు కట్ల సింధుజ, దండబత్తుల ఆదిలక్ష్మి, కారం కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ వ్యవసాయ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అశ్వారావుపేట రూరల్ అక్టోబర్ 3 ప్రభాతవార్త

వ్యవసాయ కళాశాల అశ్వారావుపేటలో 2001 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహభరిత వాతావరణంలో శనివారం జరిగింది. ఈ సమావేశంలో 2001 బ్యాచ్‌కు చెందిన 21 మంది పూర్వ వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తమ కళాశాల విద్యా కాలం నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, అప్పటి అనుభవాలను ప్రస్తుత విద్యార్థులతో పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యా మరియు నైపుణ్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ మాట్లాడుతూ, పూర్వ విద్యార్థులు తమ విద్యాభ్యాసం చేసిన కళాశాలను సందర్శించి, ప్రస్తుత విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థుల మధ్య నిరంతర సంబంధాలు కళాశాల అభివృద్ధికి మరింత దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, 2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మరియు ప్రస్తుత విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆత్యపాత్యలో జాతీయస్థాయిలో సత్తా చాటుతున్న దమ్మపేట విద్యార్థులు

దమ్మపేట రూరల్ అక్టోబర్ 03 ప్రభాత వార్త :



ఆత్యపాత్య క్రీడలో దమ్మపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో సత్తా చాటుతున్నారు. పాఠశాలకు చెందిన నార్లపాటి జయవర్ధన్, సాయి, ఎస్.కె. కైరునిసా, ఈ. భవ్యశ్రీదేవి ఆత్యపాత్య క్రీడలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికై ఖమ్మం జిల్లా తరఫున తమ ప్రతిభను చాటుతున్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావడం పాఠశాలకు, మండలానికి గర్వకారణంగా నిలిచింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడారంగంలో జాతీయస్థాయికి ఎదగడం పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులను పలువురు అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయండి

దమ్మపేట అక్టోబర్ 3 ప్రభాతవార్త



ఆదివాసీల హక్కుల కోసం జీవోల కోసం ఐదవ షెడ్యూల్ భూభాగం కాపాడడం కోసం కొత్తగూడెం కలెక్టరేట్ ముందు మహాధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని ఆదివాసీ నాయకులు కోరారు. ఈ మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివాసి సంఘాల ఐక్య చరణ కమిటీ గత వారం రోజులు నుండి గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించి గ్రామ పెద్దలను సర్పంచులను ఆదివాసి సంఘాల నాయకులను ఆదివాసి రాజకీయ ప్రతినిధులను కలిసి ఇట్టి ధర్నా కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ నాయకులు కొర్సా వెంకటేష్ దొర, తెల్లం రామారావు దొర, కుంజా చిన్నబాబు, పాశం ప్రసాద్, కొర్సా వీరరాజు, తాటి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణా నేరం

కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఖమ్మం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్, జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కాకుమని జ్యోతిర్మయి కోరారు. కామేపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రైతు వేదికలో బాల్య వివాహాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు చట్టాలపై అవగాహన



కల్పించారు. జూనియర్ కాలేజీ, ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణా, బాల బాలికలపై జరుగుతున్న నేరాల పై అవగాహన కల్పించి చైతన్య పరిచారు. అనంతరం మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణా నేరమన్నా రు. వాటి నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల బాలికల పట్ల జరుగుతున్న నేరాల నియంత్రణకు అవగాహన ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ అవగాహన సదస్సులో ఎస్సై పి. శ్రీకాంత్, కామేపల్లి పోలీస్ సిబ్బంది, ఖమ్మం కోర్టు సిబ్బంది, ఎంపిడిఓ డి. సోంలాల్, ఏవో బి. తారా దేవి, డిప్యూటీ తాసిల్దార్ షేక్ రఫీ, ఎం పి ఓ వి వి ఎస్ శాస్త్రి, సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్, పంచాయతీ కార్యదర్శులు నరసింహ, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్ఎం రఘునాథ్, జూనియర్ కళాశాలకు చెందిన లెక్చరర్ ఎండి రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## 6న పొన్నెకల్లు లో మెగా పశు వైద్య శిబిరం

కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామం లో ఖమ్మం పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఐకార్ సహకారంతో ఈనెల 6న మెగా పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ జి. నాగులు శనివారం తెలిపారు. పశువుల ఆరోగ్యం పై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంద న్నారు. ఉచితంగా పశు వైద్య సేవలను అం దించడం జరుగుతుందన్నారు. రైతులు మెగా వైద్య శిబిరం లో పాల్గొని అవగాహన పొందాలని, పశువుల ఆరోగ్యాన్ని కాపాడా లన్నారు. ఈ మేరకు పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం కూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## మద్దులపల్లి సెల్ టవర్ వద్ద షార్ట్ సర్క్యూట్ జనరేటర్, సామాగ్రి దగ్ధం

కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో జనావాస ప్రాంతంలో ఉన్న సెల్ టవర్ వద్ద శనివారం ఆకస్మికంగా షార్ట్ సర్క్యూట్ తో మంటలు, దట్టమైన పొగ వ్యాపించాయి. దీంతో కాలనీవా సులు, గ్రామస్తులు భయాందోళనతో పరుగులు తీశారు. ప్రమాదంలో సెల్ టవర్ కు సంబంధించిన జనరేటర్, ఇతర సామాగ్రి దగ్ధమయ్యాయి. స్థానికులు అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించడంతో వారు హుటాహుటిన వచ్చి స్థానికుల సహకారంతో మంటలను ఆర్పి వేశారు. గ్రామం లో నివాస ప్రాంతాల మధ్య ఉన్న సెల్ టవర్ తీవ్ర ప్రమాదకరంగా ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా సంబంధిత సెల్ టవర్ నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, సరైన భద్రతా ప్రమాణాలు పాటించకపోవ డం వల్ల గ్రామస్తుల ప్రాణాల కు ముప్పుగా పరిణమించిం దని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి, ప్రమాదకరంగా ఉన్న ఈ సెల్ టవర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు. లేని ఎడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## మద్దులపల్లి లో వీధి దీపాలు ఏర్పాటు

కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో శనివారం వీధిలైట్లు ను ఏ ర్పా టు చేశారు. సర్పంచ్ పడిగ నాగమణి, ఉప సర్పంచ్ గద్దం వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి కె. విక్రమ్ సారధ్యంలో సిబ్బంది స్తంభాలకు వీధిలైట్లను ఏర్పాటు చేశారు. రాత్రి వేళలో గ్రామస్తులకు అంధకారం తొలగించి విద్యుత్ వెలుగులు అందించడమే లక్ష్యంగా గ్రామంలో వీధిలైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి

కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకు నేందుకు అర్హులైన గ్రాడ్యు యేటర్లు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని కామేపల్లి మండలం తాళ్ల గూడెం మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లమోతు వెంకట నరసయ్య శనివారం కోరారు. ఫాం 18 ద్వారా 2023 నవంబర్ నాటికి డిగ్రీ, లేదా దానికి సమానమైన డిప్లొమా పూర్తి చేసిన వారు ఓటరుగా నమోదు చేసుకో వాలని కోరారు. వచ్చే నెల 6 తేదీ లోగా దరఖాస్తు చేసు కోవాలని కోరారు. ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు, డిగ్రీ / గ్రాడ్యుయేషన్ సర్టిఫికే ట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మొబైల్ నంబర్ తో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు అర్హులైన వారికి విజ్ఞప్తి చేశారు.

## ఏదులాపురంలో సీపీఐకి భారీ షాక్..

### రెవెన్యూ మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు

.. ఏదులాపురం అభివృద్ధి శ్రీనన్నతోనే సాధ్యం అంటూ ప్రకటన



ప్రభాత వార్త ఖమ్మం రూరల్

ఏదులాపురం మున్సిపాలిటీలో సీపీఐకి భారీ షాక్ తగిలింది. సీపీఐ అనుబంధ ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు మిర్యాల నరుణ్ తేజ్, రెబ్బగొండ్ల గోపీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వరంగల్ క్రాస్ రోడ్డు 28వ వార్డుకు చెందిన గోపీ, 29వ వార్డు కు చెందిన నరుణ్ తేజ్ లు ఈ మేరకు సీపీఐ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరితో పాటు 28వ వార్డు కు చెందిన రంగిశెట్టి ఉదయ్, మాతంగి వినోద్, 32వ వార్డుకు చెందిన దారావత్ భాస్కర్, దారావత్ జాను, భూక్యా రవి, ఎర్రంశెట్టి శ్రీను తదితరులు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐలు జిల్లా అధ్యక్షుడిగా మీసా ల

ఖమ్మం లీగల్ ప్రభాత వార్త ఖమ్మం



శనివారం ఐలు 11వ జిల్లా మహాసభలు నిర్వహించారు రిక్రియేషన్ క్లబ్, మధిర లో జరిగిన ఖమ్మం జిల్లా అఖిల భారత న్యాయవాదుల సంఘం కమిటీ కి జిల్లా అధ్యక్షుడు గా మీసాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గా టెక్కటి వెంకటేశ్వర రావు లను ఏకగ్రీవంగా ఎన్నికైనారు ఈ సందర్భంగా వారికి పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులుశుభాకాంక్షలు తెలిపారు

## రగ్బీ పోటీల్లో కారేపల్లి మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతి భ



కారేపల్లి, అక్టోబర్ 3 : ప్రభాతవార్త

ఖమ్మం పట్టణంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో సెప్టెంబర్ 29న నిర్వహించిన అస్మిత సిటీ రగ్బీ లీగ్ పోటీల్లో కారేపల్లికి చెందిన వైరా మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అండర్15 విభాగంలో రన్నరప్గా నిలవగా, అండర్ 18 విభాగంలో మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విద్యార్థులు సాధించిన విజయాల పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ డి. సావిత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విజేత విద్యార్థులను ప్రిన్సిపాల్తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా శిక్షణ అందిస్తూ, వారిలోని క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేసిన పీఈటీ, పీడీలను ప్రత్యేకంగా ప్రశంసించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

## సంగీతం ద్వారా భగవంతుని ఆరాధించడమే భక్తి గీతాలు ముఖ్య ఉద్దేశం

### చెరుకుపల్లి భక్తి గీతాలరాగ సాగరం పుస్తక ఆవిష్కరించిన డాక్టర్ కాపా చంద్రకళ



వైరా టౌన్ అక్టోబర్ 03 (ప్రభాతవార్త)

వైరా లోని శ్రీ కోదండ రామాలయంలో కళావేదిక కార్యక్రమంలో భక్తి సాగరం ప్రముఖ రచయిత చెరుకుమల్లి వెంకటేశ్వర రావు రచించిన భక్తి గీతాలు రాగసాగరం పుస్తక ఆవిష్కరణను మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో ఎందరో మహానుభావులు తమ కీర్తనల ద్వారా భక్తి రసాన్ని పండించారని భారతీయ సంస్కృతిలో మరియు సనాతన ధర్మం లో అత్యంత ముఖ్యమైన భాగం లలిత కళల్లో ఒకటైన సంగీతం ద్వారా భగవంతుని ఆరాధించడమే భక్తి గీతాలు ముఖ్య ఉద్దేశమని ఆమె అన్నారు. చెరుకుమల్లి వెంకటేశ్వరరావు భక్తి గీతాలురాగ సాగరం యూట్యూబ్ ద్వారా భక్తి గీతాలు ప్రజలకు అందించడం పట్ల ఆమె ప్రశంసించారు. అనంతరం నృత్య కళా భారతి మరియు చెరుకుమల్లి భక్తి గీతాల ను అ లపించారు. నాట్య కళల పట్ల విశిష్ట సేవలు అందిస్తున్న నృత్య భూషణ్ అవార్డు గ్రహీత పీవీ నట రాజు, లలిత కళలు ప్రోత్సహిస్తున్న సంగీత విద్వాంసులు ముటుకుల హైమావతి ప్రసాద్ వాయిద్య సహకారం తో సాగిన భక్తి సాగరం ద్వారా ప్రజలకు మరింత చేరువైన చెరుకుమల్లి వెంకటేశ్వరరావు నిర్మల దంపతులను ఘనంగా సత్కరించారు. సాయి మణికంఠ భక్త బృంద శ్రీ సాయి మణికంఠ భజన మండలి వాసవి నటరాజ బంధం నాగసాయి నటరాజ వంశీల భక్తి గీతాలు ఆలపించారు. చెరుకుమల్లి వెంకటేశ్వరరావు ఆలపించిన నీ పూజ భక్తి గీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు కే దేవరాయలు, డాక్టర్ భూమేశ్వరరావు, డాక్టర్ కాపామురళీకృష్ణ, కట్ట కృష్ణార్జునరావ్, వనమా విశ్వేశ్వరరావు, నామ లక్ష్మీ నారాయణ, లోక వేణు, లోక రమాదేవి, నూకల అన్నపూర్ణ, 5.12 వార్డు కౌన్సిలర్లు కట్టాస్వరూప రాణి, మాదినేని సునీత భక్త బృందం పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియాలో"స్వచ్ఛత ప్రత్యేక" కార్యక్రమం...



### హాజరైన జిఎం వెంకటాచారి...

**సత్తుపల్లి అక్టోబర్ 3 ప్రభాత వా ర్త**

సత్తుపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచరి ఆదేశానుసారం జి యం ఆఫీసు, జె వి ఆర్ ఓసి, కిష్టారం ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు,జె వి ఆర్ సి హెచ్ పి, లలో మూడవ తేదీ నుండి ఈనెల 31 వరకు"స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమాల్లునిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శనివారం "స్వచ్ఛత ప్రతిజ్ఞ పరిశుభ్రత డ్రైవ్ ను ఓసి లలో డిపార్ట్మెంట్లలో అధికారులు హాజరై నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సరికొండవెంకటాచారి, ఎస్ఓ టు జియం బొల్లం శ్రీనివాస్ , జెవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్విఆర్ ప్రహ్లాద్ , కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ , ఏరియా ఇంజనీర్ సోమశేఖర్ , కిష్టారం ఓసి ప్రాజెక్టు ఇంజనీర్ వేంకటేశ్వర రావు , జెవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఇంజనీర్ డి శ్రీనివాస రావు , జెవిఆర్ ఓసి గని మేనేజర్ బెజ్జంకి రాజేశ్వర రావు , కిష్టారం ఓసి గని మేనేజర్ బుడగం రామకృష్ణ , ఎస్ ఈ (ఈ యం) పి సాయినాథ్, ఏరియా ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ యం డి ఫజల్ రెహమాన్ , ఆయా ఓసి లలోని ప్రాతినిధ్య గుర్తింపు యూనియన్ పిట్ సెక్రెటరీలు, ఇతర అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో చెక్ పవర్ పై ప్రభుత్వం కీలక నిర్ణయం...



**సత్తుపల్లి అక్టోబర్ 3 ప్రభాతవా ర్త**

తెలంగాణలోని గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపుల విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పంచాయతీల్లో వివిధ రకాల అభివృద్ధి పనులు చేసిన బిల్లులకు సంబంధించిన విషయంలో ప్రభుత్వం ఇబ్బందులు లేకుండా కీలకమైన నిర్ణయాలు తీసుకుంది. పంచాయతీల్లో చెక్కుల చెల్లింపులు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారులకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. బిల్లుల చెల్లింపుల విషయంలో సర్పంచ్, ఉప సర్పంచ్‌ల మధ్య తలెత్తే విభేదాల కారణంగా చెక్కులపై సంతకాలు ఆలస్యం కాకుండా ప్రభుత్వం నిబంధనలు కఠినతరం చేసింది. చెక్కులపై సంతకం చేయాల్సిన ఉప సర్పంచ్ కారణం లేకుండా జాప్యం చేస్తే చర్యలు తీసుకునేలా అధికారులకుఆదేశాలిచ్చింది. ఉప సర్పంచ్ ఎలాంటి కారణం లేకుండా 7 రోజులకు మించి జాప్యం చేస్తే, సంబంధిత జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టాల్సి ఉంటుంది. విచారణలో ఉద్దేశపూర్వకంగానే సంతకం చేయకుండా జాప్యం చేసినట్లు తేలితే, సంబంధిత నిబంధనల ప్రకారం అయ ఉపసర్పంచ్ లపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. సంతకాల విషయంలో అనవసర జాప్యం కొనసాగితే పంచాయతీల్లో అభివృద్ధి పనులు, బిల్లుల చెల్లింపులు నిలిచిపోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం సూచించింది. అవసరమైన సందర్భాల్లో ఉప సర్పంచ్ స్థానంలో పంచాయతీ కార్యదర్శి, ఎంపీఓ లేదా ఎంపీడీవో ల్లో ఒకరికి జాయింట్ చెక్ పవర్ ఇచ్చేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించింది.

# బీజేపీ జిల్లా యువ మోర్చా కార్యదర్శిగా ధూపాటి.



**.వేంసూర్,అక్టోబర్ 3,ప్రభాతవార్త.**

భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా యువ మోర్చా కార్యదర్శిగా వేంసూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన ధూపాటి వెంకట రాజు(వంశీ)నియమితులయ్యారు. వంశీ ప్రస్తుతం మర్లపాడు గ్రామ నాలుగో వార్డు బీజేపీ వార్డు మెంబర్‌గా కొనసాగుతున్నారు. యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుండే, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు శాసనాల సాయిరాం, జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, బీజేపీ జాతీయ నాయకులు డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి. రామలింగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల వీరంరాజు తదితరులకు ధన్యవాదాలు తెలియచేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో బీజేపీ బలోపేతానికి, యువతను పార్టీ వైపు ఆకర్షించడానికి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి వంశీ కృషి చేస్తానని తెలిపారు. వంశీ నియామకం పట్ల బీజేపీ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# జిల్లా స్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన కల్లూరు క్రీడాకారులు



**కల్లూరు, అక్టోబర్ 03, ప్రభాతవా ర్త**

ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి కల్లూరు క్రీడాకారుల ఇద్దరు తెలంగాణ రాష్ట్ర స్థాయి రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఈనెల 2 వ తారీకు నుంచి 6 వ తారీకు వరకు జరుగు జూనియర్ కబడ్డీ పోటీలకు శీలం శ్రీరామ్,. రాయల రాకేష్ ఎంపికయ్యారు. క్రీడాకారులు కూడాను నిరుపేద కుటుంబానికి చెందిన వారు తల్లిదండ్రులు ఇద్దరు కూడాను వ్యవసాయ కూలీ పని చేసుకునేటటు వంటి వారు. వీరు ఎంపిక కావటం పట్ల. ఖమ్మం జిల్లా యువజన మరియు క్రీడల అభివృద్ధి శాఖ అధికారి తంబూరు సునీల్ రెడ్డి, ఖమ్మం జిల్లా కబాడీ అసోసియేషన్ అధ్యక్షులు తుంబూరు దయాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కటికల క్రిస్టఫర్ బాబు, కబడ్డీ శిక్షకులు శ్రీనివాస్, తోటి క్రీడాకారులు, కల్లూరు గ్రామ పెద్దలు ప్రజలు అభినందించి ఆశీర్వదించి జాతీయ జట్టుకు ఎంపిక కావాలని ప్రశంసించారు. గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం కల్లూరులో శిక్షణ పొందుతున్నారు....

## గర్భిణీ లకు శ్రీమంతం, చిన్నారులకు అక్షర భాస్యం

**పెనుబల్లి, అక్టోబర్ 03, ప్రభాతవా ర్తా**

ఎనుబల్లి సెక్టార్ పరిధిలోని ఉప్పలచిలక అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ తల్లుల కోసం శ్రీమంతం, చిన్నారులకు అక్షర భాస్యం కార్యక్రమాలను ఐసిడిఎస్, మెడికల్ అండ్ హెల్త్ విభాగం, పీహెచ్సి లంకాసాగర్ సిబ్బంది సమన్వయంతో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ తల్లులకు ఎఎన్సీ, పిఎన్సి సేవలు, పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, ఐరన్‌ఫోలిక్ యాసిడ్, కాల్షియం మాత్రల వినియోగం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, ప్రసవానంతర సంరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పర్యవేక్షకులు పీహెచ్సీ లంకాసాగర్ బి. నాగేశ్వరరావు గర్భిణీ తల్లులకు ఎఎన్సి, పిఎన్సి సేవల ప్రాధాన్యతతో పాటు తల్లిబిడ్డ ఆరోగ్యం, పౌష్టికాహారం, ప్రసవానంతర సంరక్షణపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. అలాగే తల్లి మరియు బిడ్డ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గర్భధారణ కాలం నుంచి బిడ్డకు రెండేళ్ల వయస్సు వచ్చే వరకు ఉండే మొదటి 1000 రోజుల ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ తల్లులతో పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. అలాగే చిన్నారులకు విద్యపై ఆసక్తిని పెంపొందించేలా అక్షర భాష్యం కార్యక్రమాన్ని నిర్వహించి, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ నిర్మల, ఆరోగ్య పర్యవేక్షకులు, పీహెచ్సి లంకాసాగర్ బి. నాగేశ్వరరావు, ఎంఎలెచ్పి కవిత, ఎఎన్ఎం కల్పన, యూపిఎస్ టీచర్ హైమవతి, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఎఎన్సి, పీఎన్సీ తల్లులు, పెనుబల్లి సెక్టార్ పీహెచ్సీ లంకాసాగర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణిలో స్వచ్ఛ తెలంగాణ మిషన్.
## ... ఓసి లో ప్రతిజ్ఞ చేసిన అధికారులు.



**... సత్తుపల్లి అక్టోబర్3 ప్రభాతవార్త**

జాతిపితమహాత్మా గాంధీ కన్న కలలు సాధించాలని దృక్పథంతో ప్రతి ఒక్కరు స్వచ్ఛ తెలంగాణ మిషన్ లో భాగస్వాములై గాంధీజీ కలలు నెరవేర్చాలని సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని కిష్టారం ఓసి లో ప్రాజెక్టు అధికారి సునీల్ వర్మ ఆధ్వర్యంలో అధికారులునడుంబిగించారు. ప్రతి సంవత్సరం 100 గంటలు పనిచేస్తామని, వారానికి రెండు గంటలు పని చేసి పరిసరాలు పరిశుభ్రత కోసం తాము భాగస్వాములు అవుతామని ప్రాజెక్ట్ అధికారి సునీల్ వర్మ ఆధ్వర్యంలో మేనేజర్ బుడగం రామకృష్ణ అధికారులు కలిసి శనివారం ప్రతిజ్ఞ చేశారు. ఈ విషయంలో నేను వీధి వీధికి, గ్రామ గ్రామానికి, స్వచ్ఛ తెలంగాణ మిషన్, తద్వారా స్వచ్ఛభారత్ కోసం కృషి చేస్తానని ప్రచారం చేస్తున్నాను. నేను పరిశుభ్రంగా ఉండటంతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రతగా ఉండే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. ఈ స్వచ్ఛ తెలంగాణ మిషన్ కార్యక్రమంలో కిష్టారం ఓసి లోని అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు హాజరైన వారిలో ఉన్నారు.

## కానిస్టేబుల్ ప్రిలిమినరీ మాక్ టెస్ట్ కు విశేష స్పందన..

**... సత్తుపల్లి అక్టోబర్ 3 ప్రభాతవార్త**



సత్తుపల్లి జేవియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కానిస్టేబుల్ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు నియోజకవర్గ స్థాయిలో నమూనా పరీక్షను ఓఎంఆర్ పద్ధతిలో శనివారం నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా ఆవిష్కరించి పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 76 మంది విద్యార్థులు హాజరు కాగా, పరీక్ష ఫలితాలను వాట్సాప్ గ్రూపు లో వెల్లడి చేయనున్నట్లునిర్వాహకులు తెలిపారు. రానున్న నవంబర్ డిసెంబర్ మొదటి వారాలలో మరల నమూనా పరీక్షలు నిర్వహించి విద్యార్థులను పరీక్షకు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి తమవంతు కృషి చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ గోపి తెలిపారు. ఇట్టి అవకాశాన్ని నియోజకవర్గ స్థాయిలో కానిస్టేబుల్ ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ కోరారు. ఈ కార్యక్రమంలో పరీక్షా నిర్వాహకులు డాక్టర్ ఎస్ బాబు, డాక్టర్ కె పద్మారాణి, పీర్ సాహెబ్ పాల్గొన్నారు.

## ఏషియన్ గేమ్స్ కి ఎంపికైన సింగరేణి ఉద్యోగి..

**.. సత్తుపల్లి అక్టోబర్ 3 ప్రభాతవార్త**





సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని జేవిఆర్ఓసి లో సర్వే డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్న సింగరేణి ఉద్యోగి ఆదూలాపురం సమంత ఏషియన్ గేమ్స్ కు ఎంపికయ్యారు. సింగరేణి జెవిఆర్ఓసిలో విధులు నిర్వహిస్తున్న సమంత సిమ్మింగ్ విభాగంలో సింగరేణి ఏరియా, తో పాటు ఈ క్రీడలో జాతీయస్థాయిలో విజేతగా నిలిచి అంతర్జాతీయ స్థాయిలో ఏషియన్ గేమ్ కు ఎంపికైనందుకు జే వి ఆర్ ఓ సి పేరు ప్రతిష్టను నిలబెట్టారు. ఏషియన్ గేమ్ లో ఉత్సాహంగా పాల్గొని సిమ్మింగ్ విభాగంలో విజేతగా నిలిచి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని సమంతను జేవిఆర్ఓసి సర్వే విభాగం, సహ ఉద్యోగులు ఆకాంక్షిస్తున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూర్‌లో సర్పంచ్ లకు కనీసం ప్రాధాన్యత ఇవ్వండి

**.మిషన్ భగరధ నీటి సరఫరా అస్థవ్యస్థంగా మారుతుంది**

**సర్వసభ్య సమావేశంల వివిధ గ్రామాల సర్పంచ్ లు పలు ఫిర్యాదులు**



**నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో సర్పంచ్ లకు కనీసం ప్రాధాన్యత ఇవ్వాలని రాజేశ్వరపురం సర్పంచ్ దండా రంగయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం నందు జరిగిన సర్వసభ్య సమావేశంలో పలువురు సర్పంచులు వివిధ సమస్యల పై ప్రశ్నించారు. గ్రామాలలో ఇందిరమ్మ కమిటీల పేరుతో సర్పంచ్ లను అవమానిస్తున్నారని ఆరోపించారు. కనీసం వచ్చిన ఇళ్లలో సర్పంచ్ లకు 10 శాతం ఇవ్వాలని కోరారు. ఖచ్చితంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక లో సర్పంచ్ లను భాగస్వామ్యులను చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రభావం ఉందని చెబుతున్నారని కానీ.. రైతులకు సబ్సిడీ విత్తనాలు ఇవ్వటం లేదని ఆరోపించారు. ఉపాధి హామీ పథకం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే జాబ్ కార్డులుఇవ్వాలని కోరారు. మిషన్ భగీరథ తాగునీరు సరఫరా అస్థవ్యస్తంగా మారిందని మోటాపురం సర్పంచ్ ఏలూరి రామారావు ఆరోపించారు. నాలుగు రోజులకోకసారి నీటి సరఫరా జరుగుతుందన్నారు. సిబ్బందికి పలుమార్లు చెప్పిన వారి తీరు మారటం లేదని ఆరోపించారు. అదే విధంగా పంచాయతీ కార్మికులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, మరి కొన్ని చోట్ల రాజకీయాలు చేస్తున్నారని వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆయన కోరారు. వివిధ గ్రామాలలో పంచాయతీ లలో సమస్యల పై అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఇది ఇలా ఉండగా, సర్వసభ్యసమావేశం కు చాలా మంది సర్పంచ్, అధికారులు డుమ్మా కొట్టారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, ఐకేపీ ఏపీయం కె. సురేందర్ బాబు, ఈజీఎస్ ఏపీవో అమ్మిజాన్, పీఆర్ ఏఈ ప్రసాద్, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, సర్పంచ్ లు కమదన ప్రవీణ్, పి.ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత అందరి పై ఉంది

**అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ పి.డానియేల్**



**నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** వన్య ప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత అందరి పై ఉందని అటవీ శాఖ కూసుమంచి రేంజ్, నేలకొండపల్లి సెక్షన్ ఆఫీసర్ పి.డానియేల్ పేర్కొన్నారు. శనివారం నేలకొండపల్లి నందు వన్యప్రాణి వారోత్సవాల అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డానియేల్ మాట్లాడుతూ ఈ నెల 2 నుంచి 8 వరకు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జంతువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందన్నారు. వన్యప్రాణులు జన సంచారంలోకి వస్తే తమకు ఫిర్యాదు చేస్తే పట్టుకుని అడవిలో వదిలేస్తామన్నారు. ప్రజలు వాటిని చంపకుండా సంరక్షించేందుకు సాధ్యమైన వరకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అడవులు, వన్యప్రాణులు ప్రకృతి సమతుల్యతకు ఎంతో అవసరమని అన్నారు. వాటిని వేటాడం, హాని కలిగించటం చట్టరీత్యా నేరమని తెలిపారు. వన్యప్రాణుల రక్షణలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, వివిధ గ్రామాల సర్పంచ్ లు దండా రంగయ్య, కమదన ప్రవీణ్, రామారావు, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వపాఠశాలల్లోనే సకల సౌకర్యాలు..

**ఎం ఈ ఓ రాయల వీరాస్వామి**



**కూసుమంచి, అక్టోబర్ 3 (ప్రభాతవార్త ) :** ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు విద్యార్థులకు అందుతున్నాయని మండల విద్యాశాఖ అధికారి రాయల వీరాస్వామి అన్నారు. శనివారం ఎంపీపీఎస్ కూసుమంచి ఎస్ సి కాలనీలో ప్రభుత్వ ఉచిత ఏకరూప దుస్తులు, బూట్లు, బెల్టుల పంపిణీ కార్యక్రమం జరిగింది. అదేవిధంగా పాఠశాలకు ఎన్ఆర్ఐ ఫౌండేషన్ వారు ఉచితంగా టీవీని బహుకరణ చేశారు. ఈ సందర్భంగా ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ప్రధానోపాధ్యాయులు భాస్కర్ కు అలాగే మండల విద్యాశాఖ అధికారి ఆర్ వీరస్వామికి కూసుమంచి మండల గ్రామ పెద్దలు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండ కృష్ణవేణి, వైస్ సర్పంచ్ చెన్ను వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, వార్డు సభ్యులు ఆన్నోటి వెంకన్న, చెరుకుపల్లి వీరయ్య, మహిపాల్, యూత్ సభ్యులు, ఏ ఏ పీసీ చైర్మన్ మంద మహేశ్వరి, అలాగే ముఖ్యఅతిథిగా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ అధ్యక్షులు బయాన బాబురావు, పాఠశాల సిబ్బంది, మండల వనరుల కేంద్ర సిఆర్పీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజలకు పిఎస్ఆర్ ట్రస్ట్ ఆర్థిక సహాయం అభినందనీయం



**నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :** పాలేరు నియోజకవర్గం లోని పేద ప్రజలకు అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందజేస్తున్న పిఎస్ఆర్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నియోజకవర్గంలో పలు సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి చేస్తూ, పేదలపాటి పెన్నిధిగా నిలిచారని ఆయన చెప్పారు. నేలకొండపల్లి మండలం లోని కొత్త కొత్తూరు, రాయగూడెం గ్రామాలలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన వారి మృతిని పురస్కరించుకొని బాధిత కుటుంబాలకు శనివారం పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కొత్త కొత్తూరు గ్రామ సర్పంచ్ మాళోతు కళావతి, రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు, కొత్త కొత్తూరు గ్రామ ఉపసర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఇరగ దిండ్ల నాగరాజు, బోయన నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ళ జ్యోతి బాస్ తదితరులు పాల్గొన్నారు.




# చిన్నారులకు పౌష్టికాహారం లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోండి

**బిజెపి పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నున్న రవికుమార్**



**నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** నేటి బాలలే రేపటి భావి పౌరులని, వారికి పౌష్టిక ఆహారం లోపం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బిజెపి పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్ వెల్లడించారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25 ఏళ్ల సుదీర్ఘ, నిస్వార్థ ప్రజా సేవను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఖిసేవా సంకల్ప్ అభియాన్‌ఖి అంగన్ మిలన్ సేవఖి కార్యక్రమంలో భాగంగా శనివారం అనాసాగరం గ్రామం లోని అంగన్వాడీ కేంద్రంను ఆయన సందర్శించారు. నిస్వార్థంగా ఎంతో సేవ చేస్తున్న అంగన్వాడి టీచర్లు ఆయాలు, ఆశా వర్కర్లను ఆయన శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి, సన్మానించారు. ఈ సందర్భంగా నున్నా రవికుమార్ మాట్లాడుతూ దేశాభివృద్ధే లక్ష్యంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, నవ భారత నిర్మాణం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనాసాగరం గ్రామ సర్పంచ్ బొడ్డు రాంబాబు, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్. షరీఫుద్దీన్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కోటి హనుమంతరావు, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మీగడ గోపి, బిజెపి జిల్లా నాయకులు వెలిగేటి గిరి, రాయల మురళి, వెలిగేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారం ను తీసుకోవాలి



**నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :** ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారం ను తీసుకోవాలని కొత్తకొత్తూరు సర్పంచ్ మాళోత్ కవిత వెల్లడించారు. శనివారం కొత్తకొత్తూరు అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం ను నిర్వహించారు. గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన్న కార్యక్రమం ను నిర్వహించారు. పిల్లల తల్లులను సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాళోత్ కవిత మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. దీని వలన రక్తహీనత, పోషకాహార లోపం ను నివారించవచ్చునని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్త కొత్తూరు గ్రామ ఉపసర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, అంగన్వాడీ టీచర్ స్వాతి, ఆశా వర్కర్ సంధ్యా, గ్రామ పెద్దలు ఆయోధ్యరామయ్య, ఆయా, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిజెవైఎం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా మంద చంద్రశేఖర్ గౌడ్



**కూసుమంచి, అక్టోబర్ 3 (ప్రభాతవార్త ) :** భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గ కమిటీని శనివారం ప్రకటించారు. జిల్లా అధ్యక్షులు శాసనాల శ్రీరామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కూసుమంచి మండల కేంద్రానికి చెందిన మంద చంద్రశేఖర్ గౌడ్ ఖమ్మం జిల్లా బిజెవైఎం ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధత, సేవా కార్యక్రమాలను గుర్తించిన జిల్లా కమిటీ చంద్రశేఖర్ గౌడ్ కి ఈ పదవీ బాధ్యతలను అప్పగించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఎన్.కోటేశ్వరరావు, యువ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుందే, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు శాసనాల శ్రీరామ్, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. చంద్రశేఖర్ గౌడ్ నియామకం పట్ల పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

# పాత కాంగ్రెస్ నేతలకు భట్టి పిలుపు.. బూసిరెడ్డి హర్షం

**మాతృపార్టీలోకి రావాలి..**
**కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి**
**రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడటమే లక్ష్యం**
**వైఎస్ హయాంలో గాంధీపథం ద్వారా విస్తృత సేవలు**
**భద్రాచలాన్ని తెలంగాణలోనే ఉంచేందుకు పోరాటం**
**కాంగ్రెస్ పునరాగమనానికి ఇదే సరైన సమయం**

**భద్రాచలం, అక్టోబరు 3(ప్రభాతవార్త):** ఇతర పార్టీల్లో కొనసాగుతున్న, రాజకీయాలకు దూరంగా ఉన్న పాత కాంగ్రెస్ నాయకులంతా తిరిగి మాతృసంస్థ కాంగ్రెస్ పార్టీలో చేరాలంటూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన పిలుపు హర్షణీయమని అంతర్జాతీయ గాంధీపథం అధ్యక్షుడు, భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షుడు, రాష్ట్రస్థాయి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డా. బూసిరెడ్డి శంకర్‌రెడ్డి అన్నారు. పదవులు వచ్చినా రాకపోయినా కాంగ్రెస్‌ను బలోపేతం చేయడం, రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిగా చూడటం తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తాను కావాలని కాంగ్రెస్‌ను వీడలేదని, పదవులు రాలేదనే అసంతృప్తితో పార్టీ మారలేదని బూసిరెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయమైన సంజీవరెడ్డి భవన్ నుంచి తన గాంధీపథం కార్యాలయాన్ని తొలగించిన పరిస్థితుల్లో కొంతమంది బీజేపీ నాయకుల ఆహ్వానం మేరకు ఆ పార్టీలో చేరినట్లు చెప్పారు. అయితే కొద్ది నెలల్లోనే అక్కడి రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకుని బీజేపీకి దూరమయ్యానన్నారు. జిల్లావ్యాప్తంగా పేరు, ప్రతిష్ఠ ఉన్న నాయకులను పార్టీలోకి ఆహ్వానించి, అనంతరం ఎదగకుండా చేయడం ద్వారా కాంగ్రెస్‌ను బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందనే అభిప్రాయం తనకు కలిగిందని బూసిరెడ్డి చెప్పారు. అనంతరం 2018 ఎన్నికల్లో రేఖ కాంతారావుకు, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పాయం వెంకటేశ్వర్లుకు



తన సంపూర్ణ మద్దతు ఇచ్చి వారి విజయానికి కృషి చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సంభాని చంద్రశేఖర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వెల్లడించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో, కేవీపీ రామచంద్రరావు సూచనల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా గాంధీపథం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి గ్రామస్థాయి నుంచి వార్డు స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసి సుమారు 50 వేల మంది క్యాడర్‌ను తయారు చేసినట్లు బూసిరెడ్డి తెలిపారు. వైఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి గ్రామానికి తీసుకెళ్లేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించినట్లు చెప్పారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మానసపుత్రికగా భావించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం ముంపు మండలాల్లో పర్యటించి నివేదిక సమర్పించానని, నిర్వాసిత రైతులకు నష్టపరిహారం పెంపు కోసం కృషి చేసినట్లు బూసిరెడ్డి పేర్కొన్నారు. భద్రాచలాన్ని తెలంగాణలోనే కొనసాగించాలన్న డిమాండ్‌తో భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పోరాటం చేసి విజయం సాధించినట్లు తెలిపారు. మహాత్మాగాంధీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గాంధీపథం ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించామని, అఖిల భారత కాంగ్రెస్ చరిత్రను పునర్ముద్రించినట్లు చెప్పారు. కరోనా సమయంలో 57 రోజులపాటు రోజుకు సుమారు 1,500 మందికి ఉచిత అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. పదవులు వచ్చినా రాకపోయినా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని బూసిరెడ్డి స్పష్టం చేశారు. భట్టి విక్రమార్క ఇచ్చిన పిలుపును స్వాగతిస్తూ ఇతర పార్టీల్లో ఉన్న పాత కాంగ్రెస్ నాయకులు తిరిగి మాతృపార్టీలోకి రావాలని కోరారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిగా చేయడానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని డా. బూసిరెడ్డి శంకర్‌రెడ్డి పేర్కొన్నారు.

---

### తాన్ల ఫౌండేషన్‌చే నిరుపేదల కోసం

# 300 కోట్లతో 5,000 ఇళ్ల నిర్మాణం

**మంత్రి పొంగులేటి**
**బేతుపల్లి, గంగారం లో తాన్ల ఫౌండేషన్ గ్రామీణ ఆరోగ్య కేంద్రం, లాబటేటరీలను సందర్శించిన మంత్రి....**



**సత్తుపల్లి అక్టోబర్ 3 ప్రభాతవార్త**

సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల్లోని నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు తాన్ల ఫౌండేషన్ ఉదయ్ కుమార్ రెడ్డి దాతృత్వంతో 300 కోట్ల రూపాయల అంచనా



వ్యయంతో 5,000 ఇళ్లను ఉచితంగా నిర్మించి ఇవ్వడానికి ముందుకు వచ్చినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.!! సత్తుపల్లి మండలం బేతుపల్లి గంగారంలో తాన్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న గ్రామీణ ఆరోగ్య కేంద్రం, లాబరేటరీలను మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి, అశ్వరావుపేట ఎమ్మెల్యేలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, జారే ఆదినారాయణ లతో కలిసి శనివారం సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తరఫున పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తే, తాన్లా ఫౌండేషన్ వల్ల ఉదయ్ కుమార్ రెడ్డి తన సొంత నిధులతో సుమారు 300 కోట్ల రూపాయల వ్యయంతో 5,000 ఇళ్లను నిర్మించి ఇస్తానని మాట ఇచ్చారని తెలిపారు. దీనికి సంబంధించి రాబోయే దసరా పండుగ సందర్భంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు, శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, ఆదినారాయణ లతో సమన్వయం చేసుకుని అర్హులైన నిరుపేదలకు స్థలాలు కేటాయించే ప్రక్రియను త్వరలోనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.!!కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, సంపాదించిన సొమ్మును సమాజ శ్రేయస్సు కోసం, పదిమందికి ఉపయోగపడే విధంగా ఖర్చు చేయడం ప్రశంసనీయమని అన్నారు. నేటి కాలంలో బిపి, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ప్రతి నెల రూ. 3,000 నుండి రూ. 5,000 వరకు మందులకే వెచ్చించడం సామాన్య కుటుంబాలకు పెద్ద భారంగా మారిందని, కేవలం 5 నెలలవ్యవధిలోనే దాదాపు రూ. 9 కోట్ల విలువైన మందులను పేద ప్రజలకు ఉచితంగా లేదా సాయంగా అందజేయడం విశేషమని అన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, గంగారంలో అత్యాధునిక వైద్య సేవలు, ఉచిత వైద్య పరికరాల లభ్యత ప్రశంసనీయం అని తెలిపారు. గంగారం గ్రామంలో ప్రైవేట్ ఆస్పత్రులకు ఏమాత్రం తీసిపోని రీతిలో హాస్పిటల్, అత్యుత్తమ డాక్టర్లు, వైద్య సిబ్బంది సేవలు అందుబాటులోకి రావడం స్థానిక ప్రజలు చేసుకున్న అదృష్టమని పేర్కొన్నారు. ఇటువంటి ఆధునిక ఆస్పత్రులు జిల్లాకు ఒకటి ఉన్నాచాలని, ప్రభుత్వం కూడా భారీగా ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉండదని అన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లోని ఆధునిక పరికరాలు, వేగవంతమైన ల్యాబ్ రిపోర్టుల విధానాన్ని అభినందించారు. పూర్వం హెచ్ బి ఏ వన్ సి వంటి పరీక్షల రిపోర్టుల కోసం శాంపిల్స్ బయటకు పంపిస్తే మూడో రోజు వచ్చేదని, కానీ ఇక్కడ కేవలం 10 నిమిషాల్లోనే అత్యాధునిక సాంకేతికతతో అక్యురేట్ రిపోర్టులు వస్తున్నాయని అన్నారు. ఆస్పత్రిలో నాణ్యమైన, విలువైన మందులను రోగులకు అందుబాటులో ఉంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.!! దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే నిరుపేద రోగులకు ఉచిత వైద్యం ద్వారా నెలకు 3,000 నుండి 4,000 రూపాయల వరకు ఆదా అవుతోందని రోగులు సంతోషంవ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎదుటివారికి సహాయం చేయాలనే మంచి మనస్సు ఉన్న ఉదయ్ కుమార్ రెడ్డి, వారి సోదరుడు మహీల్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.!! మాజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు, ఐటీడీఏ భద్రాచలం పీవో బి. రాహుల్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానాకమలపాషా, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

---



## దివ్యాంగులు, వయోవృద్ధులు, ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి

**భద్రాచలం సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ**

**భద్రాచలం, అక్టోబర్ 3(ప్రభాతవార్త):**

వివిధ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వచ్చే ప్రజల వినతులను నిబంధనల మేరకు పరిశీలించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భద్రాచలం సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తెలిపారు. పౌర కేంద్రీకృత పరిపాలనలో భాగంగా శనివారం కార్యాలయం వెలుపల వయోవృద్ధులు, దివ్యాంగుల నుంచి ఆమె వ్యక్తిగతంగా వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం భద్రాచలంలోని జెడ్‌పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాలను సందర్శించి 8 నుంచి 10వ తరగతి విద్యార్థినులతో చదువులు, మధ్యాహ్న భోజనం, పాఠశాల సౌకర్యాలపై మాట్లాడారు. ఉన్నత విద్య, ఉద్యోగావకాశాల కోసం ఐఐటీ జేఈఈ, నీట్, సీయూఈటీ వంటి పోటీ పరీక్షలకు ముందస్తుగా సన్నద్ధం కావాలని సూచించారు. ఆన్‌లైన్ వనరులను సద్వినియోగం చేసుకోవడంతోపాటు ఏఐ, మైక్రోసాఫ్ట్ ఆఫీస్ వంటి ప్రాథమిక కంప్యూటర్ నైపుణ్యాలను నేర్చుకోవాలని, శారీరక, మానసిక దృఢత్వం కోసం క్రీడల్లో తప్పనిసరిగా పాల్గొనాలని విద్యార్థినులను ప్రోత్సహించారు. అనంతరం బ్రిడ్జ్ పాయింట్ ఆటోస్టాండ్‌ను సందర్శించిన సబ్‌కలెక్టర్ ఆటో డ్రైవర్లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైవర్లకు బీమా కవరేజ్, సురక్షిత డ్రైవింగ్, పిల్లల విద్య, ఆటోస్టాండ్ సమీపంలో తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కల్లూరు మున్సిపాలిటీ ని అభివృద్ధికి మైలురాయిగా తీర్చిదిద్దుతా

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**కల్లూరు, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

కల్లూరు డివిజన్లోనే కల్లూరు మున్సిపాలిటీ ను అభివృద్ధికి మైలురాయిగా తీర్చిదిద్దుతా అని తెలంగాణ రెవిన్యూ శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం కల్లూరు మున్సిపాలిటీలోని 17వ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ తో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కల్లూరు మున్సిపాలిటీలోని 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధిలో భాగంగా కల్లూరు మున్సిపాలిటీకి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని దానిలో భాగంగా 17వ వార్డులో 46 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం చుట్టామని, అదేవిధంగా కల్లూరు మున్సిపాలిటీ మెయిన్ సెంటర్ లో 8 కోట్ల రూపాయలతో సెంట్రల్ లైటింగ్ మరియు రోడ్డుకి ఇరువైపులా ఫోర్ లైన్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, మరికొంత కాలంలోనే కల్లూరు మున్సిపాలిటీలు



అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అభివృద్ధికి నిలయంగా కల్లూరు మున్సిపాలిటీని దిక్సూచిగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రంలోని కల్లూరు మున్సిపాలిటీ ఒక గొప్ప మున్సిపాలిటీగా అభివృద్ధికి దిక్సూచిగా ఏర్పాటు జరుగుతుందని, అదేవిధంగా పట్టణంలోని మట్టి రోడ్డు లేకుండా సీసీ నిర్మాణాలు సైడ్ డ్రైనేజీలు సెంట్రల్ లైటింగ్ ప్రజలకు 24 గంటలు త్రాగునీరు సౌకర్యం మరియు నిత్యం 20 వార్డులలో ప్రతిరోజు జరిగే కార్యక్రమాలకు అనేక విధాలుగా శ్రీకారం చుట్టామని ప్రజలకు మంచి పరిపాలన అందించేదిసుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సత్తుపల్లి నియోజకవర్గ ఆడబిడ్డగా మట్ట రాగమయి దయానంద్ కోరిక మేరకు కల్లూరు మున్సిపాలిటీని అభివృద్ధి దిశగా మారుస్తున్నామని రానున్న కాలంలో పూరి గుడిసె లేకుండా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు ప్రతి ఒక్క నిరుపేదకు అందే విధంగా ప్రణాళికలు తయారు చేశామని అదే విధంగా ప్రజల అభీష్ట మేరకు అన్నివేళలా అభివృద్ధికి ముందుంటామని మంత్రి పొంగులేటి అన్నారు, ఖమ్మం జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించే దిశగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి, చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అర్జున్ రావు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు,పట్టణ అధ్యక్షులు ఉస్మాన్, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, కౌన్సిలర్లు కనపర్తి శ్యామల రాజకుమార్, మాధవ్ బీరవల్లి, జిల్లెల్ల స్వాతి భాస్కర్ రెడ్డి, రాంబాబు ఉబ్బన, దాసరి సుధారాణి, భూక్య రాంబాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణపు పెద వెంకటేశ్వరరావు, యర్రా రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, దామాల రాజు, మాజీ సర్పంచ్ లక్కిరెడ్డి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకు

# తోట గౌతమ్ కుటుంబానికి ఆర్థిక చేయూ త



**పెనుబల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతిచెందిన పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం సీఈసీ గ్రూపులోని తోట గౌతమ్ కుటుంబానికి కళాశాల ప్రిన్సిపాల్ వేమా ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి 57,650 రూపాయలు సేకరించి శనివారం పోస్ట్ ఆఫీస్ నందు తోట జోష్న పేరు మీదుగా ఫిక్స్ డిపాజిట్ చేసి వారికి అందించడం జరిగింది. భవిష్యత్తులో తోట జోష్నకు మరింత చేయూత నందిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు తిరుమలయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జిలుగు రత్నాకర్, కాషా రావు, దుర్గా, శేషగిరిరావు, నాగేశ్వరరావు, శైలజా, ప్రియాంక, సుప్రియ, మోహన్ బాబు, హరీష్ బాబు, ప్రకాష్, సత్యావతి తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లచెరువు అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మహోత్సవం

**తిరుమలాయపాలెం ప్రభాత వార్త అక్టోబర్ 3**



మండలంలోని తాళ్లచెరువు అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ గడిపూడి వెంకటనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ గడిపూడి వెంకటనారాయణ, ఐసీడీఎస్ సూపర్వైజర్ సావిత్రి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, పిల్లల ఎదుగుదల తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజూ సమతుల్యమైన పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యంగా ఉంటేనే శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని తెలిపారు. చిన్నారులకు వయస్సుకు తగిన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం ద్వారా వారి శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని పేర్కొన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. పోషకాహార లోపాన్ని నివారించేందుకు ఆకుకూరలు, పప్పుధాన్యాలు, పాలు, గుడ్లు, పండ్లు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ఆహారంలో భాగంగా చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శ్రీ శాంతి, ఏఎన్ఎం విజయలక్ష్మి, నవత, ఆశ వర్కర్ నాగలక్ష్మి, ఆయా భవాని, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సొంత గూటిలో 30 యేండ్ల కష్టానికి గుర్తింపు లేదా?

**-త్వరలో నామినేటెడ్ కార్పొరేషన్ చైర్మన్ నియామకాలు**

**-మహబూబాబాద్‌కు రెండు పదవులపై ఆశలు**

**-తెరపైకి ముగ్గురు**

**గార్ల,అక్టోబర్3,ప్రభాతవార్త:**

రాష్ట్రవ్యాప్తంగా నామినేటెడ్ పదవుల భర్తీపై కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు ముమ్మరం చేసింది. భద్రాద్రి కొత్తగూడెం,మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ సొంత గూటిలో 30 యేండ్ల కష్టానికి గుర్తింపు ఉంటుందని నాయకులలో ఆశలు చిగురిస్తు న్నాయి.ఆది నుండి పార్టీ జెండా మోసిన వారికి 80శాతం,కొత్త వారికి 20శాతంగా తీసుకునే ఫార్ములాతో పదవులు ఇవ్వాలని ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ లెక్కన చూస్తే మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి రెండు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవులు వచ్చే



అవకాశం ఉంది.

రేసులో ఉన్న ముగ్గురు:

1.జెన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి పార్టీ సొంత గూటిలో 10 యేండ్లుగా జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన సీనియర్ నేత. 2.ధనియాకుల రామారావు ప్రాంతీయ,ఇతర పార్టీల నుండి ఆఫర్లు వచ్చినా లెక్క చేయక పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయిన గత 30యేండ్లుగా కాంగ్రెస్ పార్టీనే అంటిపెట్టుకుని పార్టీ పిరాయింపుకు పాల్పడకుండా తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలోనే పనిచేస్తున్న బీసీ నేత,గార్ల మండలంలో వార్డు సభ్యుడి నుండి మండల అధ్యక్షుడి వరకు పనిచేసే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడంలో కీలకం. 3. బెల్లయ్య నాయక్ లంబాడి హక్కుల అధ్యక్షుడు, ఎస్టీ నేత. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి బయ్యారం -ఇల్లందు నియోజకవర్గంలో 2014, 2018, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దల సలహాలతో మూడు సార్లు ఇల్లందులో కాంగ్రెస్ పార్టీని గెలిపించడంలో బీసీ నాయకుడు రామారావు కీలకంగా పనిచేశారు.30 ఏళ్ల జెండా మోసిన కార్యకర్తలను కాదని, పూటకో పార్టీ మారే వారికి పదవులు కాకుండా, కాంగ్రెస్ పార్టీలోనే సుదీర్ఘ కాలంగా కష్టపడుతున్న కార్యకర్తలకు గుర్తింపు కల్పించాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కాంగ్రెస్ నాయకులు వినయ నిమ్రతలతో కోరుకుంటున్నారు. చిగురిస్తున్న ఆశలు బలపడుతాయో లేదో వేచి చూడాలి.

# మహబూబాబాద్ మాన్యత లయన్స్ క్లబ్ ఏర్పాటు

## -నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం

**మహబూబాబాద్‌టౌన్,అక్టోబర్3,ప్రభాతవార**



లయన్స్ ఇంటర్నేషనల్ 320 ఎఫ్ జిల్లా రీజియన్ 5 మహబూబాబాద్ పట్టణం లో లయన్స్ క్లబ్ మహబూబాబాద్ వారు నూతనంగా విస్తరించిన మహబూబాబాద్ మాన్యత క్లబ్ చార్టర్ ప్రెసెంటేషన్,కార్యవర్గ ప్రమాణ స్వీకార్త్స వం స్థానిక పిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి హాజరుకాగా ఇన్స్టాలేషన్ ఆఫీసర్‌గా లయన్ రేపూరి రమణారెడ్డి,రీజియన్ అడ్వైజర్ పీడీజీ లయన్స్ తమ్మెర లక్ష్మీ నరసింహారావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్‌గా లయన్ వేలూరి శ్యామలదేవి కార్యదర్శిగా లయన్స్ బండి.అరుణ, కోశాధికారిగా పరకాల కళావతి,ఇతర కార్యవర్గం ప్రమాణస్వీకారం చేసారు.లయన్ డాక్టర్ వేలూరి శారద ఎక్స్‌టెన్షన్ చైర్మన్‌తో పాటుగా లయన్ డాక్టర్ నాగవాణి,శ్రీనివాస్ క్లబ్ అధ్యక్షులు, లయన్ కొండపల్లి కరుణాకర్ రెడ్డి, సెక్రటరీ పారువెల్లి రమేష్ బాబు,నూతనంగా ఎన్నికైన రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్, లయన్ మాధవపెద్ది వెంకటరెడ్డి, సీనియర్ లయన్స్ పరకాల శ్రీనివాస రెడ్డి , కొండవల్లి కేశవరావు,బవిరిశెట్టి నాగేశ్వరరావు,పరకాల రవీందర్ రెడ్డి,పమ్మి సనాతన చారి, మాటె కాశీనాథ్, వి. ఏకాంబరం,సాదుల సురేష్ బాబు, మాన్యత క్లబ్ ఇతర బాధ్యులు పరకాల ఉషా, పరకాల లక్ష్మి,రావుల విజయశ్రీ, కె.లలితతో పాటు లయన్ సభ్యులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు అందజేశారు.

## పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో సత్తా చాటిన ఏ.ఆర్. డీఎస్పీలు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

తెలంగాణ పోలీస్ అకాడమీ హైదరాబాద్‌లో నిర్వ హించిన 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో టెన్నిస్ పోటీల్లో జిల్లా పోలీసు కార్యాల యంలో విధులు నిర్వహిస్తున్న ఏ.ఆర్. డీఎస్పీలు శ్రీనివాస్,విజయ్ ప్రతాప్ ప్రతిభ కనబరిచి ఒక బంగారు,రెండు రజత పతకాలు సాధించారు. సెప్టెంబర్ 27 నుంచి 30 వరకు నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో టెన్నిస్ విభాగంలో డబుల్స్‌లో బంగారు పతకం, ఒపెన్ సింగిల్స్‌లో రజత పత కం, ఒపెన్ డబుల్స్‌లో రజత పతకం సాధిం చారు. పతకాలు సాధించిన ఏ.ఆర్. డీఎస్పీలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్ శనివారం ఎస్పీ డా.శబరీష్‌ను కలిశారు. డీఎస్పీలను ఎస్పీ అభినం దిం చారు. పోలీసు విధులను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచి జిల్లా పోలీసు శాఖకు గౌరవం తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణతో పాటు శారీరక దారుఢ్యం, క్రీడా నైపుణ్యాలను పెంపొందించ కోవాలని సూచించారు. క్రీడల్లో మరింతగా రాణి స్తూ భవిష్యత్తులో విజయాలు సాధించాలన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు కోసం నమోదు చేసుకోండి

## బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఉచిత ఓటరు నమోదు కేంద్రం ప్రారంభం

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన పట్టభద్రులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ౹ పిలుపునిచ్చారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, రాష్ట్ర నేత ఏనుగుల రాకేష్ రెడ్డి సూచనల మేరకు శనివారం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను ప్రారంభించారు. 1 నవంబర్ 2023 నాటికి అర్హత కలిగిన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు కోసం నమోదు చేసుకోవాలని సీతాలక్ష్మి ౹ సూచించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులతో పాటు అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఉచిత ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు సంకుబాపన అనుదీప్, వేముల ప్రసాద్ బాబు, కరాటే శ్రీను, కన్ని, అన్వర్, పూర్ణ, మనోజ్, ఈమంది గణేష్, శివ, మదాసు పద్మ, షరీఫ్, అంబుల వేణుగోపాల్, జున్నరు రాజేష్ గౌడ్, షణ్ముఖ్, సోహెబ్, సచిన్, రాకేష్ రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దీవెనలే మనందరికీ శ్రీరామరక్ష

## భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

## డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

పాల్వంచ టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:

అమ్మలకన్న అమ్మగా కొలిచే పెద్దమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, అమ్మవారి కరుణాకటాక్షాలే మనందరికీ శ్రీరామరక్ష అని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ బొల్లోరిగూడెంలో నిర్వహించిన పలు కర్ర పూజా కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొన్నారు. టీం ఆదిశక్తి దుర్గామాత కమిటీ, దుర్గాదేవి నవరాత్రుల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేటర్లు సీరపు సుగుణ, మాలంపాటి భవిత, కాంగ్రెస్ నాయకులు జాలె జానకిరెడ్డి, మహిపతి రామలింగం, కొండం వెంకన్న గౌడ్, సాదం రామకృష్ణారావు, వై. వెంకటేశ్వరరావు, చింతా నాగరాజు, బాడిశ శంకర్ రావు, మాలంపాటి కిరణ్ తదితరులు, ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.



# కరాటేలో త్రివేణి విద్యార్థుల సత్తా

## ఆల్ ఇండియా ఛాంపియన్‌షిప్‌లో రెండు స్వర్ణ పతకాలు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:

ఆల్ ఇండియా స్థాయి కరాటే పోటీల్లో త్రివేణి పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ముంబైలోని ప్రియదర్శిని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సెప్టెంబర్ 27న నిర్వహించిన 37వ ఆల్ ఇండియా డబ్ల్యూఎఫ్ఎస్కేఓ కరాటే ఛాంపియన్‌షిప్‌లో త్రివేణి పాఠశాల విద్యార్థులు పవన్ శ్రీకర్, రామ్ చరణ్ అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాలు సాధించారు.



దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొన్న ప్రతిష్టాత్మక పోటీల్లో త్రివేణి విద్యార్థులు తమ ప్రతిభ, పట్టుదల, క్రమశిక్షణను ప్రదర్శించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ విద్యార్థుల ను అభినందించారు. క్రీడలతో పాటు చదువులోనూ రాణిస్తూ భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించా లని ఆకాంక్షి ంచారు. విద్యార్థుల కృషి, పట్టుదల, క్రమశిక్షణను ఆయన ప్రశంసించా రు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సింగ్, క్యాంపస్ ఇన్‌చార్జ్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొని స్వర్ణ పతక విజేతలను అభినందించారు.

# ఎల్‌నినో ప్రభావంతో నీటి భద్రతపై ముందస్తు చర్యలు

## పంట కుంటలు, ఇంకుడు గుంటలు అవసరం

## ఉపాధి పనుల్లో కూలీలు భాగస్వామ్యం కావాలి

## ఎంపీడీవో తాళ్లూరి రవి

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 3:

మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో ఎండల తీవ్రత, నీటి కొరతను ఎదుర్కొనేందుకు గ్రామ స్థాయిలో ముందస్తు చర్యల అవసరం ఎంతైనా ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి అన్నారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండలంలో భూగర్భ జలాలు సుమారు 10 అడుగుల మేర తగ్గిన పరిస్థితి ఉందని, వాతావరణ పరిస్థితుల ప్రభావంతో సుమారు 1,400 ఎకరాల వరి పంటకు నష్టం వాటిల్లిందని అన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టాలని, వర్షం పడినప్పుడు ఆ నీటిని నిల్వ చేసుకుని భూమిలోకి ఇంకేలా చేయడం మన చేతుల్లోనే ఉందని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాల కింద అర్హత ఉన్న ప్రతి రైతు తన పొలంలో పంట కుంట (ఫార్మ్ పాండ్) ఏర్పాటు చేసుకోవాలని కోరారు. వర్షపు నీరు వృథాగా బయటకు వెళ్లకుండా కుంటల్లో నిల్వ చేయడం ద్వారా పంటలకు నీటి లభ్యతతో పాటు భూగర్భ జలాల పెంపునకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి కుటుంబం తమ ఇంటి వద్ద ప్రభుత్వం అందించే ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకుని, ఇంటి పరిసరాల్లో పడే వర్షపు నీరు భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ సిబ్బందిని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా నీటి సంరక్షణ, భూమి అభివృద్ధి, పంట కుంటలు, ఇంకుడు గుంతలు, మొక్కల పెంపకం, నీటి ప్రవాహ నియంత్రణ తదితర ప్రభుత్వం అనుమతించిన పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఉపాధి పనులకు హాజరై గ్రామాల భవిష్యత్తును కాపాడే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి గ్రామపంచాయతీలో నీటి భద్రతకు



సంబంధించిన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజాప్రతినిధులను కోరారు. రైతులు, ప్రజలకు పంట కుంటలు, ఇంకుడు గుంతలపై అవగాహన కల్పించాలని సూచించారు. జాబ్‌కార్డు ఉన్న కుటుంబాలను పెద్ద సంఖ్యలో ఉపాధి పనులకు సమీకరించాలని, అందుబాటులో ఉన్న మానవ వనరులను పూర్తిస్థాయిలో వినియోగించాలని తెలిపారు. చేపట్టిన పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రజలకు అర్థమయ్యే రీతిలో నీటి సంరక్షణపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. నీటి సమస్య ఒక్క ప్రభుత్వ శాఖకు మాత్రమే సంబంధించినది కాదని, ప్రతి కుటుంబం, రైతు, ఉపాధి కూలీ, గ్రామస్థుడి బాధ్యత అని అన్నారు. ˇమన ఊరికి నీరు ఉంటేనే వ్యవసాయం ఉంటుంది.. వ్యవసాయం ఉంటేనే కుటుంబాలకు ఆదాయం ఉంటుంది. నీటిని కాపాడుకోవడం అంటే మన భవిష్యత్తును కాపాడుకోవడమే” అని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, రైతులు, జాబ్‌కార్డు కలిగిన కూలీలు, గ్రామ ప్రజలు నీటి సంరక్షణ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఎంపీడీవో కోరారు.

# కేటీపీఎస్ 800 మెగావాట్ల యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం

## బాయిలర్ ట్యూబ్ లీకేజీతో యూనిట్ నిలిపివేత

పాల్వంచ,అక్టోబర్ 3,ప్రభాత వార్త:

కేటీపీఎస్ ఏడో దశ (స్టేజ్7) 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి యూనిట్‌లో బాయిలర్ ట్యూబ్ లీకేజీ ఏర్పడటంతో విద్యుత్ ఉత్పత్తికి తాత్కాలిక అంతరాయం ఏర్పడింది.అధికారుల సమాచారం ప్రకారం, సాంకేతిక లోపాన్ని గుర్తించిన వెంటనే మరమ్మతు పనులు చేపట్టారు .ప్రస్తుతం మరమ్మతులు వేగంగా కొనసాగుతున్నాయని,రేపటిలోగా పనులు పూర్తిచేసి 800 మెగావాట్ల యూనిట్‌ను తిరిగి విద్యుత్ ఉత్పత్తికి సిద్ధం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ అంతరాయం పూర్తిగా సాంకేతిక కారణాలతోనే ఏర్పడిందని,మరమ్మతులు పూర్తయిన అనంతరం యథావిధిగా విద్యుత్ ఉత్పత్తి పునరుద్ధరించబడుతుందని వెల్లడించారు.



# దసరా అడ్వాన్స్ పెంచాలి ఐఎన్టీయూసీ నేతకు సింగరేణి కార్మికుల వినతి

రుద్రంపూర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా కార్మికులకు దసరా అడ్వాన్స్ పెంచాలని కోరుతూ ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్‌కు కార్మికులు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.25 వేల అడ్వాన్స్ నిత్యావసరాల ధరల పెరుగుదల నేపథ్యంలో కుటుంబ అవసరాలకు సరిపోవడం లేదని తెలిపారు. స్పందించిన ఎండీ రజాక్ ఈ విషయాన్ని జీఎం, సింగరేణి డైరెక్టర్లు, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# రక్తదానం మహాదానం

**ప్రాణం పోసే చేతులే ప్రాణం నింపే రక్తదాతలుగా**

**రక్తం ఇవ్వడం అంటే మరొకరికి జీవితాన్ని అందించడమే**

**ఐ ఎం ఏ హాల్ లో వైద్యులు ఆదర్శవంతమైన అడుగు**

**రక్తదానానికి మంచి స్పందన**

**రక్త దాతలు కండి అని యువతకు పిలుపునిచ్చిన ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు**

ఖమ్మం వైద్య విభాగం అక్టోబర్3( ప్రభాత వార్త)

రోగుల ప్రాణాలు కాపాడేందుకు మందులు ఎంత ముఖ్యమో అత్యవసర సమయాలలో రక్తం దానం చేయడం కూడా అంతే ప్రాముఖ్యమైనదని నిరూపిస్తూ వైద్యులే స్వయంగా ముందుండి రక్తదానం చేశారు. నిత్యం స్థితస్కోప్ పట్టుకొని ప్రాణాలతో పోరాడే రోగులకు వైద్యం అందించే డాక్టర్లు రక్తదానం చేసి తమ గొప్ప మనసును చాటుకున్నారు. శనివారం ఐఎంఏ హాల్ లో అత్యంత స్ఫూర్తిదాయకమైన వాతావరణంలో స్వచ్ఛంద రక్తదానాన్ని అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ హరి ప్రసాద్, డాక్టర్ ముక్కపాటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సెంటర్ లోని ప్రసాద్ హాస్పిటల్ డాక్టర్ ప్రసాద్, నెహ్రూ నగర్ లోని సహస్ర హాస్పిటల్ డాక్టర్ వెల్లంకి సురేష్,వివిధ హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొని రక్త దాతలుగా నిలవడంతో మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. రక్తదానం మహాదానం అనే నినాదానికి అర్థం చేపుతూ సమాజంలో రక్తం కొడతా నివారించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని యువతకు, సమాజానికి పిలుపునిచ్చారు. ఆపద సమయంలో బ్లడ్ బ్యాంకులలో రక్తం కొరత కారణంగా తల సేమియా పిల్లలు మరియు రోడ్డు ప్రమాద సమయాలలో ఎంతో మంది ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయని అన్నారు. రక్తదానం చేయడం వలన ప్రాణం పోయడమే కాకుండా శరీరంలో కొత్త రక్తకణాలు తయారై ఆరోగ్యం మెరుగుపడుతుందని ప్రతి ఆరోగ్యవంతుడైన వ్యక్తి సంవత్సరానికి రెండుసార్లు రక్తదానం చేయాలని సూచించారు.







## పుష్కరాల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

**దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్**

కొత్తగూడెం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:



గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టి, పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి జూమ్ ద్వారా గోదావరి తీర జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ అంకిత్ ఐడీఓసీ నుంచి పాల్గొన్నారు. భద్రాచలంలో పుష్కర ఘాట్ల అభివృద్ధి, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పనుల పురోగతిని కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా పారిశుద్ధం, తాగునీరు, వైద్య శిబిరాలు, గజ ఈతగాళ్లు, విద్యుత్, రహదారులు, బందోబస్తు వంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత శాఖలతో నిరంతరం సమీక్షి స్తూ, క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షి స్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సునీత, ఇరిగేషన్ ఈఈ సయ్యద్ అహ్మద్ జానీ, పంచాయతీరాజ్ ఈఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు లాభాల వాటా బోనస్ రూ.1,10,250

కొత్తగూడెం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:



కోల్ ఇండియా అపెక్స్ జేసీసీ సమావేశంలో 2026 సంవత్సరానికి కార్మికులకు రూ.1,10,250 పి ఎల్ ఆర్ బోనస్ చెల్లించేందుకు ఒప్పందం కుదిరిందని భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) తెలిపింది. దసరా సందర్భంగా ఈ బోనస్ చెల్లించనున్నట్లు పేర్కొంది. ఇదే తరహాలో సింగరేణి కార్మికులకు కూడా లాభాల వాటా బోనస్‌ను వెంటనే ప్రకటించి, దసరా పండుగకు ముందే చెల్లించాలని బీఎంఎస్ డిమాండ్ చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి వాస్తవ లాభాలను ప్రకటించి, వాటి ఆధారంగా బోనస్‌పై తక్షణ నిర్ణయం తీసుకోవాలని కోరింది. సింగరేణి అభివృద్ధి, ఉత్పత్తి పెంపులో కార్మికుల పాత్ర కీలకమని, వారి కుటుంబాల్లో పండుగ ఆనందం నింపేలా యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని బీఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ కోరారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అవగాహన

ఖమ్మం అర్బన్, అక్టోబర్ 3(ప్రభాత వార్త )

ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగు ప్రాథమిక పాఠశాల లో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "నషా ముక్త్ భారత్ అభియాన్"కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె. సాంబమూర్తి. విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, కుటుంబ సభ్యులు, స్నేహితులు వాటికి దూరంగా ఉండేలా వారికి అవగాహన కల్పించాలని, ఆరోగ్యకరమైన సమాజాన్ని , బలమైన సంపన్న భారతదేశ నిర్మాణానికి కృషి చేయాలని, ప్రధానోపాధ్యాయులు సాంబమూర్తి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పీడీ బియ్యని కృష్ణయ్య, మానిటర్స్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.



సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 01, 2026 వరకు హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ (గిళిశితి) లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ 5 వ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026లో షటిల్ బ్యాడ్మింటన్, లాన్ టెన్నిస్ (గెజిటెడ్ ఆఫీసర్ క్యాటగిరిలో) తదితర క్రీడా పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచి బంగారు, వెండి, కాస్యం పతకాలతో ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌కు గుర్తింపు తీసుకొచ్చిఅడిషనల్ డీసీపీ లు కుమారస్వామి, విజయబాబు, హెడ్ కానిస్టేబుల్ బి. దాసు, కానిస్టేబుల్ యండి. ఫైయాజ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.క్రీడల్లో ప్రతిభ కనబరచడం ద్వారా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమని కమిషనర్ పేర్కొన్నారు. విధి నిర్వహణతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవడం ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ పెంపొందుతాయని తెలిపారు.భవిష్యత్తులోనూ క్రీడా పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని పోలీసు సిబ్బందికి పోలీస్ కమిషనర్ ఆకాంక్షి ంచారు.

## నూతన అధ్యక్షుల కు శుభాకాంక్షలు తెలియజేసిన ఖమ్మం అర్బన్ డిసిసి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి.

ఖమ్మం టౌన్ అక్టోబర్ 3: (ప్రభాతవార్త)



ఖమ్మం నగరం 23 వ డివిజన్ అధ్యక్షులు గా నూతనంగా నియమితులైన ఎస్ డి. మహమూద్ ను నాగండ్ల దీపక్ చౌదరి ఘనంగా వారి నివాసం లో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఖమ్మం నగర కాంగ్రెస్ సెక్రటరీ సంపటం నరసింహారావు , 23 వ డివిజన్ కమిటీ నాయకులు దొడ్డా రామారావు , తిరుమలశెట్టి జయప్రకాష్ , జి వి వి ఎల్ నరసింహారావు , ఎస్ డి. మెహరాజుద్దీన్ , జ్యోతి శేఖర్ తదితరులు ఉన్నారు. డివిజన్ కమిటీ నాయకులను నాగండ్ల దీపక్ చౌదరి ఘనంగా సన్మానించడం జరిగింది .

## శ్రీ కృష్ణప్రసాద్ మోమోరియల్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

ఖమ్మంక్రైమ్,ప్రభాతవార్త



శ్రీ కృష్ణప్రసాద్ మోమోరియల్ పోలీస్ సంక్షేమ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ ఆధ్వర్యంలో చిన్నారులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలను నిర్వహించారు.తొమ్మిది రోజుల బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని పాఠశాలలో ఉపాధ్యాయులు బతుకమ్మ ఉత్సవాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థుల ఆట,పాటలు అలరించాయి. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

## గిలిగింతలు సోషల్ మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో ఖమ్మంలో భారీ రక్తదాన శిబిరం

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.సామాజిక బాధ్యతతో తలసేమియా బాధిత చిన్నారులను ఆదుకోవడమే లక్ష ్యంగా 'గిలిగింతలు' సోషల్ మీడియా,ఫేస్‌బుక్ గ్రూప్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలో 9వ ఉచిత రక్తదాన శిబిరం మరియు ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రూప్ వ్యవస్థాపకులు జగన్మోహన్ మిర్యాల తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:"2016లో కేవలం సరదా కోసం ప్రారంభించిన ఖిగిలిగింతలుఖి ఫేస్‌బుక్ గ్రూప్ ద్వారా నలుగురినీ నవ్విస్తూనే, నలుగురికీ సాయపడాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని గతంలో ఖమ్మంలో 3, ఏలూరులో 2, రాజమండ్రి, హైదరాబాద్, కాకినాడ, విజయవాడలలో ఒక్కొక్కటి చొప్పున ఇప్పటివరకు 8 రక్తదాన శిబిరాలు విజయవంతంగా పూర్తి చేశామన్నారు.ఇప్పుడు 9వ రక్తదాన శిబిరాన్ని ఆదివారం ఖమ్మం అగ్రహారం బ్రిడ్జి సమీపంలోని కందగట్ల ఫంక్షన్ హాల్‌నందు ఉదయం 9:30 గంటలకు ప్రారంభించనున్నామని, ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, విదేశాల నుంచి కూడా సుమారు 600 నుండి 700 మంది సభ్యులు ఈ ఆత్మీయ కలయికకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దాదాపు 300 మందికి పైగా సభ్యులు రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారని,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుమ్మల యుగంధర్ హాజరుకానున్నారని,అలాగే అదనపు ఎస్పీ (ఏఆర్) విజయబాబు, ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు కురపాటి ప్రదీప్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు.